26-06Pg1exHMNWJQEBPR:Layout 1 6/26/23 12:09 AM Page 1

సాహితి
గత వారం రోజులుగా పై జరిగిన
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

26-6-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 146, పేజీలు : 8+4 వెల : 6.50

బెలారస్ రాయబారంతో తప్పిన తిరుగుబాటు ముప్పు 9లో

బెంగాల్‌లో రెండు రైళ్లు ఢీ: పట్టాలు తప్పిన 12 వ్యాగన్లు



ఆదివారం కైరోలో ప్రధాని మోడీకి ఈజిప్టు అత్యున్నత పురస్కారమైన 'ఆర్డర్ ఆఫ్ ది నైల్'ను ప్రదానం చేస్తున్న అధ్యక్షుడు ఎల్‌సిసి

## ప్రధాని మోడీకి ఈజిప్టు అత్యున్నత పురస్కారం

2లో

### 'ఆర్డర్ ఆఫ్ ది నైల్'ను ప్రదానం చేసిన అధ్యక్షుడు ఎల్‌సిసి

# సంక్షేమ హాస్టళ్లకు కొత్తరూపు

- సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ శాఖల 4472 హాస్టళ్ల అభివృద్ధి
- అన్ని హాస్టళ్లలో ఆధునిక సదుపాయాలు
- పిల్లలకు మంచి పౌష్టికాహారం, పుస్తకాలు
- పక్కా ప్రణాళికతో సంస్కరణలు: సిఎం జగన్



**విజయవాడ, జూన్25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్లలను నాడు,నేడు కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేస్తోంది.ఇప్పటికే ఈ పనుల్లో పురోగతిని ప్రభుత్వం సాధించింది. హాస్టళ్లలన్నింటి లోను ఆధునిక సదుపాయాలను కల్పిస్తోంది. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు అన్ని మౌలిక సదుపాయాలను అందుకోవాలన్నది సిఎం జగన్ సంకల్పం. నాడు,నేడు కింద వాటి పరిస్థితులను పూర్తి స్థాయిలో మార్చాలనేది ప్రభుత్వ సంకల్పమని అధికారులకు ఇచ్చిన ఆదేశాల్లో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.అక్కడ విద్యార్థులకు ఆత్మీయతతో కూడిన ఇంటివాతావరణం ఉండాలన్నారు.సంక్షేమ హాస్టళ్ల విషయంలో అధికార యంత్రాంగం కీలకంగా దృష్టి పెట్టాలన్నారు. ఆయన సంక్షేమశాఖల పరిధిలో పనిచేస్తున్న ఈ వసతి గృహాల స్థితిగతులపై అవగాహనను అధికారులు కలిగి ఉండాలన్నారు.నాడు-నేడులో భాగంగా హాస్టళ్లలో పూర్తి వసతులు కల్పిస్తామన్నారు. అన్ని హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత (శానిటేషన్), చక్కటి వాతావరణం, విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు ఉండాలన్నారు. బెల్టులు, దుప్పట్లు, అల్మరాలు, మంచాలు, ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. ఆహారంలో అన్నిరకాల పౌష్టికాహారం ఇవ్వాలి. ఆహారంలో అన్నిరకాల పోషకాలు ఉండాలి. జగనన్న విద్యాకానుకను హాస్టల్ విద్యార్థులకు కూడా అందజేయాలి. కాబట్టి హాస్టళ్లలో కూడా స్థితిగతులు పూర్తిగా మారాలి. వసతి గృహాల్లో ఉన్న పిల్లల అవసరతలపై పూర్తి అధ్యయనం,అవగాహన ఉండాలన్నారు.తల్లిదండ్రులు మనల్ని నమ్మి వారిని హస్టళ్లకు పంపిస్తున్నారన్నారు.వారి బాధ్యత మనదేనన్నారు.అక్కడ మంచి వాతావరణం, మంచి నీటి వసతి,టాయిలెట్స్, మంచి నివాస వసతి ఉండాలన్నారు. దీనిపై మనం ఏది చెప్పినా తప్పని సరిగా అమలు చేయాలన్నారు. వీటన్నింటిపై పక్కాగా ప్రణాళిక రూపొందించి వీలైనంత త్వరగా ఆ ప్రక్రియ పూర్తి చేయాలి. రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ సంక్షేమశాఖలకు సంబంధించి 4,472 హాస్టళ్లలో 4,84,862 మంది విద్యార్థులున్నారని అధికారులు తెలిపారు. దాదాపు 4వేలహాస్టళ్లకు స్వంతభవనాలు ఉన్నాయని తెలిపారు. నాడు-నేడు 2వ దశ కార్యక్రమంలో ఆ హాస్టళ్లలో మార్పులు చేస్తామని సిఎం జగన్ పేర్కొన్నారు. ఎన్నికల్లో నవరత్నాలను ప్రణాళికలో అమలు చేస్తామని ప్రకటించామన్నారు.అన్నట్లుగానే నిబద్ధతతో ప్రజలకు పథకాలను అమలులోకి తీసుకుని వచ్చామన్నారు. ఎన్నికల ప్రణా ళికలోని ఒక్కమాట పొల్లుపోకుండా అన్ని వాగ్దా ≫2

## రాష్ట్రంలో పెరిగిన క్రైమ్ రేట్

### పేదల నడ్డి విరుస్తున్న వైఎస్సార్సీ ప్రభుత్వం

### ఇచ్చిన హామీలు గాలికి వదిలేశారు: లోకేష్



ఆదివారం నాయుడుపేట బహిరంగసభలో మాట్లాడుతున్న లోకేష్

**నాయుడుపేట, జూన్ 25 ప్రభాతవార్త:** ఎన్నో హామీలిచ్చి ఒక్క అవకాశం ఇవ్వాలని అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలను గాలికొదిలేసిందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నాయుడుపేట మండలం మేనకూరు నుంచి యువగళం పాదయాత్రను ఆయన నిర్వహించారు. పాదయాత్రలో లోకేష్‌ను కలిసేందుకు ప్రజలు ఎగబడ్డారు. దారి పొడవునా ఘనస్వాగతం పలికారు. చిన్నారులను ముద్దాడుతూ, ప్రజలను షేక్ హ్యాండ్ ఇస్తూ, ఫొటోలు, సెల్ఫీలు తీసుకుంటూ లోకేష్ హుషారుగా పాదయాత్ర చేపట్టారు.

అనంతరం నాయుడుపేటలోని గాంధీ మందిరం సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ప్రజలు జగన్‌కు ఒక్క అవకాశం ఇచ్చి బాధపడుతున్నారని అన్నారు. గత 137 రోజులుగా తాను యువగళం పేరుతో పాదయాత్ర చేస్తుంటే జగన్ కొత్త కొత్త పథకాలకు రూపకల్పన చేస్తున్నారని విమర్శించారు. సురక్ష, మా నమ్మకం నువ్వే, జగనన్నకు చెబుదామంటూ జనాల్లోకి వెళుతుంటే జనాలు తరిమికొడుతున్నారని ఎద్దేవా చేశారు.

జగన్‌కు బీసీలంటే ఎందుకంత చిన్నచూపు అని ప్రశ్నించారు. తన అక్కను వేధిస్తున్న వెంకటేశ్వరరెడ్డిని ప్రశ్నించిన యువకుడిని పెట్రోల్ పోసి తగులబెట్టడం ఏమిటని ప్రశ్నించారు. కనీసం బాధిత కుటుంబాన్ని పరామర్శించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుటుంబాన్ని పరామర్శించలేని జగన్ సినిమా తీస్తున్న రామ్‌గోపాల్ వర్మతో మాట్లాడేందుకు మాత్రం సమయం కేటాయిస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే బిసిల కోసం ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకొస్తామన్నారు. జగన్ ప్రభుత్వంలో అన్ని ధరలను పెంచేసి పేదల నడ్డివిరిచారన్నారు.

విద్యుత్, పెట్రోల్, డీజిల్, పప్పు, వంటనూనె, ఆర్టీసీ బస్సు ఛార్జీలను పెంచి ప్రజలు కోలుకోలేని విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. బల్లపై ఉండే పచ్చ బటన్ నొక్కి డబ్బులిస్తున్న జగన్ బల్ల కింద ఉండే రెడ్ బటన్ నొక్కి ప్రజల నుంచి డబ్బులు లాగేసుకుంటున్నారంటూ విమర్శించారు. సంపూర్ణ మద్య నిషేధమని చెప్పిన జగన్ నేడు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రతి ఏడాది ఉద్యోగాలకు క్యాలెండర్ ప్రకటిస్తామన్న జగన్ హామీ ఏమైందని ప్రశ్నించారు. కల్తీ మందులు, కల్తీ విత్తనాలతో రైతుల ఆత్మహత్యలతో రాష్ట్రం మూడో స్థానంలో ఉందని విమర్శించారు. అలాగే మైనారిటీలకు రావాల్సిన సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం విస్మరించిందన్నారు. అలాగే సూళ్లూరుపేట నియో జకవర్గంలో జరుగుతున్న వైఎస్సార్సీ నేతల ఆగడాలను ≫2

## కోడుమూరులో ఘోర ప్రమాదం

### ముగ్గురు మృతి, 11 మందికి గాయాలు

**కోడుమూరు,జులై 25 , ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా కోడుమూరు సమీపంలో ఆదివారం తెల్లవారు జామున జరగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురి మృతి చెందగా మరో 11 మందికి గాయాలకు గురయ్యారు. వివరాల్లోకి వెళ్లితే.. కర్నూలు జిల్లా ఆలూరు తాలుకా హోలగుంద మండలం కొత్తపేట, ఎబ్బుటం,తాండ గ్రామాలకు చెందిన 14 మంది గత రాత్రి ఇంటి నుంచి హైదరాబాద్‌కు వలస వెళ్లేందుకు అదే గ్రామానికి చెందిన బొలేరో వాహనం ఎ.పి 39 టిఎక్స్ 246 అనే వాహనంపై ఒకే సామాజిక వర్గం అయిన బోయ వారంతా బయల్దేరారు. హైదరాబాద్‌లో ఒప్పుకొన్న పనిని ముగించుకొని త్వరలో తిరిగి స్వంత ఊరికి వస్తామని తోటి బంధువులకు చెప్పి పయనం అయ్యారు. అయితే వారందరిని ఆ ఊరి నుంచే మృత్యువు వెంటాడింది. బొలేరో వాహనం కోడుమూరు పట్టణం దాటి సమీ పంలో ఉన్న పెట్రోల్ బంకు దగ్గర కర్నూలు నుంచి అతి వేగంగా వస్తున్న ఐచర్ వాహనం ఎపి 39 యుడి 9525 నెంబర్ గల వాహనం బొలేరో వాహనంను ఢీ కొట్టింది. బొలేరో వాహనంలో ప్రయాణం చేస్తున్న బోయ మత్తయ్య (33) (కొత్తపేట),బోయ బలదూర్ మల్లయ్య (34) (ఎబ్బుటం), ≫2



ఆదివారం ఒంగోలులో జరిగిన సభలో ప్రసంగిస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు వీర్రాజు

## కాంగ్రెస్ నియంతృత్వం దేశానికి శాపం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

**ఒంగోలు టౌన్, జూన్ 25, ప్రభాతవార్త:** ఎమర్జెన్సీ విధించిన జూన్25ను మర్చిపోలేమని,దేశ చరిత్రలో చీకటి రోజు అని, కాంగ్రెస్ నియంతృత్వం దేశానికి శాపం అయిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజుఅన్నారు. స్థానిక క్విస్ ఇంజనీరింగ్ కళాశాల కాన్ఫరెన్స్ హాలులో జరిగిన ఎమర్జెన్సీ డే సభలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ఇందిరా గాంధీ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం 1975లో ఎమర్జెన్సీ విధించారని, రెండేళ్ల పాటు కాంగ్రెస్ నియంతృత్వానికి జనం బలైపోయారన్నారు.

ఎమర్జెన్సీ విధింపును నిరసిస్తూ దేశ వ్యాప్తంగా ఉద్యమాలు జరిగాయని, 1977 ఎన్నికల్లో ఇందిరా గాంధీని ఓడించడంతో పాటు కాంగ్రెస్‌ను తరిమి కొట్టారన్నారు. అయినాబుద్ధితెచ్చుకోకుండా కాంగ్రెస్ ఓటు బ్యాంక్ రాజకీయాలు చేసిందని, కాంగ్రెస్ విముక్త భారత్ కోసం బిజెపి ≫2

## గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### వారి సమస్యల పరిష్కారం ధ్యేయంగా 'గడపగడపకు' కార్యక్రమం: మంత్రి ఆదిమూలపు

**ప్రభాతవార్త ప్రతినిధి - ఒంగోలు:** యర్రగొండపాలెం నియోజకవర్గంలోని నల్లమల అటవీప్రాంతంలోని పాలుట్ల గిరిజనగూడెంలో రెండవ రోజు ఆదివారం రాష్ట్రపురపాలక,పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఘనంగా స్వాగతం పలికారు.గూడెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రతి గడపకు వెల్లి 4 సంవత్సరాలుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలోచేసిన అభివృద్ధి వ్యక్తిగతంగా తమ కుటుంబానికి చేకూరిన లబిగురించి ఆయన వివ



ఆదివారం గడపగడపకు కార్యక్రమంలో మంత్రి

## రాజోలు జనసైనికులే రాష్ట్రానికి స్ఫూర్తి

### జనసేన అధినేత పవన్

### జనసంద్రంగా మారిన మలికిపురం బహిరంగ సభ

### ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా పవన్ కటౌట్

**అమలాపురం, జూన్ 25, ప్రభాతవార్త:** రాజోలు నియోజకవర్గంలో జనసేనపార్టీ నుండి గెలుపొందిన శాసనసభ్యుడు ఓటు అనే బోటు మీద తీరం దాటేసారని,కానీ జనసైనికులు మొక్కవోని ధైర్యంతో పార్టీని ముందుకు నడిపిస్తున్నారని జనసేనాని పవన్‌కల్యాణ్ అన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గ నాయకులతో దిండి రిసార్ట్స్‌లో ఆదివారం జరిగిన సమీక్షా సమావేశంలో పవన్ మాట్లాడుతూ రాజకీయం ముఖ్యంకాదని, నిజం ముఖ్యమన్నారు.మన ఓట్లతో రాపాక నెగ్గారని,ఆయనలా చేసిన వారిని రీకాల్ చేయాలన్నారు. వైఎస్సార్సీ విముక్తాంధ్రప్రదేశ్‌గా చేయాల్సిన బాధ్యత జనసేనపై ఉందన్నారు.రాజోలు ప్రజలు ఇచ్చిన దివిటీతో రాష్ట్రానికి వెలుగులు నింపే ప్రయత్నం జనసేన చేస్తుందన్నారు.అనంతరం రాజోలు నియోజకవర్గం మలికిపురంలో నిర్వహించిన బహిరంగ సభలో పవన్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలో జనసేనపార్టీ విజయానికి కష్టపడి పని చేయాలన్నారు.జనసేన పార్టీ





గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు "వైఎస్సార్ లా నేస్తం" ఆర్థికసాయాన్ని 26 జూన్, 2023 నాడు ఉదయం 11 గంటలకు సీఎం క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి అర్హులైన జూనియర్ న్యాయవాదుల ఖాతాల్లో జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



ఆదివారం కైరో శివారులోని అతిపెద్ద గిజా పిరమిడ్‌ను ప్రధాని మోడీ సందర్శించిన దృశ్యం

# ప్రధాని మోడీకి ఈజిప్టు అత్యున్నత పురస్కారం

**కైరో,జూన్ 25:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి ఈజిప్టు ప్రభుత్వ అత్యున్నత పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ ది నైల్' ప్రదానంచేసింది. దేశ అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా ఎల్‌సిసి స్వయంగా ప్రధానికి ఈ పురస్కారాన్ని అందించారు. 1915నుంచి ఈజిప్టులో ఇస్తున్న ఈ అత్యున్నత పురస్కారం ప్రభుత్వ అధినేతలు, రాజ్యాల రారాజులు, ఉపాధ్యక్షులు వంటిప్రముఖులకు ప్రదానం చేస్తున్నారు. ఈజిప్టుకు అందించిన సహకారం మానవతా విలువలకు నిదర్శనంగా విదేశీ అధినేతలకు ఈపురస్కారాన్ని అందజేస్తున్నారు. రెండురోజుల పర్యటనకు ఈజిప్టుకు వచ్చిన ప్రధాని నరేంద్రమోడీకి అదేశ విశేషంగా స్వాగతం పలికింది. ఆర్డర్ ఆఫ్ ది నైల్ పురస్కారం ప్రధానిమోడీకి లభించిన 13వ అత్యున్నత పురస్కారంగా భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. పూర్తి స్వచ్ఛమైన బంగారంతో రూపొందించిన ఈ త్రిభుజాకారంలోని ఈజిప్టు సాంప్రదాయ సర్వ చిహ్నాలు ఉంటాయి. విలువైన రత్నామణిక్యాలను వీటిలో పొదిగారు. మెడలో దండలా వేసే ఈ పురస్కారం ఈజిప్టులో అత్యున్నత పురస్కారంగా భావిస్తారు. గడచిన తొమ్మిదేళ్లలో ప్రధాని పపువాన్యూగినియాలో అత్యున్నతపురస్కారం ఆర్డర్ ఆఫ్ లోగోహు, పలావుకు చెందిన ఎబాకల్ అవార్డు, భూటాన్‌లోని డ్రక్ గ్యాల్పో,ఫిజీ అత్యున్నత పురస్కారంను పొందారు. అమెరికా ప్రభుత్వం లెజియన్ ఆఫ్ మెరిట్ అందించింది. బ్రెహెయిన్‌రాజు ఆర్డర్ ఆఫ్ రెనైస్సెన్స్, మాల్దీవులకు చెందిన రూల్‌ఆఫ్ నిషాన్ ఇజ్జుద్దీన్, రష్యాలో సెయింట్ ఆండ్రూ అవార్డును పొందారు.

# రాష్ట్రానికి స్ఫూర్తి

≫స్వత నివ్వాలన్నారు, వర్గాల పోరులో పడి పార్టీని క్రిందకు లాగవద్దని హితవు పలికారు.జనసేన పార్టీ అభివృద్ధికి కష్టపడిన ప్రతీ నాయకుడిని తాను గుర్తిస్తానన్నారు.రాష్ట్రంలో 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేనపార్టీ మార్పు తీసుకొస్తుందన్నారు.ఈ సందర్భంగా మలికిపురం జన సంద్రంగా మారింది. ఎటుచూసినా ఇసుకవేస్తే రాలనంత జనం,వీర మహిళలు,అభిమానులు హాజరయ్యారు.వారాహి విజయ యాత్ర వెనుక రెండు కిలో మీటర్ల మేర బైక్ ర్యాలీ నిలిచిపోయింది.పవన్ కటౌట్‌తో పాటు మహేష్ బాబు,జూనియర్ ఎన్టీఆర్,ప్రభాస్,రామ్‌చరణ్ ఫోటోలు దర్శనమిచ్చాయి.అంతకుముందు మలికిపురం సభకు విచ్చేసిన పవన్‌కు రాపాక రమేష్‌బాబు ఘన స్వాగతం పలికారు.

# సంక్షేమ హాస్టళ్లకు కొత్తరూపు

≫ నాలు అమలు చేసామన్నారు.ఆడబిడ్డల ఇక్కట్లు గమనించామన్నారు,వారికిచ్చిన మాట ప్రకారం మద్యనిషేదాన్ని దశలవారి అమలు చేస్తున్నామన్నారు.ఈ దిశలో ప్రభుత్వం తీసుకున్న చర్యలకు మహిళల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు.విద్యార్ధులకు అనేక విధాలుగా ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. విద్యవ్యవస్థలో అమ్మఒడి ఒక కార్యక్రమం విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందన్నారు. అనేక విధాలుగా విద్యవ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.గోరుముద్ద,కంటివెలుగు,చిరునవ్వు కార్యక్రమాలను వారి క్షేమం కోసం ఏర్పాటు చేసామన్నారు. గోరుముద్ద ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అంది స్తున్నామన్నారు.ఆరోగ్య శ్రీ కార్యక్రమంలోకి క్యాన్సర్ వ్యాధిని తీసుకుని వచ్చి పరిమితి లేకుండా వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. మూత్రపిండాల వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేకాస్పత్రిని ఉత్తరాంధ్రలో తీసుకుని వచ్చా మన్నారు.ప్రతి జిల్లా.పార్లమెంటు కేంద్రంలో వైద్యకళాశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గీత, నేత, మత్స్య కార్మికుల కోసం అండగా ప్రభుత్వం నిలిచిందన్నారు. వాహన మిత్ర తదితర పథకాలను అందుబాటు లోకి తెచ్చామన్నారు. బలహీన వర్గాల కోసం చెదోడు కార్యక్రమాన్ని తీసుకుని వచ్చామన్నారు.ప్రజల మధ్యకు వెళ్లి,వారి సమస్యలను నేరుగా గమనించినందు వలనే అన్ని వర్గాలకు న్యాయం చేసే దిశలో ప్రభుత్వం ద్వారా సంక్షేమ కార్యకలపాలు అమలులోకి వచ్చాయన్నారు.సుమారు 66లక్షల మందికి ఇంటిదగ్గరే పెన్షన్‌లు అందించగలుగుతున్నామన్నారు.పార్టీ కార్యకర్తలు ప్రజల్లోనే ఉండి గమనిస్తే వారి సమస్యలు అనేకంగా గుర్తించగలుగుతామన్నారు.వాటిని పరిష్కరించడానికి వీలు కుదురుతుందన్నారు.గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా ప్రభుత్వం ఇంటిముంగిటే పాలనను తీసుకుని వచ్చిందన్నారు.రైతు భరోసా కేంద్రాలు ద్వారా రైతులకు అపార సేవలు,విలేజ్ క్లినిక్కుల ద్వారా గ్రామాల్లో వైద్యసేవలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. కార్య కర్తలు పార్టీ పథకాలను ప్రజల మధ్యకు తీసుకుని వెళ్లాలన్నారు.చారిత్రత్మకంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో వివరించాలన్నారు.వీటిపై కొందరు సృష్టించే అపోహాలను ప్రజలనుంచి తొలిగించాలన్నారు.ప్రభుత్వం గ్రామీణ వాతావరణంలో ప్రశాంతత,సంఘటితను ఆశిస్తుందన్నారు.ప్రభుత్వం గుండెల నిండా జనం అజెండాగా పనిచేస్తుందన్నారు.మనం సంక్షేమంపై సంతకం చేస్తున్నామంటే ప్రతి కార్యక్రమం అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు.

ఎన్నికల మ్యానిపెస్టోలో ఇచ్చిన 129 హామీల్లో 95శాతం వాగ్దానాలను కార్యచరణలో ప్రభుత్వం అమలు లోకి తెచ్చిందన్నారు. వీటి ప్రయోజనం ప్రజలకు పూర్తి స్థాయిలో అందాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల దగ్గరకు తీసుకుని వెళ్లేందుకు క్షేత్రస్థాయి నుంచి అధికారులు సహక రించాలన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థ ప్రయోజనాలను ప్రజలు గుర్తించరన్నారు.ఆ దిశలో ఆ వ్యవస్థలో ప్రతి ఉద్యోగి పనిచేయాలన్నారు,పభుత్వం నిర్వహిస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమాలపై అమలు,వాటి ఫలితాలు,లబ్ది తదితరంశాలపై సీఎం జగన్ అధికారులనుంచి సమగ్రం సమాచారాన్ని తెలుసుకున్నారు.ఆయా విభాగాల వారిగా వారికి ప్రత్యేకంగా మార్గదర్శనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇప్పటి వరకు పరిపాలన కాలం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు.ఏడాది తిరుగక ముందే దాదాపు నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించామన్నారు.గ్రామ సచివాలయాల్లో 500ల వరకు కీలక సేవలు అందుతున్నాయన్నారు. ప్రజా సంక్షేమం కోసం అనేక సంచలనాత్మక కార్యక్రమాలను అమలులోకి తీసుకుని వచ్చామన్నారు.రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్‌నే ఏర్పాటు చేసామన్నారు.ఏ సంక్షేమ పథకంమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్దిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు. తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిస్తున్నామన్నారు.అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు.ప్రతి నెలా ఒకటవ తారీఖున అన్ని రకాల పెన్షను కానుకలు ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు..81వేల మంది ,చేనేత కార్మికులకు రూ.24వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు.82లక్షలమంది విద్యార్దులకు చేయూతగా 43లక్షల మంది తల్లులకు అమ్మఒడి పథకం వారి బ్యాంకు ఖాతాల్లో రూ.15వేలు చొప్పున జమచేసామన్నారు.విద్యా దీవెన కార్యక్రమం కింద రూ.నాలుగువేల కోట్ల మొత్తాన్ని ఫీజు రీఎంబర్సుమెంటుగా జమచేసామన్నారు. వాహనమిత్ర, రైతుభరోసా,పింఛను కానుక,సున్నావడ్డీ, లా నేస్తం, నేతన్ననేస్తం, మత్స్యకార భరోసా, అమ్మ ఒడి, ఆరోగ్యశ్రీ,ఆరోగ్య ఆసరా, వసతి దీవెన, విద్యాదీవెన,చోదుడు,కాపు నేస్తం, గోరుముద్ద, 30లక్షల పట్టాలు,కంటివెలుగు,,పాఠశలలు,అంగన్‌వాడీలు,ఆస్పత్రుల్లోను "నాడు,నేడు" ఏ ప్రభుత్వ పథకాన్ని తీసు కున్నా పేదరికం నుంచి,సామాజిక తారతమ్యాల నుంచి బయటపడేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నది తమ సంకల్పం అన్నారు.బీసీల కోసం శాశ్వత కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ చట్టం చేసామన్నారు,ఎస్సీ,ఎస్టీలకు విడివిడిగా కమీషన్లు ఏర్పాటు,మాల,మాదిగ,రెల్లికులాలకు విడి,విడిగా కార్పోరేషన్లు ఏర్పాటు చేసామన్నారు.14నెలల్లో అమలు చేసినవి ఎన్ని అమలు కోసం క్యాలెండరు ఇచ్చేసి ప్రారంభానికి సిద్దంగా ఉన్న పథకాలు ఎన్ని అనేవి నిజాయితీగా లెక్క వేస్తే మొత్తం ఇచ్చిన హామీలు 129అన్నారు.వాటిలో83 అమలు చేసామన్నారు.ప్రారంభాలకు తేదీలు ఖరారు చేసినవి 30 ఉన్నాయన్నారు.



ఆదివారం గురుగ్రామ్‌లో కురిసిన భారీవర్షాలకు చెరువుల్లా మారిన రోడ్లు

# ప్రభుత్వ లక్ష్యం

≫ ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దట్టమైన నల్లమల అడవి ప్రాంతంలో ప్రత్యేక వాహనాల ద్వారా అధికారులను వెంట తీసుకోని గిరిజనుల సమస్య లను తెలుసుకొని గడపగడప కార్యక్రమంలో పరిష్కరించేందుకు తాము వచ్చినట్లు వివరించారు. ఆదివారం ఉదయం నుంచి గిరిజనులతో మమేకమై సమస్యలను తెలుసుకున్నామన్నారు.అనంతరం 25 మంది చెంచులకు ఐటిడిఎ ద్వారా గొర్రెలు మేకల పెంపకం కోసం 2.75 లక్షల రూపాయల చెక్కును పంపిణి చేయడం జరిగిందన్నారు. అర్హులైన వారికి రేషన్‌కార్డులు, ఉపాధిహామి పథకంలో పనులు చేసుకునేందుకు 150 రోజులు పాటు పనులు కల్పిస్తూ కొందరికి జాబ్‌కార్డులు పంపిణీ చేశామన్నారు.పాలుట్లలో గిరిజన గూడెంకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెంచుగిరిజనులకు హామీ ఇవ్వడం జరిగింది.గూడెంలో ఎక్కువ మంది ఇళ్లనిర్మాణ కోసం విన్నవించుకోగా అధికారులతో మాట్లాడటం జరిగిందన్నారు.తాగునీటి సమస్య పరిష్కారానికి కూడా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.గిరిజనుల సమస్యలనున పరిష్కారం కోసమే ప్రత్యకంగా రెండు రోజులు పాటు అధికారులతో మీకోసం గడిపేందుకు వచ్చామని,గిరిజన అభ్రివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన పలుకార్యక్రమాలను మంత్రి వారికి వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్‌కల్టెర్ సేతుమాధవన్, ఐటిడిఎ పీవో రవీంద్రారెడ్డి, తహాశీర్ధార్ రవీంద్రరెడ్డి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, యంపిపి దొంత కిరణ్ గౌడ్, కొప్పర్తి ఓబుల్‌రెడ్డి,రెంటపల్లె సుబ్బారెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రైమ్ రేట్

≫ ప్రస్తావించారు.

**టిడిపి అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరిస్తాం**

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే తల్లికి వందనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి చదువుకునే ప్రతి పిల్లవాడి తల్లి అకౌంట్‌లో ఏడాదికి రూ.15 వేలు జమ చేస్తామని, ఎంతమంది పిల్లలు అంతమందికీ డబ్బులిస్తామన్నారు. అలాగే 18 ఏళ్ళ నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 రూపాయలు ఇస్తామని, ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తామని మహానాడు వేదికగా చంద్రబాబు ప్రకటించారని గుర్తు చేశారు. రైతులకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామన్నారు. లోకేష్ వెంట కేంద్ర మాజీమంత్రి పనబాక లక్ష్మి, మాజీమంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పరసా వెంకటరత్నం, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నాయకులు శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, కొండేపాటి గంగాప్రసాద్, శ్రీరామ్‌ప్రసాద్ తదితరులు ఉన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:25/06/23

DAY - SINGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 766622
2nd Prize Rs.7000/- 44631
3rd Prize Rs.3500/-
07102 14707 21545 34729 44789
46339 53571 64348 80141 80830
4th Prize Rs.200/-
0021 2336 2384 3086 3338 4889 6393
7174 7614 8087
5th Prize Rs.100/-
1246 1501 2212 3452 3805 4676 5657
5962 7859 9466
6th Prize Rs.50/-
0074 1520 3557 4476 5470 7160 9059
0086 1824 3583 4619 5761 7586 9090
0132 1903 3657 4684 5819 7672 9139
0186 2428 3733 4720 5966 7677 9293
0249 2594 3762 4741 6267 7732 9392
0310 2689 3973 4753 6348 7899 9421
0470 2699 4002 4784 6374 7931 9463
0505 2723 4024 4790 6424 7951 9624
0595 2771 4034 4847 6585 8082 9636
0756 2898 4071 4915 6619 8106 9869
0955 2951 4147 5166 6663 8320
1186 2967 4152 5255 6715 8545
1276 3031 4168 5375 6748 8681
1448 3413 4239 5403 6787 8776
1473 3421 4436 5464 7061 8847

DAY - KUIL SERIES Dr No:192
1st Prize Rs.100000/- 835689
2nd Prize Rs.7000/- 18010
3rd Prize Rs.3500/-
09666 15107 20354 23340 39875
48405 72355 74915 80729 95328
4th Prize Rs.200/-
0006 0898 2187 2253 2397 6746 8073
9175 9286 9343
5th Prize Rs.100/-
0030 2763 2911 5431 6089 6311 6933
7352 7603 8833
6th Prize Rs.50/-
0019 2188 3685 5087 6142 7169 8502
0049 2207 3821 5247 6253 7229 8549
0080 2214 3905 5364 6417 7366 8557
0088 2233 4090 5370 6444 7379 8623
0184 2514 4140 5373 6507 7495 8940
0324 2585 4206 5392 6747 7690 9276
0537 2611 4337 5521 6761 7751 9294
0552 2941 4372 5534 6792 7916 9407
0738 2984 4460 5560 6822 7928 9648
0819 3055 4568 5600 6865 8055 9814
1071 3070 4634 5720 6907 8061
1269 3277 4655 5763 6921 8257
1562 3408 4852 5832 6939 8259
1977 3644 5032 5870 6969 8416
2040 3650 5037 5963 6973 8429

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:25/06/23

DAY - ROSA SERIES Dr No:192
1st Prize Rs.100000/- 349826
2nd Prize Rs.7000/- 77689
3rd Prize Rs.3500/-
06861 12318 12739 36786 37932
37974 44085 69391 72749 99202
4th Prize Rs.200/-
0480 0675 0845 0940 1301 2193 6210
6729 9754 9910
5th Prize Rs.100/-
0570 0891 1854 3064 3136 3535 4158
6665 8235 9144
6th Prize Rs.50/-
0173 1455 2790 5029 6526 7942 9290
0340 1493 2891 5077 6539 8163 9307
0469 1508 3027 5208 6577 8239 9331
0583 1546 3100 5211 6696 8373 9360
0648 1691 3213 5341 6761 8729 9407
0752 1705 3325 5610 6869 8785 9515
0832 2049 3377 5641 7017 8790 9748
0859 2260 3737 5732 7199 8869 9871
0877 2344 3747 5756 7329 8899 9888
0922 2435 3919 5887 7401 8926 9940
1015 2489 4338 5893 7425 8953
1108 2576 4419 5911 7529 8979
1170 2588 4496 5997 7609 8996
1290 2590 4618 6174 7839 9083
1432 2662 5007 6403 7890 9172

DAY - DEAR SERIES Dr No:192
1st Prize Rs.100000/- 764138
2nd Prize Rs.7000/- 28009
3rd Prize Rs.3500/-
12571 59419 61976 65945 76408
79674 80937 84123 86727 97764
4th Prize Rs.200/-
1612 1798 1899 2449 3768 4889 4940
5829 8438 9466
5th Prize Rs.100/-
0407 1674 1729 4045 4174 5488 7401
8874 9384 9912
6th Prize Rs.50/-
0091 1412 2872 4042 5715 6642 7910
0159 1454 2913 4266 5723 6668 8228
0216 1501 3050 4304 5738 6733 8269
0448 1536 3142 4405 5759 6737 8272
0491 1588 3315 4409 5865 6767 8293
0533 1594 3323 4433 5910 6797 8341
0546 1775 3429 4484 5931 7060 8918
0734 2043 3434 4676 5966 7087 9191
0783 2117 3490 4692 6060 7152 9788
0852 2125 3504 4993 6260 7581 9990
0855 2191 3618 5025 6456 7589
0979 2245 3776 5244 6471 7597
1179 2291 3778 5465 6497 7610
1237 2486 3818 5533 6551 7798
1287 2626 3819 5604 6552 7883

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:25/06/23

DAY - THANGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 228597
2nd Prize Rs.7000/- 49847
3rd Prize Rs.3500/-
02931 04888 12104 13793 36793
60972 69149 83473 91972 93687
4th Prize Rs.200/-
0616 3583 4667 5066 5141 5771 8132
8182 8340 9252
5th Prize Rs.100/-
0643 1197 2433 4887 5094 6211 7230
7873 9815 9830
6th Prize Rs.50/-
0022 2169 4585 5898 7375 8321 9335
0377 2467 4611 5913 7490 8387 9536
0437 2981 4779 5961 7562 8494 9538
0559 3009 4874 6047 7616 8714 9627
0805 3021 4904 6175 7630 8738 9702
0951 3169 4954 6342 7640 8760 9774
1074 3233 5084 6406 7912 8785 9802
1202 3291 5303 6431 7979 8871 9817
1517 3434 5415 6710 8048 8986 9864
1730 3790 5472 7013 8058 9021 9924
1919 3946 5503 7060 8060 9026
1922 4244 5687 7208 8096 9139
1942 4332 5698 7217 8162 9185
2107 4408 5748 7310 8190 9223
2164 4476 5883 7363 8303 9303

DAY - VAIRAM SERIES Dr No:51
1st Prize Rs.50000/- 173245
2nd Prize Rs.7000/- 86567
3rd Prize Rs.3500/-
04244 18068 22042 28338 29931
37255 40357 43856 55595 98202
4th Prize Rs.200/-
0010 2925 3128 4373 4579 5763 6030
6762 7717 9320
5th Prize Rs.100/-
1306 1339 1541 2327 3260 3825 4050
4067 5888 6106
6th Prize Rs.50/-
0026 1758 3058 5356 6754 8499 9367
0060 1824 3141 5373 6863 8533 9389
0138 1882 3234 5599 6989 8573 9419
0201 1967 3357 5692 7005 8617 9468
0413 1989 3480 5786 7303 8628 9489
0484 2084 3505 5801 7478 8640 9568
0555 2262 3774 5816 7709 8739 9590
0602 2359 3932 5827 7770 8877 9662
0985 2391 4398 5887 7860 8894 9681
1078 2483 4411 5962 7916 9004 9876
1103 2563 4444 6057 7936 9115
1396 2634 4967 6327 7991 9173
1438 2759 5095 6404 8110 9240
1524 2867 5240 6503 8145 9316
1581 2910 5327 6607 8478 9358

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:25/06/23

DAY - NALLANERAM SERIES Dr No:192
1st Prize Rs.50000/- 563309
2nd Prize Rs.7000/- 64622
3rd Prize Rs.3500/-
01196 06161 13817 26782 45745
47841 50851 54601 64433 74662
4th Prize Rs.200/-
1933 2458 3170 3354 3823 4686 5235
6833 7155 7279
5th Prize Rs.100/-
1982 3246 3995 4823 5711 6958 7115
7294 8800 9041
6th Prize Rs.50/-
0000 1431 2976 3868 5431 7453 9053
0003 1676 3023 3875 5504 7566 9415
0004 1784 3138 4123 5550 7761 9532
0102 1817 3150 4288 5632 7771 9643
0184 1859 3176 4353 5766 7983 9655
0217 1871 3240 4478 5790 8350 9689
0390 1941 3242 4624 5923 8365 9745
0545 2100 3360 4658 6140 8379 9803
0572 2253 3424 4878 6251 8518 9856
0658 2260 3535 5049 6331 8595 9967
0666 2522 3567 5103 6643 8681
0869 2635 3607 5196 6817 8718
1025 2810 3674 5260 6822 8725
1222 2861 3737 5262 7120 8782
1256 2876 3866 5372 7133 9036

DAY - MANI SERIES Dr No:51
1st Prize Rs.50000/- 396746
2nd Prize Rs.7000/- 38063
3rd Prize Rs.3500/-
03844 17158 21522 42315 62795
83158 83573 86520 90678 93352
4th Prize Rs.200/-
1367 2558 3234 3244 4317 5492 6179
6344 7146 8536
5th Prize Rs.100/-
0082 1967 2717 3333 3774 4938 6245
8266 8436 9772
6th Prize Rs.50/-
0065 1443 2367 4777 6153 8043 9288
0190 1581 2427 4812 6263 8097 9381
0368 1607 2503 4816 6633 8212 9435
0385 1703 2713 4897 6979 8228 9440
0595 1716 2760 4939 7249 8390 9571
0656 1834 2844 5010 7338 8427 9599
0679 1979 2872 5123 7405 8484 9668
0827 2023 2939 5146 7410 8687 9787
0973 2071 2948 5242 7500 8696 9844
1036 2174 3181 5355 7706 8834 9990
1196 2221 3512 5597 7716 8890
1236 2273 3674 5640 7813 8910
1341 2294 3936 5652 7835 9170
1369 2316 4103 5833 7917 9196
1416 2341 4267 5918 7934 9254

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:25/06/23

DAY - KUMARAN SERIES Dr No:192
1st Prize Rs.50000/- 763635
2nd Prize Rs.7000/- 57824
3rd Prize Rs.3500/-
26763 30328 32786 33484 46891
53832 69288 81757 88366 91342
4th Prize Rs.200/-
0262 0964 1635 2309 3454 5728 5898
6387 8950 9698
5th Prize Rs.100/-
0427 0568 2682 2911 4035 4420 4779
7383 8012 8062
6th Prize Rs.50/-
0088 1849 3190 5072 6031 7664 9322
0227 1993 3267 5112 6114 7690 9333
0332 2003 3455 5113 6146 7905 9451
0403 2135 3557 5232 6209 7916 9467
0713 2198 3739 5249 6241 8045 9637
0785 2270 3826 5260 6279 8135 9679
0792 2452 4037 5310 6370 8226 9728
0861 2503 4041 5479 6425 8593 9788
0889 2611 4132 5569 6786 8647 9813
1280 2708 4705 5587 6842 8686 9932
1320 2851 4714 5710 6908 9031
1400 2941 4774 5786 7029 9109
1482 3101 4785 5830 7087 9129
1611 3132 4809 5980 7553 9178
1748 3151 4820 5995 7614 9294

DAY - VISHNU SERIES Dr No:192
1st Prize Rs.50000/- 135333
2nd Prize Rs.7000/- 72501
3rd Prize Rs.3500/-
26513 28890 36784 50408 50507
76984 84727 94367 94959 95826
4th Prize Rs.200/-
0018 0509 1952 2228 2257 4314 5219
6613 7299 8413
5th Prize Rs.100/-
0390 1205 1287 7533 8363 8639 9087
9283 9678 9930
6th Prize Rs.50/-
0048 2644 3634 5302 6636 7902 9258
0251 2669 3728 5334 7032 7906 9340
0563 2756 3839 5335 7241 7923 9372
0574 2757 4155 5427 7355 8165 9431
0577 2792 4329 5625 7399 8189 9481
0684 2809 4476 5701 7432 8258 9498
0792 2841 4487 5744 7498 8637 9584
0901 2853 4521 5857 7611 8656 9737
0960 2982 4683 5886 7637 8717 9955
0981 3110 4789 5970 7660 8808 9966
1314 3375 4815 5995 7809 8858
1344 3467 5030 6029 7832 9063
1448 3485 5041 6099 7833 9156
1499 3526 5234 6392 7859 9178
2125 3543 5292 6565 7882 9181

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:25/06/23

SWARNALAXMI SERIES Dr No:192
1st Prize Rs.50000/- 262541
2nd Prize Rs.7000/- 84321
3rd Prize Rs.3500/-
16815 27314 38662 49413 49940
51733 62212 73161 84802 95366
4th Prize Rs.200/-
1773 3130 3162 3224 3428 3898 6055
9011 9616 9898
5th Prize Rs.100/-
1468 2408 3575 3677 4455 5479 6257
7671 8272 9623
6th Prize Rs.50/-
0054 1416 3026 4778 6608 7685 9226
0177 1435 3123 4846 6610 7694 9262
0212 1517 3142 4913 6638 7781 9269
0378 1542 3265 4930 6659 8130 9322
0530 1567 3267 4958 6717 8157 9480
0558 1734 3302 5054 6728 8183 9547
0585 1849 3361 5230 6851 8263 9663
0690 1916 3463 5308 7107 8429 9824
0823 1928 4049 5620 7129 8491 9871
0833 1979 4199 5866 7139 8638 9941
0941 2226 4272 5923 7192 8839
0960 2375 4487 6140 7290 8878
1103 2380 4620 6270 7372 9004
1332 2721 4643 6452 7505 9121
1333 2799 4665 6515 7563 9167

DAY - LION SERIES Dr No:51
1st Prize Rs.50000/- 948977
2nd Prize Rs.7000/- 83217
3rd Prize Rs.3500/-
15278 26822 37612 48223 59312
59992 61805 72597 83738 94705
4th Prize Rs.200/-
1514 2468 3752 4718 5344 5601 5913
5956 7274 8549
5th Prize Rs.100/-
0289 0827 1163 3167 3820 5743 8194
8469 9121 9573
6th Prize Rs.50/-
0217 1599 3238 4894 6610 7633 8875
0362 1862 3328 4922 6733 7705 9061
0471 1956 3551 4927 6752 7822 9305
0500 2301 3661 4998 6789 7831 9394
0642 2469 3851 5102 6965 7957 9656
0707 2571 3873 5232 7044 7959 9806
0734 2625 3883 5681 7100 8147 9881
0967 2630 3982 5800 7187 8165 9892
0969 2672 4149 5834 7371 8234 9967
1069 2677 4264 5863 7383 8324 9993
1275 2704 4282 5926 7400 8391
1349 2714 4348 6063 7484 8612
1389 2844 4498 6335 7485 8683
1433 2976 4516 6405 7529 8698
1452 3091 4824 6429 7623 8744



సమావేశంలో మాట్లాడుతున్న జల్‌శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ ఆఫీర్ రాజేంద్రకుమార్ నేగి

# ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలి

## జల్ శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ రాజేంద్రకుమార్ నేగి

**శ్రీసత్యసాయి జిల్లా, జూన్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి పట్టాలని జల్‌శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ రాజేంద్రకుమార్ నేగి పేర్కొన్నారు. పుట్టపర్తి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమావేశంలో ఆయనతో పాటు శాస్త్రవేత్త రాఖి,జాతీయ ఉపాధి హామీ పథకం జాయింట్ కమీషనర్ శివప్రసాద్, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జల్‌శక్తిఅభియాన్ నోడల్ ఆఫసీర్ రాజేంద్రకుమార్ నేగి మాట్లాడుతూ, జిల్లాలో జల్‌శక్తి అభియాన్ క్రింద చేపట్టిన పనులపై సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు మిగిలిన పనులను కూడా పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద వివిధ రకాల పండ్ల తోటల సాగుకు కృషి చేయాలని సూచించారు. జాతీయ ఉపాధి హామీ పథకం సంయుక్త కమీషనర్ శివప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో జల్‌శక్తి అభియాన్ క్రింద అమలు చేస్తున్న పనులు, ప్రగతిని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు మాట్లాడుతూ, జిల్లాలో నీటి సంరక్షణ, వర్షపునీటి నిల్వ, సాంప్రదాయ నీటి వనరులు, ట్యాంకుల పునరుద్ధరణ,రీ యూజ్, రీచార్జ్ స్ట్రక్చర్స్, వాటర్ షెడ్‌ల అభివృద్ధి, ఇంటెన్సివ్ అఫారెస్టేషన్ పనులు చేపడుతున్నామన్నారు. మార్చి 29, 2022 నుండి ఇప్పటి వరకు 6,138 పనులను చేపట్టగా, అందులో 3,295 పనులను పూర్తీ చేయడం జరిగిందని, మరో 2,843 పనులు త్వరితగతిన పూర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా ప్రొఫైల్, వర్షపాతం వివరాలు, జల్‌శక్తి అభియాన్ అమలుతీరు, ఉపాధి హామీ క్రింద చేపట్టిన హార్టికల్చర్, ప్లాంటేషన్, మైక్రో ఇరిగేషన్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ పూర్తీ స్థాయిలో వివరించారు. అనంతరం డ్వామా, వ్యవసాయ, ఉద్యానవ, అటవీ, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు వారి వారి శాఖల పరిధిలో జల్‌శక్తి అభియాన్ క్రింద చేపట్టిన పనుల పురోగతిని వివరించారు. అనంతరం కలెక్టర్ పి.రున్‌బాబు, నోడల్ ఆఫీర్ రాజేంద్రకుమార్ నేగి, శాస్త్ర వేత్త రాఖీలను శాలువ కప్పి, సత్యసాయి బాబా ప్రతిమను అందించి సత్కరించారు. అనంతరం జిల్లా కేంద్రం సమీపంలో కొత్తచెరువు మండలంలో జలశక్తి అభియాన్ క్రింద అమలు చేస్తు న్న పనులను వారు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి రామాంజినేయులు, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి రాజశేఖర్ రెడ్డి, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# కోడుమూరులో ఘోర ప్రమాదం

≫ బోయ వీరేష్ (41) (ఆలూరు మండలం కురుకుంద గ్రామం)లు అక్కడికక్కడే మృతి చెందారు. ఇదే వాహనంలో ప్రయాణం చేస్తున్న మరో 11 మందికి గాయాలకు గురయ్యారు. నీలకంఠ నాయక్ (నెరనిక్‌తాండ),బోయ అంపయ్య (కొత్తపేట),బోయ రంగయ్య (కొత్తపేట),బోయ ఈరన్న (కొత్తపేట),బోయ రాముడు (కొత్తపేట),బోయ వీరేష్ (హరికెర),బోయ బుడ్డప్ప (కొత్తపేట),బోయ మహేష్ (కురుకుంద),ఎ.వీరేష్ (కురుకుంద),గాది లింగన్న (కొత్తపేట) గ్రామానికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. మరో మూడు గంటల్లో తెలంగాణకు చేరుకుంటామని అనుకున్న వారి జీవితాలు తెల్లవారే సమయానికి వారందరిని మృత్యు రూపంలో వచ్చిన ఐచర్ వాహనం ఢీకొట్టడంతో ముగ్గురు తిరిగి రాని లోకానికి తీసుకెళ్లింది. రెండు రెండు వాహనాలు ప్రమాదానికి గురి కావడంతో రోడ్డు మార్గాన వెళ్లే ఇతర వాహనాలకు దాదాపు రెండు గంటల పాటు రాక పోకలు నిల్చి పోయాయి.

ఈ విషయం తెలుసుకున్న కోడుమూరు ఎస్.ఐ శ్రీనివాసులుతో పాటు సిబ్బంది హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం క్షత గాత్రులను వెంటనే 108 వాహనాలలో చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన వారిని పోస్టు మార్టం నిమిత్తం కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కోడుమూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారు,గాయాలకు గురి అయిన వారి బంధువులంతా ఆదివారం ఉదయం కోడుమూరు ఆసుపత్రికి చేరుకొని మృతి చెందిన వారి దగ్గర కన్నీరు మున్నీరు అయ్యారు. పొట్టకూటి కోసం వెళ్లి తమ వారంతా ప్రమాదానికి గురయ్యారని వారి రోదనలు ఆసుపత్రి ప్రాంగణం అంతా మారు మ్రోగాయి.

# దేశానికి శాపం

≫ ప్రయత్నాలు ఫలించాయని, అటల్‌జీ అనంతరం మోడిజీ మంచిపాలన దేశాన్ని అగ్రగా మిగా నిలిపిందన్నారు. మాజీ కేంద్ర మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ లౌకికవాద ముసుగులో కాంగ్రెస్ కపట రాజకీయాలు చేస్తున్న దని, కాంగ్రెస్ మోసాలను జనం నమ్మే పరిస్థితి లేదని, 2024లో బిజెపి గెలుపు ఖాయం అన్నారు. సభకు బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి అధ్యక్షత వహించగా జిల్లా ఇన్‌ఛార్జి సురేందర్, మాజీ శాసన సభ్యుడు దారా సాంబయ్య, రాష్ట్ర నాయకులు నిడమానూరు సూర్యకళ్యాణ్ చక్రవర్తి, లంకా దినకర్, పివి కృష్ణారెడ్డి, సెగ్గం శ్రీనివాస రావు, ప్రజాస్వామికవా దులు, మేధావులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**26-6-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర
అష్టమి రా.09-32; ఉత్తర ఉ.09-27
వర్జ్యం సా.06-24 ల 08-06
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ధన ప్రాప్తి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**వృషభం:** ఉద్యోగులకు బాగుంటుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** మనస్పర్థలకు ఆస్కారం. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు లాభదాయకం.కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**సింహం:** ప్రయాణం లాభిస్తుంది. ఉద్యోగులకు పనిఒత్తిడి ఉంటుంది.

**కన్య:** ఉద్యోగులకు స్థాన చలనం. ఆరోగ్యం కుదుట పడుతుంది. శ్రమ అధికం.

**తుల:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**వృశ్చికం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. శుభ వార్తలు వింటారు.

**ధనుస్సు:** రుణాలు చేస్తారు. భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు.

**మకరం:** సామాజిక సంఘర్షణకు లోనవుతారు. అధిక రుణాలు చేస్తారు.

**కుంభం:** వ్యాపారులకు లాభాలుంటాయి. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మీనం:** రుణాలు లభిస్తాయి. అనుకోని సంఘటనలు జరుగుతాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

26-06Pg3exHMNWJQE:Layout 1 6/26/23 12:13 AM Page 1



# కాలినడక భక్తుల భద్రతకు పటిష్ట సెక్యూరిటీ!

## దారి పొడవునా అదనపు సిసి కెమెరాలతో నిఘా

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల**

కాలినడకన ఏడుకొండలు ఎక్కి తిరుమలకు చేరుకొనే భక్తులకు మరింత భద్రత కల్పించేదిశగా తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు తీసుకుంది. ఇప్పటికే నడకమార్గంలో అక్కడక్కడ ఉన్న భద్రత సిబ్బందిని ఇకపై అవసరమైన ప్రతిచోటా





ఏర్పాటుచేసే దిశగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కార్యాచరణ రూపొందించి అమలుచేసేలా చూశారు.ఆ దిశగా చర్యలు తీసుకోవడంతో అలిపిరి కాలినడకమార్గంలో భక్తులు నిరంతరాయంగా పూర్తి భద్రత నడుమ నడకసాగించే అవకాశం కలిగింది. ఇష్టదైవమ్...వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ దేశంలోని నలుమూలల నుండి ప్రతిరోజూ 90వేలమందిపై గానే భక్తులు తిరుమలకు వస్తుండగా వీరిలో కాలినడక మార్గాల్లోనే సాధారణరోజుల్లో 15వేలమందిపైగా వస్తుండగా వారాంతంలో 25వేలమంది వరకు చేరుకుంటున్నారనేది అంచనా. మరో 30వేలమంది వరకు భక్తులు సాధారణ సర్వదర్శనంలో కంపార్టుమెంట్లలోకి చేరుకుని దేవదేవుడ్ని దర్శించుకుంటున్నారు. మరో 40వేలమంది వరకు భక్తులు ఆన్‌లైన్,ప్రత్యేక ప్రవేశాలు, ఆర్జితసేవలు, విఐపి బ్రేక్ దర్శనాలు తదితరాలు వున్నారనేది టిటిడి వర్గాల కథనం. దేశవిదేశాల్లోని హిందూ భక్తులు తమకు ఏదేని కష్టం వచ్చినా వెంటనే ఏడుకొండలవాడికి మొక్కుకుని ముడుపుకట్టి కష్టాలు తీరగానే ఆ మొక్కులు చెల్లించుకునేందుకు తరలివస్తున్నారు. ఇలా వస్తున్న భక్తుల్లో 30శాతంమంది వరకు కాలినడక మార్గాల్లోనే కొండకు చేరుకుంటున్నారు. నడచివచ్చే భక్తులకు ప్రత్యేకంగా దివ్యద ర్శనమ్ పేరుతో రోజుకు 15వేల టోకెన్లు జారీచేస్తున్నారు. ప్రతిరోజూ ఈ టోకెన్లు పూర్తిగా భక్తులు అందుకుని కాలినడకన శ్రీవారి దర్శనం చేసుకుంటున్నారు. వారాంతంలో 25వేల టోకెన్లు టిటిడి జారీ చేస్తోంది. ఇవన్నీ కూడా కులదైవమ్ గోవిందునిపై భక్తివిశ్వాసాలతోనే భక్తులు అందుకుని తరలివస్తున్నారు. ఇలా కాలినడకన వస్తున్న భక్తుల భద్రతపై ఇప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానం మరింత దృష్టి సారించింది.

**అలిపిరి నడకమార్గంలో కొంతవరకే చిరుతల సంచారం:** తిరుపతి అలిపిరి నడకమార్గం దాదాపు 8కిలోమీటర్లు ,3,800పైగా మెట్లు ఉన్నాయి. ఈ మార్గంలో గాలిగోపురం నుంచి లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వరకు భక్తులకు కొంతవరకు భద్రత కోసం చర్యలు తీసుకున్నా అటవీప్రాంతానికి ఆనుకునే ఉండటంతో ఎటువైపు నుంచి చిరుతలు, ఏనుగులు సంచారం ఉంటుందో పసిగట్టలేని పరిస్థితి. ఇందుకు నిదర్శనంగా మూడురోజుల క్రిందట అలిపిరి నడకమార్గంలో కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన కొండయ్య, శిరీష దంపతులు, కుటుంబసభ్యులతో ఇద్దరు పిల్లలతో కలసి తిరుమలకు చేరుకుంటుండగా 7వమైలు సమీపంలోని మెట్లమార్గంలో ఏకంగా చిరుతపులి దాడిచేసి మూడేళ్ళ బాబును నోటకరుచుకెళ్ళడం, స్థానికులు, పోలీసులు వెంబడించడంతో బాబును గాయాలతో రక్షించుకోగలిగారు. అదే మరికొంత ముందు జరిగి ఉన్నా ఎవరికైనా ప్రాణాపాయమే ఉండేది. ఇక లక్ష్మీనరసింహస్వామి ఆలయం ముందు నుంచి మోకాళ్ళపర్వతం వరకు మొదటిఘాట్‌రోడ్డు మార్గం ఉన్నా అటవీప్రాంతంలోనుంచి చీకటిపడితే చిరుతలు రోడ్డుపైకి వచ్చిన సందర్భాలు గతంలో ఉన్నాయి. రెండేళ్ళ క్రిందట మోకాళ్ళపర్వతం ముందుభాగాన ఇక్కడ పిట్టగోడపై కూర్చుని చిరుత ఉండటాన్ని కాలినడక భక్తులు గమనించి పరుగులు తీశారు. శబ్ధాలు చేయడంతో చిరుతఅడవిలోకి పరారైంది. లింకురోడ్డుపైన ప్రత్యక్షమైంది. ఈ సమయంలో కాలినడక మార్గంలో 150వరకు అదనంగా సిసి కెమెరాలు ఏర్పాటుతోబాటు ప్రైవేట్ సెక్యూరిటీని రాత్రివేళ మరింతమందిని అదనంగా నియమించి భక్తుల భద్రతకు చర్యలు తీసుకునేందుకు నిమగ్నమయ్యారు. బాబుపై దాడిచేసిన పిల్లచిరుతను బంధించినా తల్లి చిరుత కోసం అటవీశాఖవర్గాలు సెర్చింగ్‌ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.



# దేశంలోనే తొలిసారిగా పిండమార్పిడితో సాహివాల్ దూడ జననం

## పద్మావతిగా నామకరణం

**తిరుమల,జూన్ 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి పూర్తిగా దేశవాళీయ గోవుల నుంచి సేకరించిన పాలు,నవనీతం, నెయ్యిని కైంకర్యాలకు వినియోగించేలా అవసరమైన దేశవాళీయ గోవులను తిరుమలతిరుపతి దేవస్థానం సమకూర్చుకుంది. దాతల సహకారంతో పలు రాష్ట్రాలనుంచి దేశవాళీయ గోవులను తిరుపతి,తిరుమలలోని ఎస్వీగోశాలలకు తీసుకువచ్చారు. ఇప్పుడు తాజాగా దేశంలోనే తొలిసారిగా పిండమార్పిడి(సరోగసి) పద్ధతిలో ఒంగోలు ఆవుకు సాహివాల్‌(పద్మావతి") దూడ జన్మించింది. మేలురకమైన దేశవాళీ గోజాతులను అభివృద్ధిచేయాలని నిర్ణయించి,ఎస్వీ గోసంరక్షణశాలలోని మేలుజాతి ఆవుల నుండి అండం సేకరించి, ఎస్వీపశువైద్యవిశ్వవిద్యాలయంలోని ఐవిఎఫ్ ల్యాబ్‌లో కృత్రిమంగా పిండాలను అభివృద్ధిచేశారు. వీటిని టిటిడి గోశాలలోని ఆవులలో ప్రవేశపెట్టి దేశంలోనే తొలిసారిగా విజయం సాధించారు. ఈ ప్రక్రియలో శనివారంరాత్రి ఒంగోలుఆవుకు జన్మించిన సాహివాల్ దూడకు పద్మావతిగా నామకరణం చేశారు. ఆదివారం ఉదయం తిరుపతిలోని ఎస్వీగోసంరక్షణశాలను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, టిటిడి జెఇఒ సదాభార్గవి, గోసంరక్షణట్రస్ట్‌సభ్యుడు రామ్‌సునీల్‌రెడ్డి, గోసంరక్షణశాల డైరెక్టర్ హరనాథరెడ్డి, ఎస్వీపశువైద్యవిశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పద్మనాభరెడ్డి, పశువైద్యవిశ్వ విద్యాలయం డీన్ వీరబ్రహ్మయ్య, వెంకట్ నాయుడుతో కలసి సాహివాల్ దూడను పరిశీలించారు.ఈ సందర్భంగా ఇఒ ఏవి ధర్మారెడ్డి మీడి యాప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి సూచనలతో టిటిడి, ఎస్వీపశువైద్యవిశ్వవిద్యాలయం సం యుక్తంగా దేశవాళీగోవులను అభివృద్ధిచేయాలని నిర్ణయించామన్నారు. తిరుమల గోవిందుని ఆలయంలో అవసరమైన ధూపదీప నైవేద్యాలకు, నిత్యకైంకర్యాలకు పాలు,పెరుగు, వెన్న, నెయ్యిని దేశవాళీ ఆవుపాల నుండి ఉత్పత్తిచేయాలని నిర్ణయించారు. ఇందు కోసం ఇప్పటికే 200 దేశీయగోవులను దాతలు సమకూర్చారని, మరో 300గోవులను సమకూర్చేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఆవుల ఆరోగ్యపరంగా,అధికపాల దిగుబడి దిశగా నాణ్యత కలిగిన దాణా తయారీకి ఫీడ్‌మిక్సింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు.రోజుకు సుమారు 3వేలనుంచి 4వేల లీటర్ల ఆవుపాలను ఉత్పత్తిచేయనున్నామన్నారు. రోజుకు 60కిలోల స్వచ్ఛమైన నెయ్యిని సాంప్రదాయ పద్దతిలో తయారుచేసి స్వామివారి నిత్యకైంకర్యం, నైవేద్యాలకు వాడేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. గోవులకు సహజసిద్దమైన వాతావరణాన్ని కల్పించామన్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో 324మేలు రకమైన సాహివాల్ గోజాతి దూడలను ఉత్పత్తి చేయడం జరుగుతుం దన్నారు. ఆవులలో ఇప్పటివరకు 11గోవులు గర్భం దాల్చాయని, రానున్న రోజుల్లో మరో 10 సాహివాల్ దూడలు జన్మించనున్నాయని చెప్పారు .ఇదికాకుండా లింగనిర్ధారిత వీర్యాన్ని ఎస్వీగోశాలలో ఉన్న సాహివాల్, గిర్‌గోవులలో కృత్రిమ గర్భధారణ ద్వారా ప్రవేశపెడతామన్నారు. సరోగసి చెందే ఆవు లక్షణాలు దూడకు రావని చెప్పారు.

# కాలం చెల్లిన నేత చంద్రబాబు

## మెచ్యూరిటీ లేని సెల్ఫిష్, సెల్ఫీ పొలిటీషియన్ నారా లోకేష్

## క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.జాన్‌వెస్లీ



**విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త:** స్థానిక మద్దిలపాలెంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ మాట్లాడుతూ కాలం చెల్లిన రాజకీయ నాయకుడు చంద్రబాబు నాయుడు, మెచ్యూరిటీలేని, సెల్ఫిష్, సెల్ఫీ పొలిటీషియన్ నారా లోకేష్ మాటల్ని వింటుంటే క్రైస్తవ సమాజం సిగ్గుతో తలదించుకునే పరిస్థితి వచ్చింది. అని మూడుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు నాయుడు క్రైస్తవులకు చేసింది ఏమీ లేదని చెప్పారు. మా భవిష్యత్తు జగనన్న మా నమ్మకం జగనన్న అని ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మరల 2024 అధికారం చేపట్టబోతోందని ఒక భయంతో మతిభ్రమించి సహనం కోల్పోయి అబద్దాలు మాట్లా డుతున్న చంద్రబాబునాయుడు మరియు లోకేష్ లకు జాన్ వెస్లీ సవాలు విసిరారు. 2014-19 సంవత్సరాలలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం 97 కోట్ల 7లక్షల ఎనిమిది వేల రూపాయలను క్రైస్తవలు సంక్షేమం కోసం 9111 మంది లబ్దిదా రులకు ఖర్చు చేసింది. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నాలుగు సంవత్సరాలులోనే 282 కోట్ల 18 లక్షల 79 వేల రూపాయలను క్రైస్తవుల సం క్షేమం కోసం 1లక్ష 41వేల 216 మంది లబ్ధిదా రులకు ఖర్చు చేయడం జరిగింది. ఇది తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చుపెట్టిన దానికన్నా మూడు రెట్లు అధికంగా ఈ నాలుదు సంవత్సరాలలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఖర్చుపెట్టింది అని ఈ విషయాన్ని గణాంకాలతో సహా రుజువు చేస్తామని ఛాలెంజ్ విసిరారు ఈ ఛాలెంజ్ను మీరు స్వీకరిస్తే మీరు చెప్పిన చోట మీరు చెప్పిన సమయానికి క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ తరపున బహిరంగ చర్చకు వస్తానని తెలియజేశారు. భారత దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వని విధంగా క్రైస్తవులకు గౌరవ వేతనంగా ఏపీ ప్రభుత వ్వమేనని తెలియజేశారు. ఈ విషయంలో చంద్రబాబు నాయుడు క్రైస్తవులకు అందజేస్తున్న గౌరవ వేతనం రాజ్యాంగ విరుద్ధమని చట్ట విరుద్ధమని తన మనుషుల ద్వారా కోర్టులో కేసు వేసి ఇప్పటికీ అడ్డు కోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. అదేవిధంగా 'క్రైస్తవుల క్రైస్తవుల పుణ్యక్షేత్రమైన జెరూసలేం వెళ్లే యాత్రికులకు తెలుగుదేశం హయాంలో దారిద్య రేఖకు దిగున ఉన్నవారికి 40వేలు దారిద్రరేఖకు ఎగువను ఉన్నవారికి 20వేల రూపాయలు సబ్సిడీ ఇవ్వడం జరిగింది. 2019లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి ఈ సబ్సిడీని దారిద్యరేఖకు దిగువన ఉన్నవారికి 60 వేల రూపాయలు ఎగువన ఉన్న వారికి 30వేల రూపాయలను పెంచడం జరిగిందని తెలియజేశారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా క్రైస్తవులకు ప్రత్యేకంగా క్రిస్టియన్ మైనార్టీఫైనాన్స్ కార్పొరేషన్ ఒక్క తెలుగు రాష్ట్రా లలోనే ఉన్నదని ఏపీలోనే క్రిస్టియన్ మైనార్టీ ఫై నాన్స్ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు ఏర్పాటు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదేనని తెలియజేశారు.

# కన్నుల పండువగా కాలబైరవస్వామి ఆలయ కుంభాభిషేకం

## వీరభద్రస్వామికి కొత్త ఆలయం

**శ్రీకాళహస్తి,జూన్ 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఆలయాల జీర్ణోద్ధారణకు ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా ఉన్న అంజూరు తారక శ్రీనివాసులు అధికారులను పరుగులు తీయించి మరమ్మత్తులు చేయించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలో పలు దేవాలయాలు కైలాసగిరి పర్వత పంక్తుల్లోనూ పట్టణ పొలిమేరల్లో, గ్రామాల్లో వెలసి ఉన్నాయి. అన్ని పురాతన కాలంలో రాజులు నిర్మించిన ఆలయాలే అన్ని శిధిలావస్థకు చేరుకున్నాయి. చారిత్రక,పురాణ ప్రసిద్ధి చెందిన ఆలయాలు శిధిలమౌతుండం గమనించిన చైర్మెన్ తాను బాధ్యతలు చేపట్టిన తరువాత పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు కంకణ బద్దులయ్యారు.

**కాలబైరవునికి కొత్త ఆలయం:** శ్రీకాళహస్తి పట్టణానికి ఆలయానికి దక్షిణాన సుమారు 8కిలోమీటర్ల దూరంలో దక్షిణ కాళిమాత ఆలయానికి తూర్పున కైలాసగిరి పర్వత పంక్తుల్లో కాలభైరవ స్వామి ఆలయం ఉంది. ఇది అతి పురాతనమైనది. ఈ ఆలయాన్ని అభివృద్ధి పరచుటకు గతంలో శాంతా రాంజెపవార్ చైర్మెన్‌గా ఉన్నపుడు ప్రయత్నాలు జరిగాయి. తరువాత ఇక్కడ ఎఇఓగా పని చేసిన ధనపాల్ చొరవతో ఇంజనీరింగ్ అధికారులు ఇఒల సూచనలతో ఇక్కడకు రోడ్డు సదుపాయానికి చర్యలు తీసుకున్నారు. ఇక్కడకు ప్రతి సోమవారం రాత్రి భక్తులు వచ్చి అర్ధరాత్రి పూజలు జరుపుకుంటుంటారు. ఈ ఆలయ ప్రాశస్త్యంను గుర్తించిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయాన్ని నూతనంగా కనబడేందుకు చర్యలు తీసుకున్నారు. జీర్ణోద్ధారణ గావించిన కాలబైరవ ఆలయ కుంభాభిషేకం కార్యక్రమాలను రెండు రోజుల పాటు నిర్వహించారు. ఆలయం వద్ద కలశ స్థాపన, హోమాలు నిర్వహించారు. రెండు రోజుల పాటు పూజలు, హోమాలు జరిపినపూజారులు ఆదివారం ఉదయం స్థానిక సంప్రదాయం మేరకు, కలశోద్వాసనకార్యక్రమాలు నిర్వహించారు. పూజల తో పునీతమైన నీటి కలశాల జలంతో ఆలయం పైభాగంలో ఏర్పాటు చేసిన కలశానికి అభిషేకిం చారు. దాంతో ప్రస్తుతం ఆలయం కొత్తదిగా కనబడుతుంది.



కుంభాభిషేకంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ శ్రీనివాసులు, పాలకమండలి సభ్యులు, అర్చకులు

**వీరభద్రస్వామికి కుంభాభిషేకం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే ప్రతి సాధారణ భక్తుడు బిక్షాల గాలిగోపురం నుంచి ప్రవేశించిన వెంటనే కుడివైపు అన్నపూర్ణేశ్వరి దేవి ఆలయం ఎదురుగా మర్రిచెట్టు కిందో వీరభద్రస్వామి ఆలయం'.అయితే ఆలయానికి భక్తులు కోట్లు ఆదాయాలు అందిస్తున్నా వీరభద్ర స్వామి ఆలయాన్ని పట్టించుకునే నాధుడు కరువయ్యాడు.ఈ నేపధ్యంలో గోశాల పక్కనే ఉన్న ఈ ఆలయ దుస్థితిని గుర్తించిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు జీర్ణోద్ధారణ గావించారు. ప్రత్యేక దర్శన భాగ్యంను కల్గించారు. జీర్ణోద్ధారణ గావించిన వీరభద్రస్వామి ఆలయానికి ఆదివారం శాస్త్రోక్తంగా కుంబాభిషేకం జరిపించారు. ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్ సారధ్యంలో ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్స్ పర్యవేక్షిస్తుండగా పౌరోహితులు అర్ధగిరి స్వామి హోమాలు, కలశ స్థాపన గావించారు. తరువాత ఆదివారం కలశోద్వాసన, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. పునీతమైనజలాలతో ఆలయ శిఖర భాగాన ఏర్పాటు చేసిన కలశంపై అభిషేకించారు.ఏర్పాట్లను డెప్యూటీ ఇఒ వెంకటసుబ్బయ్య, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, సూపరింటెండెంట్ శ్రీహరితో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.





# బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించాలి

## తిరుమలలో బాలకార్మికుల గుర్తింపు

## బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ అప్పారావు

**తిరుమల,జూన్ 25 ప్రభాతవార్తప్రతినిధి:** బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి తిరిగి వారిని పాఠశాలలో చేర్పించే దిశగా విద్యాశాఖ అధికారులు అడుగులు వేసి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు ఆదేశించారు. బడిలో ఉండాల్సిన పిల్లలు వీధుల్లో, పలు దుకాణాలు, సంస్థలలో బాలకార్మికులుగా ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. వ్యాపారసంస్థలు, కర్మాగారాలు బాలలను పనిలో పెట్టుకుంటే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ,కేసులు నమోదు చేయాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం తిరుమలలోని ఆలయం ముందు, మాఢవీధుల్లో పలువురు బాలలు యాచకులుగా ఉండటం, బొమ్మలు, ఆటవస్తువులు చేతపట్టుకుని అమ్ముతుండటాన్ని ఆయన గమనించారు. తక్షణమే వీరిని పట్టుకునితల్లిదండ్రులతో మాట్లాడి బడిలో చేర్చాలని విజిలెన్స్, పోలీసులకు సూచనలు చేశారు.

తిరుమలలో ఎక్కడా కూడా బాలకార్మికులు ఉండకూడదని ,కనిపించకుండాచూడాలని కోరారు. ఆదివారం ఉదయం తిరు మలకు వచ్చిన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ అప్పారావు ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవేంక టేశ్వర స్వామిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు ఆయనకు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పురవీధుల్లో బకాసురుని భిక్షాటనం

## అలరిస్తున్న ధర్మరాజులస్వామి బ్రహ్మోత్సవాలు

**శ్రీకాళహస్తి, జూన్ 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం బకాసురుని బిక్షాటన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పట్టణంలోని నాలుగు ప్రాంతాల్లో ముగ్గురు బకాసుర వేషధారులు ఎద్దుల బండ్లపై ఎక్కి బిక్షాటన చేశారు. భారతంలో బకాసుర సంఘటనను కన్నుల కట్టినట్లు ఏర్పాటు చేశారు.

చేతిలో గద పట్టుకొని బండిమీద కూర్చొని వస్తుంటే పాతకాలం నాటి వారు ' బండికూడు బకాసురుడు' వస్తున్నాడంటూ ఇళ్ళలోంచి అన్నం కూరల్ని తెచ్చి సమర్పించారు. చిన్న పిల్లలు ఈ బకాసురుడు ఎవరు? ఎందుకు ఆయనకు మనం అన్నం పెట్టాలని ప్రశ్నించటం కనబడింది. అంటే మమ్మీ డాడీ చదువుల మాయలో ఈ తరం పిల్లలకు భారత,భాగవత, రామాయణ, ఇతిహాసాలకు సంబంధించి పూర్తిగా అవగాహన లేకుండా పోయిందని ఈ సంఘట నలతో చెప్పవచ్చు.దాంతో తల్లి దండ్రులు భారతం గురించి అందులో పాత్రలు యుద్ధాలు గురించి వివరించారు.ఉదయం ధర్మరాజుల ఆలయం వద్ద గల అలంకార మండపంలో ఆలయ అలంకార గురుకుల్ రాజేష్ అర్జునుడు,శ్రీకృష్ణుడు, ద్రౌపదీ దేవిల విగ్రహాల్ని చక్కగా ముస్తాబు చేశారు. సప్పరంలో ప్రతిష్ఠింపజేసి పట్టణంలో ఊరేగింపు జరిపారు. భారత పఠనంలో హిడింబాసుర, బకాసుర వధ వచ్చింది.ఈ మేరకు నాట్యరూపంలో



శ్రీకాళహస్తిలో భీముడు బిక్షాటన చేస్తున్న దృశ్యం, పాల్గొన్న ఆలయ ఉద్యోగులు

ప్రదర్శన ఇచ్చారు. రంగస్థల కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. బకాసుర వధ అనంతరం పట్టణంలో భీముని ఊరేగింపు కన్నుల పండువగా నిర్వహించారు.పట్టణం మొత్తం తిరగాలి కాబట్టి ముగ్గురు భీములను సృష్టించారు. రంగస్థల కళాకారులు భీముని వేషాలు ధరించి తేరువీధి, నాలుగుమాడావీధుల్లో ఒకరు, బహాదూరుపేటలో ఒకరు, ముత్యాలమ్మగుడివీధి తదితర ప్రాంతాల్లో మరొకరు బిక్షాటన గావించారు. కాగా సాయంత్రం హిడింబాసుర, బకాసుర వధ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. రంగస్థల కళాకారులు పాల్గొన్నారు. మేళతాళాలు,పంబజోళ్ళ మోతతో ఊరేగింపుసాగింది.ఉత్సవాల ఇన్‌చార్జి వెంకటస్వామి, దుర్గా ప్రసాద్ తదితరులు వెంటరాగా ఉభయదారులు జూలుగంటి భీమరాజులశెట్టి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

డెప్యూటీ ఇఒ వెంకటసుబ్బయ్య,చిన్న ఆలయాల ఆలయ హెడ్ కుక్ గోపాల్ ఉత్సవాల్ని సకాలంలో నిర్వహిం చుటకు చర్యలు తీసుకుంటున్నారు. ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు శ్రీనివాసులు పర్యవేక్షించారు. ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతి రోజూ ఉదయం సాయంత్రం ఊరేగింపులు పట్టణంలో జరుగుతున్నాయి.

# సీమాంధ్రలో రైల్వే అభివృద్ధి పనులతో రైళ్ల రాకపోకలకు అంతరాయం

**అనంతపుంర రైల్వే, జూన్ 25 ప్రభాతవార్త:** సీమాంధ్ర లోని, దక్షిణమధ్య రైల్వేజోన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో జరుగుతున్న మౌలిక సదుపాయాలకల్పన, నిర్వహణకు సంబంధించిన పనులకారణంగా ఈ మార్గాలలో తిరిగేరైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తిరుపతి- కాట్పాడి-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 07581/07660 రైళ్లను ఈ నెల 26 నుంచి జులై 02 వరకు రైల్వే శాఖ రద్దు చేసింది. వీటితోపాటు.. విల్లుపురం-తిరుపతి-విల్లుపురంల మధ్య తిరిగే నెంబర్ 16854/53 విల్లుపురం ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 29న కోయంబత్తూరు-తిరుపతి-కోయంబత్తూరులో మధ్య తిరిగే నెంబర్ 22616/15 సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను కాట్పాడి-తిరుపతి-కాట్పాడిల మధ్య పాక్షకంగా రద్దు చేశారు. చెన్నై సెంట్రల్‌ల మధ తిరిగే నెంబర్ 16057 సప్తగిరి ఎక్స్‌ప్రెస్, 16054 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, అర్కోణం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 06753 మెమో ఎక్స్‌ప్రెస్‌ను తిరుపతి నుంచిచెన్నై సెంట్రల్ వెళ్లే నెంబర్ 06728 మెమో ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 29, 30 జులై 01, 02 తేదీల్లో రేణిగుంట-తిరుపతి-రేణిగుంటల మధ్య పాక్షికంగా రద్దుచేశారు.అలాగే గుంతకల్లు-విజయవాడ ప్రధాన రైలు మార్గంలో జరుగుతున్న రైలు మార్గం పనుల కారణంగా.. హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17329 డైలీఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 26 నుంచి జులై 4వరకు విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లేనెంబర్ 17330 డైలీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు లను ఈ నెల27నుంచి జులై5 వరకు నంద్యాల- విజయవాడ-నంద్యాల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

# సామాన్యభక్తులకు శివయ్య దర్శనం ప్రశ్నార్థకం

**శ్రీకాళహస్తి,జూన్ 25 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు.అయితే ఇక్కడకు వచ్చే భక్తులు స్వామి అమ్మవార్ల సుదర్శనం కోసం తహ తహ లాడుతారు.కానీ ఇక్కడకు వచ్చే విఐపిలకు అధికారులు,పాలకులు, సిబ్బంది ఇచ్చే ప్రాధాన్యత సామాన్య భక్తులకు ఇవ్వటం లేదనే విమర్శలు చోటు చేసుకున్నాయి.దాంతో ఎంతో భక్తి భావంతో వచ్చే వారు నిరాశతో తిరుగుపయనమౌతున్నారు.ఇక్కడ పలుకుబడికే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇటీవల జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో విఐపిలకు ప్రత్యేకంగా దర్శనం టైమింగ్స్ కేటాయించాలని తీర్మానించారు. తీర్మానాలు, ఉన్నతాధికారుల ఆదేశాలు ఇక్కడ దిగదుడుపుగా మారింది. దాంతో పలుకుబడి, దళారులకు ఉన్నంత ప్రాధాన్యం సామాన్య భక్తులకు, ఆలయానికి విరాళాలు అందించే భక్తులకు లభించటం లేదు.

**వారాంతపు రద్దీ:వేల సంఖ్యలో పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయం వారాంతపు రద్దీ చోటు చేసుకుంటుంది. ఆదివారం అధికారికంగా అందించిన సమాచారం మేరకు సాయంత్రానికి 26వేల మంది భక్తులుస్వామి అమ్మవార్లను దర్శిం చుకున్నారు.దీంతో ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో మార్మోగింది.ఉదయం నుంచి సన్నిధివీధిలోని మూడువ,నాల్గవ గెట్ వద్ద తీవ్ర రద్దీ ఏర్పడింది.రాహుకేతుదోష నివారణ పూజలకు సంబందించి భక్తులు తీవ్ర నిరీక్షణ చేయాల్సి వచ్చింది. గత రెండు వారాలుగా ఆలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు చేయించుకునే మండపాల్లో తట్టలకు స్వస్తి చెప్పారు.ఎవరైనా భక్తుల నుంచి నగదు తీసుకుంటే సిసి కెమెరాల సాక్షిగా సస్పెన్షన్ అవుతున్నారు మరో వైపు ఆలయంలో అంతరాలయ దర్శనాలను అనుమతించవద్దని కమిషనర్ కార్యాలయం నుంచి ఆదేశాలందాయి. అడ్డదారి దర్శనాలకు బ్రేక్ వేయాలని ఆదేశాలందాయి.అయితే దళారులు అడ్డదారుల్లో తీసుకెళ్ళే వారికి ఇబ్బందికరంగా మారింది. అయితే ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,మరో వైపుఇవికెసాగర్‌బాబులు పర్యవేక్షిస్తున్నారు.

**తగ్గని జనం :** రూ.200దర్శన టిక్కెట్లు 2450 రూ.50ల టిక్కెట్లు 983 విక్రయించినట్లు సమాచారం గతంలో ఈ ఆదాయం కూడా దళారుల జేబుల్లో పోయేది. చైర్మెన్ అంజూరు తారక శ్రీవాసులు దీనిని కట్టడి చేసారు. విఐపిల పేరుతో దళారుల దోపిడికి చెక్ పెట్టారు. దాంతో దళారులు కూడా టిక్కెట్లు కొనుగోలుచేసి వెళ్ళటం వల్ల ఆలయ ఆదాయం పెరుగుతుంది.ఉదయం నుంచి ఆయన కంచుగడప వద్ద తిష్టవేసి పర్యవేక్షించారు.

**గణనీయంగా రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీ శ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు గణనీయంగా ఉంది.శనివారం మధ్యాహ్నం వరకు అందిన సమాచారం మేరకు రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 2990 మంది. రూ 750ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న భక్తులు 1221, రూ.1500ల టిక్కెట్లుతో 278మంది., రూ.2500ల టిక్కెట్లు 331, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసి వారు 78 మంది పూజలు జరిపించుకున్నట్లు ఆలయాధి కారులు జారి చేసిన సమాచారం మేరకు తెలిసింది. ఇక అభిషేకాలు కూడా గణనీయంగా జరిగాయి.



అభిషేకాలు 90 మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం 26. రికార్డు స్థాయిలో నిర్వహించారు. ఆలయంలో నిర్వహిం చే రాహుకేతు దోష నివారణ పూజలు సుమారు 5వేలు జరిగాయి. ఓ వైపు పూజలు జరుపుకునే భక్తులు మరో వైపు సామాన్య భక్తులు, ఇంకొక వైపు విఐపిల తాకిటితో కిటకిటలాడింది.

**శివయ్య సేవలో అతిథి :** ఆదివారం తమిళ నాడు చీఫ్ సెక్రటరీ రాజేష్ లక్ష్మి, కర్నాటక హైకోర్టు జస్టిస్ కె.నటరాజన్‌లు కుటుంబసభ్యులతో దర్శనానికి వచ్చారు.వారికి ఆలయ మర్యాదలతో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం చెప్పారు.ఆలయంలో పూజలు జరుపుకున్న వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేక ఆశీర్వచనాలు ఏర్పాటు చేసారు. వారికి శేష వస్త్రాలనుస్వామి అమ్మవార్ల చిత్రపటాలను చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అందించారు.

26-6Pg4 :Layout 1 6/26/23 12:13 AM Page 1



వార్త

మరణం కన్నా,
మరణించబోతున్నామన్న భావన
భయంకరమైనది.

-హెన్రీ ఫీల్డింగ్

# తప్పిన ముప్పు!

ఉక్రెయిన్‌పై ఏడాదిన్నరగా దండయాత్ర కొనసాగిస్తున్న రష్యా అధ్యక్షుడికి ఇపుడు స్వదేశంలోనే తిరుగుబాటు ఎదురయింది.

ఇంతకాలం తనకు విధేయుడుగా ఉంటూ వచ్చిన ప్రైవేటు సైన్యం అధిపతే ఇపుడు కొరకరాని కొయ్యగా మారాడు. హఠాత్తుగా రష్యా మిలిటరీపై తిరుగుబాటు ప్రకటించిన ప్రైవేటు సైన్యం వాగ్నార్ రష్యా మిలిటరీ కేంద్ర స్థావరాలున్న రోస్తోవ్ నగరంలోకి ప్రవేశించడంతోపాటు మొత్తం మిలిటరీ స్థావరాలు తమ అదుపులో ఉన్నాయని ప్రకటించారు. వెంటనే రక్షణమంత్రి సెర్గెయిషోయిగు, మిలిటరీ చీఫ్ వలేరి గెరాసి మోవ్‌లు వెంటనే తమ వద్దకు రావాలని లేనిపక్షంలో తాము మాస్కో నగరాన్ని కూడా స్వాధీనంచేసుకుంటా మన్న హెచ్చరికలు జారీచేసాడు. పుతిన్ చెఫ్‌గా పేరు పొందిన ఒకనాటి రష్యా అధ్యక్షుడి విధేయుడు ఇపుడు రష్యాకు కొరకరాని కొయ్యగా మారిపోయాడు. ఉక్రెయిన్ పై దండయాత్రల కాలంనుంచి కూడా రష్యా రక్షణ శాఖకు, వాగ్నార్ చీఫ్‌కు వైషమ్యాలు పెరిగిపోయాయి. తమకు సరిపడా ఆయుధాలు అందించడంలేదని, నిధులు ఆహారం, సామగ్రి అందకపోవడంతో తాము తమ దళా లను ఉపసంహరించుకుంటామని ప్రకటించారు కూడా. అవే అంతరాలు ఇప్పటికీ కొనసాగుతూ చివరకు వాగ్నార్ చీఫ్ ప్రిగోజిన్ ఆకస్మిక తిరుగుబాటుకు దారితీసింది. దాదాపు 24 గంటలకుపైగా సాగిన ఈ తిరుగుబాటు ప్రక్రియ బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో మధ్యవర్తిత్వంతో ముగిసింది. ఇరువైపులా చర్చలుజరిపి రష్యాలో పొంచి ఉన్న అంతర్యుద్ధం ముప్పును తొల గించారు. అయితే ఈ తిరుగుబాటు ఎందుకు జరిగింది. అత్యంత విధేయుడైన ప్రిగోజిన్ ఎందుకిలా చేసారు? నాటో కూటమి ప్రలోభాలు ఉన్నాయా? అమెరికా నిఘా వేగులు వాగ్నార్ చీఫ్‌ను తమవైపు తిప్పుకుని తిరుగు బాటుకు రెచ్చగొట్టారా అన్నది ఇపుడు పుతిన్‌ను వేధి స్తున్న ప్రశ్నలు. చర్చల్లో భాగంగా వాగ్నార్ చీఫ్, ఇతర సేనలపై పెట్టిన కేసులన్నింటినీ ఉపసంహరించుకోవడంతోపాటు, రష్యావైపు కదిలిరాని సేనలకు అమెరికా రక్షణ కాంట్రాక్టుల్లో పాలుపంచుకునేందుకు అవకాశం కల్పిస్తారన్న ప్రతిపాదనలతో వాగ్నార్‌చీఫ్ కొంత మెత్తబడ్డారు. తమ సాయుధ తిరుగుబాటును ఉపసంహరించుకుంటు న్నట్లు ప్రకటించి మాస్కోవైపు వెళుతున్న తమ సేనల న్నింటినీ మళ్లీ ఉక్రెయిన్‌వైపు నడిపిస్తు న్నట్లు స్పష్టం చేయడంతో ప్రస్తుతానికి రష్యాకు ఎదురయిన ముప్పు తొలగినట్లే ఉంది. ఆపత్సమయంలో పుతిన్ ఆప్త మిత్రుడి జోక్యం ఫలించడంతో రష్యాప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. వాస్తవానికి ఈనెల మధ్యస్తం నుంచే వాగ్నార్ తిరుగుబా టుకు ప్రణాళికలు వేసినట్లు తెలుస్తోంది. ఈ సమాచారం అమెరికా సిఐఎ ముందే పసిగట్టి పెంటగాన్‌కు నివేదికలు కూడా అందించింది. అణ్వాయుధ నిల్వలు దండిగా ఉన్న రష్యాకు ఈ తిరుగుబాటు మరింత ముప్పు తెస్తుందని సిఐఎ నివేదించింది. అటు రష్యా అధ్యక్షుడు, ఇటు వాగ్నార్ చీఫ్ ఇపుడు ఎక్కడ ఉన్నారన్న సమాచారం కూడా ఎవ్వరికీ తెలియడంలేదు. స్వాధీనం చేసుకున్న రోస్తోవ్, ఓరెనెజ్ నగరాలను వీడి వెళ్లినా ఈ బెలారస్ ప్రతిపాదనలపై రష్యా అధ్యక్షుడిపరంగా ఎలాంటిప్రకటన రాలేదు. బెలారస్ అధ్యక్షభవనం నుంచి వెలువడిన ప్రకటనను చూస్తే రష్యాలో రక్తపాతం నివారించేందుకు రష్యా సార్వభౌమత్వం పరిరక్షణకు ప్రిగోజిన్ కట్టుబడి ఉన్నా రని, అందువల్లనే తిరుగుబాటు ప్రక్రియ విరమించేందుకు అంగీకరించారని ఆ ప్రకటన సారాంశం. అయితే అధికా రికంగా రష్యావైపునుంచి రావాల్సి న ఈ ప్రకటన అటుగా రాకపోవడంతో ఇపుడు మళ్లీ మరోముప్పు ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు మద్దతుగా నిలిచిన వాగ్నార్‌లో ఎక్కువ మంది జైళ్లలో ఉన్న ఖైదీలే. యుద్ధతంత్రంలో నైపుణ్యం ఉన్న రష్యా రక్షణరంగ మాజీలు కూడా వాగ్నార్‌లో చేరారు. లొంగిపోవాలని, దేశద్రోహులను క్షమించ బోమని, కఠినాతి కఠినంగా శిక్షిస్తామని పుతిన్ టివిలో ప్రసంగిస్తూ హెచ్చరికలు జారీచేసినా తాము లొంగిపోయే పరిస్థితి రాదని, రష్యాకు కొత్త అధ్యక్షుడు వస్తారని చెపుతూ తమ దాడులు మాస్కోవైపు ఉంటాయని స్పష్టంచేసిన వాగ్నార్‌చీఫ్ హెచ్చరికలు ఇపుడు పుతిన్‌కు అంతర్గత సంక్షోభాన్ని తెచ్చిపెట్టాయి. ఉక్రెయిన్ నగరాలపై బాంబులు కురిపించిన రష్యా ఇపుడు సొంత నగరాలపైనా దాడులుచేయాల్సి న పరిస్థితులు ఏర్పడ్డాయి. వాగ్నార్‌సేనలను కట్టడిచేసేందుకు వొరొనెజ్‌లోని ఆయిల్ రిఫైనరీ, డిపోపై బాంబు దాడులుచేయాల్సి వచ్చింది. ఉక్రెయిన్ సరిహద్దు నగరాలనుంచి రష్యావైపు దూసు కువచ్చిన వాగ్నార్‌సేనలు ఏకంగా రాజధాని మాస్కోవైపే ఫోకస్ పెంచాయి. ఇది సైనిక తిరుగుబాటు కాదని, న్యాయంకోసం చేస్తున్న మార్చ్ అని పేర్కొంటూ ప్రిగోజిన్ పుతిన్‌పై తన లక్ష్యాలను సాధించే దిశగా దూసుకు వచ్చాడు. ఇక రష్యాను కట్టడిచేయడానికి విధేయులనే ప్రయోగించాలన్న వ్యూహం ఎవరిది? అగ్రరాజ్యాలు, అభి వృద్ధి చెందిన దేశాల హస్తం ఉందా? నాటో పరోక్ష మద్దతు ఉందా? అన్నదే ఇపుడు తేలాల్సి ఉంది. రెండు దశాబ్దాలనుంచి పుతిన్‌కు వీరవిధేయుడిగా ఉన్న వాగ్నార్ చీఫ్ ఇపుడు హఠాత్తుగా రష్యా అధ్యక్షుడిపైనే తిరుగు బాటు ప్రకటించారంటే పుతిన్‌పై నెలకొన్న అసమ్మతి ప్రభావమా లేక ఉక్రెయిన్‌లో తమ సేనలపై రష్యా మిలి టరీ ప్రయోగించిన క్షిపణిదాడులకు ప్రతీకారమా అన్నది తేలాల్సి ఉంది. అమెరికా ఆంక్షలు కూడా ఉన్న ప్రిగోజిన్ కు ఇవేమీ అసలుపట్టవు. అమెరికా ఎన్నికల్లో ట్రంప్‌కు అనుకూలంగా ప్రచారంచేయించింది కూడా ప్రిగోజిన్ అన్న ప్రచారం ఉంది. అమెరికా ఉక్రెయిన్ పై రష్యా ప్రకటించిన యుద్ధంలో పాల్గొన్న వాగ్నార్‌సేనలకు యుద్ధసామగ్రి ఇవ్వకపోవడం వల్లనే తమ సైనికులు చనిపోతున్నారని ధ్వజమెత్తారు. రష్యా రక్షణశాఖ తమ సైన్యం పైనే క్షిపణి దాడులుచేస్తోందని ప్రతీకారం తప్పదని చేసిన హెచ్చరికలే ఇపుడు తిరుగుబాటు రూపంలో కార్యరూపంలోకి వచ్చాయి. ఇదే ఇపుడు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు తన వీరవిధేయుడినుంచే ముప్పు తెచ్చిపెట్టింది. ఎట్టకేలకు బెలారస్ జోక్యంతో రష్యా ఇపుడు అతిపెద్ద సాయుధ తిరుగుబాటు ముప్పును అధిగమించినట్లయింది.

పావురం కోసం డేగ పొంచివున్నట్లు మృత్యువు మనకోసం పొంచి ఉంది. కనుక ఇప్పుడు, ఈ క్షణంలో చేయవలసిన మంచిపని చెయ్యి. వాయిదా వేయకు.



కబీర్

కోకిలమ్మ చేసుకున్న పుణ్యమేమి, కాకి చేసుకున్న ఖర్మమేమి? మధురభాష వల్లనే మర్యాద వస్తుంది.



కరుణశ్రీ

## ప్రజావాక్కు



### ప్రబలుతున్న వ్యాధులు!

రాష్ట్రవ్యాప్తంగా అతిసార, జ్వరం, జలుబు, దగ్గు, ఊపిరితిత్తుల వ్యాధులతో ప్రజలు ఆస్పత్రులకు పోటెత్తుతున్నారు. పారిశుధ్యలోపంతో పరిస్థితి రోజురోజుకి తీవ్రమవుతోంది. డ్రైన్లు, మురికినీటి కాలువలు వ్యర్థాలతో పూర్తిగా నిండిపోయాయి. వర్షాలు పడుతుండటంతో ఎక్కడినీరు అక్కడేనిలిచి దుర్గంధం వెదజల్లుతున్నాయి. మరోవైపు నాసిరకం మద్యం సేవించి దినసరికూలీలు, రెక్కాడితేకానీ డొక్కాడని అభాగ్యులు కాలేయ జబ్బులతో ఆస్పత్రుల పాలవుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో తగినంతమంది వైద్యులు, మందులు లేక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వంయుద్ధప్రాతిపదికన ఆస్పత్రుల్లో లోపాలను గుర్తించి పేద ప్రజలకు అవసరమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సంపూర్ణ సంక్షేమ దీక్ష- జగనన్న సురక్ష

నేడు ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించిన రాష్ట్రవ్యాప్త కార్యక్రమం జగనన్నసురక్ష రూపుదాల్చిన ఒకఉత్తమమైన ఆలోచన. ప్రజలకు సంక్షేమం అందించడంలో నెలకొల్పిన కొత్త ఒరవడి. సంక్షేమఫలాలు అర్హులందరికీ అందేలా చూడడం గొప్ప ప్రయత్నం. అనర్హులకు పథకాలు అందినా పర్వాలేదు. కానీ ఒక్కఅర్హుడికి కూడా ఏపథకమూ దూరం కారాదన్నది మానవీయ ఆలోచన. అనర్హులకు పథకాలు చేరితే డబ్బు నష్టమే కానీ అర్హుడికి పథకందూరమైతే ఆ పథకానికిఅర్థం లేకుండాపోతుంది. సాధారణంగా ఏపథకాలైనా ఒక డెబ్భైశాతం విజయవంతం అయితే పూర్తి విజయంగా లెక్కలు వేస్తారు. మిగతా ముప్పైశాతం వైఫల్యాన్ని కప్పి పుచ్చేస్తారు. దానివల్ల పేరుగొప్ప పథకాలు కూడా వాస్తవానికి పూర్తిగా న్యాయం చేయకుండాపోతాయి. జగన్ ఈ విషయంలో లబ్ధిదారులవైపు నుంచి ఆలోచించబట్టే ఇంత మంచి కార్యక్రమం వాస్తవ రూపం దాల్చబోతోంది. జగన్ ఈ విషయంలో లబ్ధిదారులవైపునుంచి ఆలోచించబట్టేఇంత మంచి కార్యక్రమం వాస్తవ రూపం దాల్చబోతోంది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి

పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు సత్వరమే ప్రవేశపెట్టాలి. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ అత్యంత అవశ్యకత. రాష్ట్రపతిగా ఉన్నతస్థానంలో ద్రౌపది ముర్ము ఉంది. కేంద్రప్రభుత్వం ఈ బిల్లును ఉభయ సభల్లో ప్రవేశపెట్టి రాష్ట్రపతితో ఆమోదముద్ర వేయించడం మంచిది. అన్ని రాజకీయ పార్టీలు దీనికి సహకరించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### కౌన్సెలింగ్ తేదీ ప్రకటించాలి

ఈఏపిసెట్ ఫలితాలు జూన్14న విడుదలైనప్పటికీ కౌన్సెలింగ్ తేదీపై స్పష్టత రాకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు. కౌన్సెలింగ్‌లో మంచి కళాశాల రాదేమో అనే ఉద్దేశంతో కొంతమంది ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు తీసుకున్నారు. అక్కడ జులైనెలలో తరగతులు ప్రారంభం కానున్నాయి. తరగతులు ప్రారంభం అయ్యేలోపు కౌన్సెలింగ్ ప్రక్రియ ముగిస్తే బాగుంటుంది. గత యేడాదికంటే 28 రోజులు ముందే ఫలితాలు వచ్చాయి. కొవిడ్ మూలంగా గత మూడేళ్లుగా విద్యాసంవత్సరం ఆలస్యంగా నడుస్తోంది. ఈ సారైనా సకాలంలో పూర్తి చేయాలని అఖిల భారత సాంకేతిక విద్యామండలి అన్ని రాష్ట్రాలకు సూచించింది. కానీ మన రాష్ట్ర ఎంసెట్ విషయంలో మాత్రం అధికారులు నిర్లిప్తంగా ఉండటం విద్యార్థులు, తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది.

-మణిదీప్ పద్మనాభుని, ఊటుకూరు

### సుమోటోగా స్వీకరించాలి

సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, దోపిడీలు, దౌర్జన్యాలు, అక్రమాలు, ప్రజాధనం వృధాలు, వివక్షత, సామాజిక నష్టం, హింస, మోసపూరితం, నమ్మకద్రోహం, ఆధిపత్యం వంటి అంశాలలో సంబంధిత బాధితులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా పట్టించుకోని సందర్భంలో న్యాయస్థానాలు సుమోటో కేసుగా తమ దృష్టికి వచ్చిన అంశాలు పరిగణించి బాధితులకు బాసటగా నిలవాలని పేద ప్రజలు కోరుకుంటున్నారు. కొన్నిసార్లు బాధితులు ఫిర్యాదులు చేసినా పోలీసులు పట్టించుకోకపోవడం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నది. కనుక బాధితులకు న్యాయం జరిగేలా ఫిర్యాదు అందిన వెంటనే ఆ కేసును సుమోటోగా స్వీకరించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ప్రజలు గుణపాఠం చెప్పేనా!

తండ్రులు కష్టపడి సంపాదించిన డబ్బుల కోసం, ఆస్తుల కోసం పిల్లలు ఎగబడతారు. నావంటె నావని కొట్టుకు చస్తారు. ఈ పిల్లల కన్నా తెలంగాణలో బిఆర్ఎస్, బిజెపిల తీరు చాలా కష్టంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ సంపాదించి ఇచ్చిన తెలంగాణ మాదంటే మావని ఆ రెండు పార్టీలు తన్నుకు చస్తున్నాయి. అధికారం నిలుపుకొనడం కోసం ఒకరు అధికారం పొందడం కోసం మరొకరు. అయితే బిజెపికి తెలంగాణలో అధికారం పొందే అర్హత ఏమాత్రం లేదు.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మాదకద్రవ్యాల దుర్గ్మతను అరికట్టలేమా?

**జాతీయ కార్యాచరణ ప్రణాళిక, ఎన్.ఎపిడిడిఆర్ పథకం కింద యువత, మహిళల్లో మాదక ద్రవ్యాల దుర్వినియోగ సమస్యను అరికట్టడానికి నిరంతర సమన్వయ చర్యలు తీసుకుంటుంది. మాదకద్రవ్యాల బాధితులకు చికిత్స అందించడమే కాకుండా, నివారణ కొరకు అవగాహన పెంపొందించడం, వ్యసనం నుండి బయటపడేందుకు పునరావాస కేంద్రాలు, డి అడిక్షన్ కేంద్రాలు నెలకొల్పింది. అలాగే యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో నషాముక్త్ భారత్ అభియాన్‌ని 272 జిల్లాల్లో ప్రారంభించింది. అంతేకాకుండా మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా చేస్తున్న వారిని ఉక్కుపాదంతో అణచి వేస్తుంది. ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం అత్యంత అవశ్యకం. కేవలం ప్రభుత్వాలు మాత్రమే ఈ మాదక ద్రవ్యాలు తీసుకొనే అలవాటు నుండి తప్పించలేవు. బాధ్యతగల పౌరులుగా ప్రజలందరూ సహకరించాలి.**

డి.జె.మోహనరావు

ముప్పై కోట్ల విలువైన 3.32 కిలోల బ్లాక్ కొకైన్ అహ్మదాబాద్ విమానాశ్రయంలో స్వాధీనం, మేఘాలయలో 15 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత, కొకైన్‌తో సినీ నిర్మాత అరెస్ట్, హిందూ మహాసముద్రంలో 25వేల కోట్ల విలువైన భారీ డ్రగ్స్ స్వాధీనం, ఇటువంటి వార్తలు ఈమధ్యన తరుచుగా వింటున్నాం. అంటే వీటి విలువ ఎంత ఉంటుందో ఇట్టే ఊహించుకోవచ్చు. ఇవ్వన్నీ అక్రమ మార్గాలలో తరలిస్తున్న మాదకద్రవ్యాలే. గంజాయి, నల్లమందు, కొకైన్, మార్ఫిన్, హెరాయిన్, ఎల్ఎస్‌డి (లైసెర్జిక్ యాసిడ్ డైఈథాలమైడ్), బ్రౌన్‌షుగర్, ఎండిఎంఎ (మిథైల్ ఎనడయాక్సీ-మెథాంఫెటామైన్) వంటి వాటిని మాదకద్రవ్యాలు అంటారు. ఇవి సేవించడం వలన ఆరోగ్యపరంగా ఎన్నో అనర్థాలు, ఉండడం వలన ప్రపంచవ్యాప్తంగా నిషేధించారు. వీటిలో కొన్నింటిని వాసన చూడడం ద్వారా, మాత్రల రూపంలో కొన్ని, ఇంజెక్షన్ మార్గంలో మరికొన్ని తీసుకుంటారు. ఎక్కువ శాతం సంపన్నవర్గాల యువత వీటిని తీసుకుంటారు. ఎందుకంటే ఇవి అత్యంత ఖరీదైనవి. పేర్లు ఏవైనా ఇవన్నీ మెదడుపైన, కేంద్రనాడీ వ్యవస్థపైన ఉద్దీపన కలిగించి తక్షణ ప్రభావం చూపించి కొద్దిసేపు మత్తులో తెలియాడిస్తాయి. ఈ మత్తులో వీరు ఏమి చేస్తారోవారికే తెలియదు. ఇవి సేవించి వాహనాలు నడిపితే ప్రమాదానికి గురవుతారు. వారితోపాటుగా ఎదురుగా వస్తున్న వాహనాలకు కానీ లేదా పాదచారులకు కూడా ప్రమాదం కలిగించవచ్చు. మత్తులో అత్యాచారాలు చేయడానికి కూడా వెనుకాడరు. మొదట్లో సరదాగా తీసుకున్నవారు కొంత మందైతే కుటుంబ సంబంధ సమస్యలు, ఆర్థిక సమస్యలు, ఒంటరితనం వల్ల తీసుకుంటారు. కొంత మంది జన్యుపరమైన సమస్యల వలనకూడా వీటికి అలవాటుపడతారు. కొన్ని రోజుల తరువాత ఇవి లేకపోతే జీవించలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఆత్మహత్యలు చేసుకొంటారు. ఇంకో కోణంలో విశ్లేషిస్తే ఇవి చాలా ఖరీదు. కొనడానికి తగినంత సొమ్ము లేకపోవడం వలన ఇంట్లో దొంగతనానికి పాల్పడతారు. లేదా ఇతర అరాచక పనులు చేసే వీలుంది. రౌడీలుగా, గూండాలుగా మారే అవకాశం ఉంది. ఈ మత్తుపదార్థాలు తీసుకునేవారిలో విపరీతమైన ఆరోగ్య సమస్యలు ఉంటాయి. ఊపిరితిత్తులు, కాలేయం, గుండె, మెదడు, పనితీరులో మార్పువస్తుంది. జ్ఞాపకశక్తి కోల్పోతాడు. చేసే పని మీద ఏకాగ్రత కోల్పోయే ప్రమాదం ఉంది. ఐక్యరాజ్యసమితి విభాగం ఈ మధ్యన వరల్డ్ డ్రగ్‌రిపోర్ట్ (ప్రపంచ మాదకద్రవ్యాల నివేదిక) 2022ని విడుదల చేసింది. దీనిలో నివేదించిన వివరాల ప్రకారం పెద్దల కంటే యువకులే ఎక్కువ వాడుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వీటిని వినియోగించే యువకుల సంఖ్య పెరుగుతూ వస్తుంది. స్త్రీల కంటే పురుషులే ఎక్కువ తీసుకుంటున్నా కొన్ని రకాల మాదకద్రవ్యాల వినియోగంలో స్త్రీల సంఖ్య ఎక్కువగా ఉండడం గమనార్హం. ఓపియాయిడ్స్, కొకైన్, గంజాయి



తీసుకుంటున్న వారిలో పురుషుల వాటా వరుసగా 85 శాతం, 73 శాతం, 70శాతం ఉండగా మిగిలిన వాటా స్త్రీలు తీసుకుంటున్నారు. 2020లో ప్రపంచవ్యాప్తంగా 15-64 ఏళ్ల వయస్సుగల 284 మిలియన్ల మంది డ్రగ్స్‌ను ఉపయోగించారు. ఇది గత దశాబ్దంలో 26శాతం పెరిగింది. యువత ఎక్కువగా డ్రగ్స్ వాడుతున్నారు. చాలా దేశాల్లో మునుపటి తరాలతో పోలిస్తే వినియోగ స్థాయి ఎక్కువగా ఉంది. అంతర్జాతీయ గణాంకాలు సాధారణంగా నాలుగు రకాల అక్రమ మాదకద్రవ్యాల సమూహాలపై దృష్టిపెడతాయి. 2020 సంవత్సరం మొత్తం జనాభాలో నాలుగు శాతం (209 మిలియన్లు) మంది గంజాయిని, 1.2శాతం (61 మిలియన్లు) ఓపియాయిడ్లను, 0.4 శాతం (21.5 మిలియన్లు) కొకైన్‌ని, 0.7 శాతం (34 మిలియన్లు) ఎ.టి.యస్ డ్రగ్‌ని తీసుకున్నట్లు ఈ నివేదికలో పేర్కొన్నారు. ఈ నివేదికలో మనదేశంలో ఎంత మంది వీటికి లోనవుతున్నారో పొందుపరచకపోయినప్పటికీ 2020 సంవత్సరంలో 5.2టన్నుల ఓపియం, 0.7 టన్నుల మార్ఫిన్‌ని మన దేశానికి అక్రమంగా తరలిస్తున్నవారి నుండి అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. ఇంకా 3.8 టన్నుల హెరాయిన్‌ని సీజ్ చేసినట్లు పేర్కొంది. భారతదేశం మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా తీవ్రమైన సవాలును ఎదుర్కొంటోంది. ఇది మిలియన్ల మంది ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు, భద్రతను ప్రభావితం చేస్తుంది. దీనికి కారణం భారతదేశం రెండు ప్రధాన మాదకద్రవ్యాలను ఉత్పత్తి చేసే ప్రాంతాలైన గోల్డెన్ క్రెసెంట్ (ఇరాన్-అఫ్ఘానిస్థాన్-పాకిస్థాన్) గోల్డెన్ ట్రయాంగిల్ (థాయ్‌లాండ్-లావోస్, మయన్మార్) మధ్యఉంది. అయితే నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ప్రకారం గత మూడు సంవత్సరాలలో నల్లమందు, గంజాయి సాగు విస్తీర్ణంలో 89వేల ఫుట్‌బాల్ మైదానాల పరిమాణంలో నాశనం చేయబడింది. ఇవి అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, మణిపూర్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ, కాశ్మీర్, గుజరాత్, మహారాష్ట్ర, ఒడిశా, త్రిపురలో ఉన్నాయి. కోటి రూపాయలకుపైగా విలువైన 6.7లక్షల కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎన్‌సిబి తెలిపింది. గడిచిన మూడేళ్లలో స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌లో 3000కోట్ల హెరాయిన్, ఓపియం, గంజాయి, కొకైన్, మెథాంపిటమైన్, ఎండిఎంఎ, కెటామైన్ మొదలైనవి ఉన్నాయి. ఈ మధ్య ఢిల్లీలో జరిగిన మాదకద్రవ్యాల వ్యాప్తి నిరోధానికి రాష్ట్ర, కేంద్రపాలిత స్థాయిలో టాస్క్‌ఫోర్స్ అధిపతుల మొదటి సమావేశంలో అమిత్‌షా గారు 2047 సంవత్సరంనాటికి మాదకద్రవ్యరహిత దేశంగా భారత్ ఉండబోతుందని తెలిపారు. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ యువత, మహిళలో మాదకద్రవ్యాలు దుర్వినియోగాన్ని నిరోధించడానికి ప్రయత్నాలు కొనసాగిస్తుంది. అందులో భాగంగా జాతీయ కార్యాచరణ ప్రణాళిక, ఎన్.ఎపిడిడిఆర్ పథకం కింద యువత, మహిళల్లో మాదక ద్రవ్యాల దుర్వినియోగ సమస్యను అరికట్టడానికి నిరంతర సమన్వయ చర్యలు తీసుకుంటుంది. మాదకద్రవ్యాల బాధితులకు చికిత్స అందించడమే కాకుండా, నివారణ కొరకు అవగాహన పెంపొందించడం, వ్యసనం నుండి బయటపడేందుకు పునరావాస కేంద్రాలు, డి అడిక్షన్ కేంద్రాలు నెలకొల్పింది. అలాగే యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో నషాముక్త్ భారత్ అభియాన్‌ని 272 జిల్లాల్లో ప్రారంభించింది. అంతేకాకుండా మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా చేస్తున్న వారిని ఉక్కుపాదంతో అణచి వేస్తుంది. ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం అత్యంత అవశ్యకం. కేవలం ప్రభుత్వాలు మాత్రమే ఈ మాదక ద్రవ్యాలు తీసుకొనే అలవాటు నుండి తప్పించలేవు. బాధ్యతగల పౌరులుగా ప్రజలందరూ సహకరించాలి. ●

# రాజకీయ క్షేత్రాన్ని ప్రక్షాళన చేయాలి

డాక్టర్ వేదాంతం హరికుమార్

గత దశాబ్దికాలంగా దేశవ్యాప్తంగా రాజకీయ పరిస్థితులను గమనించినప్పుడు ముఖ్యంగా ఎన్నికల సందర్భంలో అవినీతి అక్రమాలు చోటు చేసుకోవడాన్ని గమనించవచ్చు. 1990 దశకంలో ఎన్నికల ప్రధానాధికారిగా టిఎన్ శేషన్ పనిచేసిన కాలంలో ఉన్న చట్టాలు అధికారాలతోనే ఎన్నికల నిర్వహణకు జవసత్వాలను నింపి రాజకీయ పార్టీలకు సవాలు విసిరినటువంటి చరిత్ర భారతదేశంలో ఉంది. చదివే విద్యార్థి ప్రతిభను బట్టి ఏ పాఠశాలలో చదివినా మంచి మార్కులు వచ్చినట్లు, ప్రతిభావంతుడైన ఉపాధ్యాయుడు కుగ్రామంలో పని చేసినా తన సేవలు విద్యారంగానికి దోహదపడినట్లు, అధికారంలో కొనసాగిన ఒక అధికారి సమర్థవంతుడైతే విధి నిర్వహణతో పాటు అదనపు సేవలను ప్రజలకు అందించినట్లు ఎన్నికల నిర్వహణ అధికారి సమర్థుడు నిబద్ధత కలవాడు, రాజకీయ పార్టీలకు లొంగనివాడు అవసరమైతే పదవిని తృణప్రాయంగా వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నప్పుడు మాత్రమే ఎన్నికల క్షేత్రంలో సంస్కరణలు సాధ్యమవుతాయి. రాజకీయ రంగంలో అవినీతినిఅంతం చేయడానికి ఆస్కారం ఉంటుంది. కానీ దానికి భిన్నంగా గత పది సంవత్సరాలుగా భారతదేశ వ్యాప్తంగా మారిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలో ఎన్నికలంటే డబ్బు, ఎన్నికలంటే మద్యం, ఎన్నికలంటే కులసమీకరణాలు, ఎన్నికలంటే ఓటర్లకు తాయిలాలు, ప్రలోభాలు వాగ్దానాలు, నగదు బదలీలు, మద్యం పంపిణీలు అనే దుస్సంప్రదాయం బలపడడానికి కారణం నేటి పాలకుల తప్పిదమే అని చెప్పకతప్పదు. రాజకీయ అధికారాన్ని శాశ్వతం చేసుకునే క్రమంలో రాజ్యాంగబద్ధ సంస్థలను బలహీనపరచడం ఎప్పుడైతే ప్రారంభమైందో అప్పటి నుంచి ఆస్థానంలో ఉన్న అధికారులు కూడా ప్రభుత్వాలకు తలవంచే వాళ్లు, లొంగిపోయే వాళ్లు కావడం చివరికి ప్రజలను లంచాలు తీసుకునే అవినీతిపరులుగా ముద్రించడానికి కారణమైనది. తమ గెలుపు కోసం పోటీ ప్రపంచంలో ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి, ప్రత్యామ్నాయం లేని పరిస్థితిలో తమ మేనిఫెస్టోలో పని విధానంలో ప్రతిభను చూపకుండా కేవలండబ్బుతో ఓట్లను కొనుగోలు చేయాలనే అత్యాశ నేడు ప్రజలను బిచ్చగాళ్లు, బానిసలుగా మార్చిన విషయం గమనించాల్సి న అవసరం అందరిపైన ఉన్నది. ఓటు హక్కు విషయంలో మాత్రమే అందరికీ సమానం అని ఆర్థిక అంతరాలు అసమానతలు వివక్షత విషయంలో భిన్నత్వం కొనసాగడాన్ని సహించని అంబేద్కర్ అవినీతి, అక్రమాలు, పేదరికం, నిరుద్యోగం, అసమానతలను అదుపు చేయడానికి సామాన్య ప్రజలకు ఓటుహక్కును ఆయుధంగా ఇవ్వడంతోపాటు కొన్ని జాగ్రత్తలు కూడా తెలియచేయడం జరిగింది. ఓటు హక్కు ద్వారా పోరాడి రాజకీయ పార్టీలను ఓడించి నచ్చిన ప్రభుత్వాన్ని తెచ్చుకోవడం ద్వారా శాసనకర్తలుగా, యజమానులుగా ప్రభువులుగా మిగిలిపోవాలి. కానీ ఇచ్చిన ఓటును అమ్ముకొని శాశ్వతంగా బంధీలుగా మారి యాచకులు బానిసలుగా మిగిలిపోతే దేశంలో నెలకొన్న అవినీతి కారకులు మీరే అవుతారు అని ప్రజలను హెచ్చరించడం నేటి సమకాలీన పరిస్థితులకు దర్పణం పడుతున్నది. తమ ఓటు హక్కు ద్వారా నచ్చిన పాలకులను ఎన్నుకున్నప్పుడు వారు నిబద్ధతగా, కాపలాదారులుగా, సేవకులుగా మిగిలిపోతారని అది చరిత్రలో నిలిచిపోవలసిన అవసరం అని మనం పై హెచ్చరిక ద్వారా గుర్తించవలసిన అవసరం ఉన్నది. ప్రజాధనాన్ని రోజురోజుకు కర్పూరంలా కరిగిస్తూ అప్పులను పెంచుతూ తలసరి అప్పును పెంచి కట్టబెడుతున్న పాలకుల తీరును ఏనాడైనా విచారించడం జరిగిందా? ఏ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పును ఆ ప్రభుత్వమే తీర్చాలనే వాదన ఇటీవలబలంగా వస్తున్నది. ఆ డిమాండ్‌ను అమలు చేసి తీరాల్సి న బాధ్యత అప్పుచేసిన వాళ్లపైన ఉన్నది అని గ్రహిస్తే మంచిది. అక్రమంగా సంపాదించిన డబ్బును రాజకీయ పార్టీలు ఓట్ల సందర్భంలో ఓటర్లకు ఇచ్చి బలవంతం చేసి నీతిపరులమని చెప్పుకునే విషయం అందరికి తెలుసుకదా! పాలకులపైన ప్రజల నిఘా నిరంతరం అవసరం. ●

# సంక్షేమానికి స్వర్ణ యుగమేనా?

డాక్టర్ తిరునహరి శేషు

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకుని పదో వసంతంలోకి అడుగుపెడుతున్న వేళ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం 21రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తుంది. ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రం సంపన్న రాష్ట్రంగా ఎదిగిందని ఇక్కడ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవని తెలంగాణ రాష్ట్రం సంక్షేమానికి స్వర్ణయుగమని తెలంగాణ ఆచరిస్తుంది. దేశం అనుసరిస్తుందని పదే పదే చెబుతున్న ప్రభుత్వ పెద్దల మాటలలో నిజం ఎంత వాస్తవంగా తెలంగాణ రాష్ట్రం అంత అద్భుతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందా? పక్క రాష్ట్రాల ప్రజలు కూడా తెలంగాణ రాష్ట్రంలోకి రావాలనుకునే అంతగా అద్భుతమైన పథకాలు ఏమీ ఉన్నాయనే సందేహం కలగక మానదు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ సామాజిక భద్రతాపథకాలు ప్రారంభం ఘనంగానే ఉన్నాయి. కానీ ఆయాపథకాల అమలులో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనపడుతూనే ఉన్నది. 2023-24 బడ్జెట్‌లో సంక్షేమానికి 35వేల కోట్లరూపాయలు కేటాయిస్తే ఇదే ఆర్థిక సంవత్సరంలో మద్యం అమ్మకాల ద్వారా 40వేల కోట్ల రూపాయలు ఆర్జించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అంటే ప్రభుత్వ ఉద్దేశ్యాలను అర్థం చేసుకోవచ్చు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో నిధులు నీళ్ల నియామకాల విషయంలో తెలంగాణకు జరిగిన అన్యాయం ఉద్యమానికి తోవ చూపింది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత రాష్ట్రంలోని పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ ప్రధానమైన అవసరాలుగా మారిపోయాయి. ఉద్యమకాలంలో ఉద్యమనాయకులు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత పేదల ఆత్మగౌరవం నిలబెట్టే విధంగా వారికి ప్రభుత్వమే పూర్తి ఖర్చులతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించి ఇస్తామనే హామీ ఇచ్చింది. పేదలు వాళ్ల తిండి వాళ్ల తింటున్నారు. వాళ్ల గుడ్డ వాళ్ల కట్టుకుంటున్నారు. కానీ ఒక్క గూడు విషయంలోనే ప్రభుత్వం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత 28లక్షలమంది ఇళ్లు లేని పేదలు తమకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కావాలని ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకుంటే ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లు కేవలం 2,72,763 మాత్రమే వీటిలో ప్రభుత్వ లెక్కల ప్రకారంగా పూర్తి చేసినవి 1,28,920 ఇళ్లు మాత్రమే ఈ పూర్తయిన ఇళ్లు కూడా పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అందచేయలేదు. సిద్ధిపేట గజ్వేల్ సిరిసిల్లతోపాటు మంత్రుల నియోజకవర్గాలలో కొద్దిమంది పేదలకు డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల పథకంద్వారా లబ్ధిపొందారు. గత నాలుగు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లలో 48వేల కోట్ల రూపాయలను డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి కేటాయించారు. కానీ ఖర్చు చేయలేదనేది వాస్తవం. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వం వైఫల్యమైందనే అభిప్రాయం నుండి ప్రభుత్వ బయటపడటానికి పథకంలో మార్పులు చేస్తూ సొంత ఇంటిస్థలం ఉన్నవారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షలరూపాయలు ఇస్తామనే ఎన్నికల హామీని విస్మరిస్తూ గృహలక్ష్మి అనే కొత్త పేరుని తీసుకొస్తూ డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు మాత్రమే ఇస్తామని 2023-24 బడ్జెట్‌లో 12వేల కోట్ల రూపాయలు కేటాయిస్తూ నియోజకవర్గానికి మూడు వేల ఇళ్ల మంజూరు చేస్తామనే హామీ ఎన్నికల ఎత్తుగడగానే కనిపిస్తుంది. కానీ నిజంగా పేదవాడి సొంత ఇంటి కలను నిజం చేసే విధంగా లేదు. ఒక్కొక్క డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి 7 లక్షల 90వేల రూపాయల ఖర్చవుతుందనేది నిర్మాణరంగ నిపుణులు చెబుతున్న మాట. కానీ ఇప్పుడు ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి ప్రతి యూనిట్‌కి మూడులక్షల రూపాయలు మాత్రమే ఇస్తే పేదవాడి సొంత ఇంటి కల ఏవిధంగా సహకారం అవుతుందో ప్రభుత్వమే చెప్పాలి. ఇందుకు భిన్నంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదలకి 32లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టింది. తెలంగాణ రాష్ట్రంలో వృద్ధులతోపాటు వివిధ వర్గాలకు ఇస్తున్న ఆసరా పెన్షన్ల విషయంలో కూడా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనే విషయం స్పష్టం అవుతుంది. రాష్ట్రంలో 44లక్షల 82వేల మందికి 2016 రూపాయల పెన్షన్ ఇస్తున్నామని చెప్తున్న ప్రభుత్వం హుజురాబాద్ శాసనసభ ఉప ఎన్నికల నేపథ్యంలో కొత్త పెన్షన్ల కార్డులు ఇస్తామని చెప్పింది. కానీ గత నాలుగు సంవత్సరాలుగా కొత్తరేషన్ కార్డులు గాని కొత్త పెన్షన్లు కానీ ప్రభుత్వం మంజూరు చేయలేదు. పెన్షన్ లబ్ధిదారుల అర్హత వయసును తగ్గిస్తూ 57 సంవత్సరాలు నిండిన వారికి కూడా పెన్షన్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం పెన్షన్లకు బడ్జెట్లో నిధులు ఎందుకు పెంచలేదు. 14 లక్షల మంది కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ ప్రభుత్వం కొత్త పెన్షన్లు ఇవ్వకపోగా ఎలాంటి సమగ్ర సమాచారం లేకుండా 19 లక్షల ఆహార భద్రత కార్డులను తొలగిస్తే హైకోర్టు జోక్యం చేసుకొని కార్డులు తొలగించడానికి వీలులేదని ఆర్డర్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో అర్హత ఉన్న ప్రతివారికి 2024 జనవరి నుండి 3000 రూపాయల పెన్షన్ ఇవ్వబోతున్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం పెన్షన్ పెంచకపోగా భార్యకు పెన్షన్ ఇస్తే భర్తకు ఇవ్వరు అలాగే భర్తకి ఇస్తే భార్యకి ఇవ్వరు. ఇటీవల ముఖ్యమంత్రి వికలాంగులకు ఇచ్చే పెన్షన్‌ని వెయ్యి రూపాయలు పెంచారు కానీ వృద్ధులకు ఇచ్చే పెన్షన్ 3000 రూపాయలకు ఎందుకు పెంచలేదు. పేద ప్రజల సామాజిక భద్రతకు ఇచ్చే పెన్షన్లపైన కార్డులపైన ఆంక్షలు పెడతారు కానీ రైతుబంధు పథకం ద్వారా భూస్వాములకు సాగులో లేని భూమికి కూడా లక్షల రూపాయల రైతుబంధును ఎలాంటి ఆంక్షలులేకుండా ఇస్తారు. పేదలకు ఇస్తున్న పెన్షన్ కూడా సకాలంలో అందించరు. సూర్యాపేట జిల్లాకు చెందిన ఓ పేదవాడు తన పెన్షన్ పొందడానికి మూడు కిలోమీటర్లదూరం నడిచి వెళ్లి వడదెబ్బ కొట్టి మరణించిన సంఘటన ఇటీవలనే జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 52శాతం బల హీనవర్గాల సంక్షేమానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా వారికోసం ప్రవేశపెట్టిన ప్రత్యేక పథకాలకు కూడా సరిపడా నిధులు కేటాయించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. 2023-24లో 2,90,396 కోట్ల రూపాయల బడ్జెట్‌లో బిసి సంక్షేమానికి ప్రభుత్వం కేటాయించింది. కేవలం 6229 కోట్ల రూపాయలు మాత్రమే అంటే మొత్తం బడ్జెట్‌లో 2.1శాతం నిధులను మాత్రమే బిసి సంక్షేమానికి బడ్జెట్‌లో కేటాయించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ప్రవేశపెట్టిన అన్ని బడ్జెట్‌లలో బిసి సంక్షేమానికి మూడు శాతం కంటే తక్కువ నిధులనే కేటాయించి బిసి సంక్షేమాన్ని విస్మరించారు. బిసి కార్పొరేషన్‌కి ఎంబిసి కార్పొరేషన్‌కి ప్రతి బడ్జెట్లో నిధులను తగ్గించడమే కాకుండా రాష్ట్రంలో ఉన్న 12 కుల ఫెడరేషన్లకి బడ్జెట్‌లో నామమాత్రంగానే నిధులు కేటాయిస్తున్నారు. బిసి వృత్తిదారులకు ఇచ్చే వ్యక్తిగత సబ్సిడీ రుణాలను రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత అటకెక్కించారు. అలాగే బిసి విద్యార్థులకు ఇచ్చే ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులపై అనేక ఆంక్షలు పెట్టి బిసి విద్యార్థుల ఉన్నత చదువులపై ఆర్థికభారం మోపారు. గతంలో హామీ ఇచ్చిన బిసిసబ్‌ప్లాన్‌నీ కూడా అటకెక్కించడమే కాదు గొల్ల కురుమలను లక్షాధికారులను చేస్తామనే హామీ ఇచ్చి రెండో విడత గొర్రెల పంపిణీకి ప్రభుత్వానికి ఐదు సంవత్సరాల కాలంపట్టింది. అంటే బిసిల సంక్షేమంపట్ల ప్రభుత్వం చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ బిసి కులవృత్తిదారులకు లక్ష రూపాయలు ఇస్తామనే కొత్త పథకాన్ని తీసుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని 17 లక్షల 50 వేల దళిత కుటుంబాల సాధికారత కోసం ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయల నగదు ఇచ్చే అతిపెద్ద నగదు బదలీ పథకాన్ని ప్రవేశపెట్టామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు మూడు ఎకరాల భూమి ఇవ్వలేకనే ఈ పథకం ప్రవేశపెట్టిన విషయం మర్చిపోకూడదు. ఈ పథకం ప్రవేశపెట్టి రెండు సంవత్సరాలు అయిన ఇప్పటి వరకు ఈ పథకం కింద లబ్ధిపొందింది కేవలం 38వేల దళిత కుటుంబాలు మాత్రమే. ఇదే రీతిగా అమలు చేస్తే రాష్ట్రంలో ఉన్న అన్ని దళిత కుటుంబాలకు లబ్ధి చేకూరడానికి మరొక మూడు దశాబ్దాలు పడుతుంది. పేద ప్రజల మెరుగైన జీవన లక్ష్యంతో సంక్షేమ పథకాలు అమలు జరిగినప్పుడే తెలంగాణ ఒక అత్యున్నతమైన రాష్ట్రంగా నిలబడుతుంది. ●

# అమెరికాలో సైతం గ్రామీణ ప్రాంతాల్లో (కౌంటీలు) వైద్యుల కొరత



### నవ్యాంధ్రలో ఫ్యామిలి డాక్టర్ కార్యక్రమంతో సమస్యకు కొత్త పరిష్కారం : ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త

ప్రపంచంలో అత్యంత ధనికదేశం అమెరికాలోని గ్రామీణ ప్రాంతాల్లో (వాటిని కౌంటీలు అని పిలుస్తారు) దేశ జనాభాలో కేవలం 20శాతం జనమే నివసిస్తున్నారు. పట్టణాలు, నగరాలకు దూరంగా ఉండే ఈ ప్రాంతాల్లో 80శాతం ప్రజలకు అవసరమైనన్ని వైద్య సౌకర్యాలు లేవని అమెరికా కేంద్ర (ఫెడరల్) ప్రభుత్వం భావిస్తోంది. ఈ కౌంటీల్లో దేశ ప్రజల్లో 20శాతం నివసిస్తున్నాగాని మొత్తం డాక్టర్లలో కేవలం పది శాతం మందే అక్కడ ప్రాక్టీసు చేస్తున్నారు. వైద్యసేవలు అరకొరగా అందిస్తున్నారు. అంటే డాక్టర్లు ప్రపంచంలో ఎక్కడైనా పట్టణ నగర ప్రాంతాల్లోనే నివసిస్తూ వైద్య ఆరోగ్య సేవలు అందించడానికి ఇష్టపడతారనేది జగమెరిగిన సత్యం. 2010-2017 సంవత్సరాల మధ్య కాలంలో గ్రామీణ కౌంటీలలో ప్రాథమిక వైద్య సేవలందించే డాక్టర్ల సంఖ్య అక్కడి జనాభాతో పోల్చితే బాగా తగ్గిపోయిందని అమెరికాలోని స్కూల్ ఆఫ్ ఇకనామిక్స్ స్కాలరుల గత ఏడాది చేసిన అధ్యయనంలో తేలింది ఈ సర్వేకు సంబంధించిన ఏడేళ్ల కాలంలో గ్రామీణ కౌంటీల్లో ప్రాథమిక వైద్యుల సంఖ్య తగ్గిపోగా నగర (మెట్రోపాలిటన్ ఏరియాలు) ప్రాంతల్లో డాక్టర్ల సంఖ్య పెరిగింది మొత్తంమీద అమెరికాలో డాక్టర్ల సంఖ్య అవసరమైన స్థాయిలో లేకపోవడం ఒకటైతే కొన్ని ప్రాంతాల్లో వైద్యులు మరీ తక్కువగా మిగతా 7లో

## వామన-నృసింహ స్వామి అవతారంలో శ్రీజగన్నాథుడు



విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త

స్థానిక టర్నర్ సత్రంలో జరుగుతున్న శ్రీ జగన్నాథస్వామి రథోత్సవాల్లో భాగంగా ఆదివారం వామన, నృసింహ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. జగన్నాథ రథయాత్ర ఉత్సవాలలో మిగతా 8లో

# ఐటీ హబ్ దిశగా విశాఖ అడుగులు వేగవంతం

### రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త

ఐటీ హబ్ దిశగా విశాఖ అడుగులు వేగవంతం అవుతున్నాయని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం బీచ్ ఐటీ కాన్సెస్ట్‌ను పెద్దఎత్తున ప్రోత్సహిస్తుండడంతో దిగ్గజ సంస్థలు విశాఖకు క్యూ కడుతున్నాయని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు సోషల్ మీడియా పలు అంశాలు వెల్లడించారు, ఈనెల 28న విశాఖలో ప్రముఖ దిగ్గజ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ తన కార్యకలాపాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు రుషికొండ ఐటీ హిల్స్ లో ఇన్ఫోసిస్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణం కూడా పూర్తయిందని అన్నారు.ఇదే బాటలో ఇన్ఫోసిస్, విప్రో, ఐబీఎం, టీసీఎస్ సంస్థలు విశాఖ నుంచి కార్యాలాపాలులు నిర్వహించేందుకు సిద్ధమువుతున్నాయని అన్నారు.

**రీసర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం:**

దశాబ్దాల తరబడి వేధించిన లక్షలాది భూసమస్యలకు భూముల రీసర్వే ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తోందని విజయ సాయరెడ్డి అన్నారు. ఈమేరకు నిర్వహిస్తున్న భూ సర్వే విజయవంతంగా కొనసాగుతోందని అన్నారు. 2వేల గ్రామాల్లో ఇప్పటికే సర్వే పూర్తయిందని 2లక్షల మ్యుటేషన్లు, 4.3 లక్షల సబ్ డివిజన్లతో లక్షల మంది రైతులకు మేలు జరిగిందని అన్నారు. దీంతో 20వేలకు పైగా భూ వివాదాల పరిష్కారం అయ్యాయని తెలిపారు.

**కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటే లాభమేంటి:**

కడుపులో కత్తులు పెట్టుకుని కౌగలించుకునే బదులు విపక్ష పార్టీలు ఎవరికి వారే ప్రజాక్షేత్రంలోకి వెళితే ఎవరి బలమెంతో మరింత స్పష్టంగా తెలిసిపోతుందని విజయసాయిరెడ్డి అన్నారు. అప్పుడు ఈ ముసుగులో గుద్దులాటల అవసరం ఉండదని అన్నారు. అలాగే పచ్చ మీడియాలో రాతల మర్మం ఏంటో ప్రజలకు తెలియంది కాదని అన్నారు.

**తేదేపా నేతలకు పల్లకీ మోయని వారంతా శత్రువులగానే కనిపిస్తారు.**

విపక్ష టీడీపీ నాయకులు వారి పల్లకీ మోయని వారందర్నీ శుత్రువులుగా చూస్తే రాష్ట్రంలో ఐదు కోట్ల మంది ప్రజలు వారికి శత్రువులే అవుతారని గుర్తుంచుకోవాలని విజయసాయిరెడ్డి అన్నారు. అలా అయితే రాష్ట ంలో వారికి మిత్రులే లేకుండాపోతారని ఆయన అన్నారు.

# మనోజ్ వైభవ్ జెమ్స్ అండ్ జ్యూయలర్స్ అధినేత గ్రంధి మనోజ్ కుమార్ జయంతి కార్యక్రమాలు





8లో

## అవంతి చెప్పాడంటే--చేస్తాడంతే

### భీమిలి నియోజకవర్గం ప్రజలు



విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త

మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా పోస్టాఫీస్ నుంచి శంభువానిపాలెంకి 25 ఫి/ఎస్ నెం. గల బస్సు రవాణా సౌకర్యార్థం జెండా ఊపి మిగతా 8లో

## నూతన పెట్రోల్ బంక్ ప్రారంభించిన చైర్‌పర్సన్ రమాకుమారి, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్‌వర్మ



8లో

## భవిష్యత్ గ్యారెంటీ బస్సు యాత్రపై విస్తృత స్థాయి సమావేశం

### మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు





విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త

టీడీపీ కార్యాలయంలో విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ నేపధ్యంలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్ గ్యారెంటీ బస్సు యాత్రపై విశాఖ పార్లమెంట్ పరిధిలోని ఆరు నియోజకవర్గాలలో భవష్యత్ భరోసా బస్సు యాత్ర జరుగుతుందన్నారు. అధినేత చంద్రబాబు మహానాడులో ఆరు అంశాలతో మిగతా 8లో

## కాలం చెల్లిన రాజకీయ నాయకుడు చంద్రబాబునాయుడు

### - మెచ్యూరిటీ లేని సెల్ఫిష్, సెల్ఫీ, పొలిటీషియన్ నారా లోకేష్
### : క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.జాన్‌వెస్లీ



విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త

స్థానిక మద్దిలపాలెంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ మాట్లాడుతూ కాలం చెల్లిన రాజకీయ నాయకుడు చంద్రబాబునాయుడు, మెచ్యూరిటీ లేని, సెల్ఫిష్, సెల్ఫీ పొలిటీషియన్ నారా లోకేష్ మాటల్ని వింటుంటే క్రైస్తవ సమాజం సిగ్గుతో తలదించుకునే పరిస్థితి వచ్చింది. అని మూడుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు నాయుడు క్రైస్తవులకు చేసింది ఏమీ లేదని చెప్పారు. మా భవిష్యత్తు జగనన్న మా నమ్మకం జగనన్న అని ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మరల 2024 అధికారం చేపట్టబోతోందని ఒక భయంతో మతిభ్రమించి సహనం కోల్పోయి అబద్దాలు మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు మరియు లోకేష్‌లకు జాన్ వెస్లీ మిగతా 8లో

## జనసేనతో బిజెపి పొత్తు

### -తెలుగు రాష్ట్రాల్లో పార్టీ హవా పెరుగుతోంది -బిజెపి ఎంపి జివిఎల్ నరసింహారావు



జగదాంబ, జూన్ 25,ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాల్లో బిజెపి హవా పెరుగుతుందని, అలాగే జనసేనతో పొత్తు ఉంటామని బిజెపి ఎంపి జివిఎల్ నరసింహారావు స్పష్టంచేసారు. ఈ మేరకు నగరంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు అనేక పార్టీలు పాట్నాలోకలిసి బిజెపిని ఓడిస్తామనే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఇది సమిష్టిగా తయారవుతున్న అవినీతి కూటమని, ఈ కూమి పట్లదేశ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. బిజెపి నేతృత ంలోని కూటమిని 300 పైగా సీట్లతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. తెలంగాణలో కాంగ్రెస్ 3వ స్థానంలో ఉంటుందని,దక్షిణాది రాష్ట్రాల బిజెపి హవా మిగతా 7లో

## ఏపీలో ప్రజల ఆస్తులపై హక్కుల బాధ్యతలు మార్చేసే అధికారం అంటే రిజిస్ట్రేషన్లు చేసే అధికారం

విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో ఇక ప్రజల ఆస్తులపై హక్కుల బాధ్యతలు మార్చేసే అధికారం అంటే రిజిస్ట్రేషన్లు చేసే అధికారం ...కొత్తగా పంచాయితీ సెక్రటరీల చేతికి అప్పగించింది ఇప్పటివరకూ వారికి ఉన్న అరకొర అధికారులతో ప్రజల్ని ఎలా ముప్పు తిప్పలు పెట్టారో భరించినవారందరికీ తెలుసు ఇప్పుడు రిజి స్ట్రేషన్స్ కూడా చేసే అధికారం ఇచ్చారంటే ఇక చెప్పాల్సిన పనిలేదు. అత్యవసరంగా 2,200 గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్స్ డేటా కు కూడా వారికి యాక్సెస్ ఇచ్చేసారు

**115 ఏళ్ల కిందటి నాటి చట్టం అమలు**

ఏ చట్టం ప్రకారం ఇలా ప్రజల ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసే అధికారం పంచాయితీ సెక్రటరీలకు ఇచ్చారంటే 115 ఏళ్ల కిందటి నాటి చట్టం అమలు చేస్తున్నట్లుగా ప్రకటించారు 1908 చట్టం సెక్షన్ (6) ప్రకారం పంచాయితీ సెక్రటరీలు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ హోదా ఇస్తున్నాని ప్రకటించింది. ఒక సబ్ రిజిస్ట్రార్‌కి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అందుబాటులో ఉండే డేటాకు పంచాయితీ సెక్రటరీకి కూడా యాక్సెస్ ఇచ్చింది ప్రభుత్వం.


## శ్రీదుర్గాలమ్మ అమ్మవారి పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే గంటా



జగదాంబ, జూన్ 25, ప్రభాతవార్త

మాజీ మంత్రి, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం మధురవాడ, చంద్రంపాలెం గ్రామదేవత శ్రీదుర్గాలమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం సందర్భంగా పిల్లా నరసింహారావు ఆహ్వానం మేరకువిందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇన్‌చార్జి విజయ్‌బాబు, మొల్లి లక్ష్మణ, కార్పొరేటర్లు మొల్లిహేమలత, వాండ్రాసి అప్పలరాజు, పిల్లా వెంకట్రావు,దాసరి శ్రీనివాసరావు, కానూరు అచ్చుతరావు,8వ వార్డు అధ్యక్షులు చెట్టుపల్లి గోపి, చినగోపి, యల్లం నాయుడు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని
## 30న విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద నిరసన



జగదాంబ, జూన్ 25, ప్రభాతవార్త

విద్యుత్‌రంగ సంస్కరణల పేరుతో కేంద్రప్రభుత్వం చేసిన కుట్రలకు తలొగ్గిన ఎపి ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులపై మోయలేని భారం మోపుతోందని,విద్యుత్ చార్జీల భారం నానాటికి పెరిగిపోతుందని సిపిఐ, సిపిఎం, ంగ్రెస్, డిపి,ఎంసిపిఐ, సిపిఐఎంఎల్ (ఎన్‌డి) తదితర పార్టీల నేతలు ఆరోపించారు. విద్యుత్ చార్జీల పెంపుపై సిపిఐ విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆదివారం అఖిలపక్ష రాజకీయ, ప్రసాసంఘాల ఆధ్వర్యంలోరౌండ్‌టేబుల్ సమావే: సిపిఐ జిల్లా కార ్యదర్శి ఎంపైడిరాజు అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నష్టాలు వస్తున్నాయనే సాకుతో ఇప్పటకే ట్రూఆప్ చార్జీల పేరుతో జనం నుంచి ముక్కుపిండి వసూలుచేస్తున్న విద్యుత్ పంపిణజ సంస్థలుతాజాగా మరోసారి గుట్టు చప్పుడు కాకుండా జనంపై మరోభారాని ్న మోపారని, దాదాపు 15 నెలల కాలంలోనే రకరకాల పేర్లతో మూడుసార్లు మిగతా 7లో

# సత్ప్రవర్తనతో మెలగాలి

### - ప్రజాశాంతికి భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదు
### - రౌడీ, సస్పెక్ట్ షీటర్లకు విశాఖ పోలీసుల కౌన్సెలింగ్



7లో

## వైద్యులు దేవుళ్లతో సమానం కనిపించిన దేవుడే వైద్యుడు

### పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి



7లో

## ప్రపంచ బొల్లి మచ్చల వ్యాధి దినోత్సవంపై అవగాహన : డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు

పీఎం పాలెం, జూన్ 25, ప్రభాతవార్త



శరీరంపై తెల్లటి మచ్చలు ఏర్పడితే దానిని బొల్లి మచ్చలు అంటారు. కానీ అన్ని తెల్ల మచ్చలు బొల్లి మచ్చలు కావు. దీనికి సరైన కారణమైతే తెలియదు, ఇది హాని కలిగించే వ్యాధి కాదు ఇది అంటూ వ్యాధి కాదు, దీని బారిన పడిన వారికి మానసికంగా వేధిస్తుంది. సామాజికంగా కనిపించే వివక్ష, 0అడుగడుగున నిరాదరణ, ఈ బొల్లి మచ్చల వ్యాధి బాధితులను మరింత ఎక్కువగా బాధించును. ఒంటిమీద ఎక్కడైనా తెలుపు మచ్చలు కనపడితే ఆ వ్యక్తి మానసికంగా కృంగిపోవడము నలుగురితో కలవలేక ఒంటరిగా ఉండడం, నిరాశ నిస్పృహలకు లోను కావడం, ఉద్యోగాల నుండి పెళ్లిళ్ల వరకు ఈ బొల్లి మచ్చల బాధితులకు సమాజంలో చిన్న చూపే ,సాధారణంగా శరీరంలో ఏ భాగంలోనైనా రావచ్చు సాధారణంగా ఎండ తగిలే భాగాలలో అనగా మెడ ముఖము, పాదాలు, మోచేతులు, మోకాళ్ల, భాగాలలో రావచ్చు. ఈ వ్యాధి చిన్న పెద్దా లేకుండా ఆడ మగ తేడా లేకుండా అన్ని వయసుల వారికి రావచ్చును. 40సం.ల లోపల వ్యక్తులకు రావచ్చు. ముఖ్యంగా శరీరంలోని వ్యాధి నిరోధక వ్యవస్థ చర్మములోని రంగు నిచ్చే మెల్లనో సైట్స్ అనే కణాలను ధ్వంసం చేయడం వలన ఈ బొల్లి మచ్చలు వస్తాయని వైద్యశాస్త్రజ్ఞులు అభిప్రాయము. ఈ వ్యాధిగా కారణాలు ఏమనగా – మన రోగ నిరోధక వ్యవస్థ పొరపాటున మెల్లనో సైట్స్ కణాలపై దాడి చేయడం వలన ఈ బొల్లి వ్యాధి వచ్చే అవకాశం ఉంది. అలాగే మెలనొ సైట్ దెబ్బ తినడం, వలన కూడా రావచ్చు, ఇది శరీరంలో ఎక్కడైనా రావచ్చు ప్రారంభంలో కొద్ది మేర ఏర్పడి ఈ తెల్ల మచ్చలు క్రమక్రమంగా పెద్దవిగా మారి శరీరం అంతా వ్యాపిస్తాయి, కొంతమందిలో కొన్ని భాగాలకే పరిమితమయ్యే బొల్లి మచ్చలు మరికొంతమందిలో శరిరమంతా వచ్చును. కొంతమందిలో ఈ మచ్చలు వ్యాపించడానికి ఎక్కువ కాలం పడితే కొంతమంది లో వేగంగా విస్తరిస్తుంది, చర్మం పలుచబడినట్లు, ఎండ వేడిని తట్టుకోలేక జుట్టు రంగు మారడం రాలి పోవడం వంటి లక్షణాలు ఉంటాయి ప్రేరేపిత అంశాలు ఏమనగా. – సూర్యరశ్మి , ఎక్కువగా ఎండ తాకిడికి చర్మం కమిలిపోవడం, కొంతమందికి అనువంశికంగా వస్తుంది, మొత్తంగా చూస్తే జన్యువులు పర్యావరణం, సూర్య కాంతి, ఒత్తిడి, శ్రమ ఇవన్నీ కలగలిసి ఈ బొల్లి మచ్చలను తెచ్చిపెడుతున్నాయి. ఈ వ్యాధి వ్యాపించే తీరు మనిషి మనిషికి మారుతుంది లక్షణాలు ఏమనగా ఈ వ్యాధి ఎప్పుడు ఎవరికి వస్తుందో తెలియదు, శరీరంలో ఏ భాగంలో అయినా రావచ్చు. సహజంగా కీళ్లలో రావచ్చు. చాలా మంది కుష్టి వ్యాధి మచ్చలు బొల్లి మచ్చలు మధ్య తేడా కనిపెట్టడం కష్టమే అయినా అసాధ్యం మాత్రం కాదు. బి12 విటమిన్ లోపం వలన, థైరాయిడ్ వ్యాధి వలన శరీరానికి దెబ్బలు తగలడం, వలన ఈ వ్యాధి వస్తుంది. ఈ వ్యాధి గల వైద్యం ఏమనగా ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించలేము గాని అదుపులో పెట్టవచ్చు స్టీరాయిడ్ ఆయింట్మెంట్లు వాడాలి. ఫోటో థెరపీ ట్రీట్మెంట్, యువీ థెరపీ, లేజర్ తెరపి చివరగా మచ్చలను ముక్క తీసి బయాప్సీకి పంపిస్తారు. ఏదైనా వ్యాధిని ప్రారంభంలో గుర్తించి వైద్యుని సంప్రదిస్తే త్వరగా నివారించవచ్చును. ఇది ప్రాణాంతకమైన వ్యాధి ఎంత మాత్రము కాదని ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ సామాజిక ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు ఈ బొల్లి మచ్చల వ్యాధిపై సమాజ సేవలో భాగంగా పూర్తి అవగాహనను ఏర్పరిచారు.

## శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు

పీఎం పాలెం, జూన్ 25, ప్రభాతవార్త



శిల్పారామం, విశాఖపట్నం నందు నిర్వహించు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం 6గం.కు శ్రీ నటరాజ్ నాట్యమండలి శ్రీకాకుళం వారిచే కూచిపూడి, జానపద నృత్యములు ప్రదర్శించబడినవని పరిపాలన అధికారి టి.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం



భీమునిపట్నం, జూన్ 25, ప్రభాతవార్త

తాటితూరు గ్రామం సచివాలయం వద్ద తాటితూరు హెల్పింగ్ హేండ్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. సుమారు 300 మందికి పరీక్షలు చేసియున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ పల్లంటి శ్యామ్, కనకల వెంకట అప్పలనాయుడు, హెల్పింగ్ హేండ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## దశ దిన కార్యక్రమం

భీమునిపట్నం, జూన్ 25, ప్రభాతవార్త



సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు తగరపువలస గ్రామదేవత ఎల్లారం కమిటీ సభ్యులు జగ్గు పిల్లి చంద్రబాబు దశ దిన కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ కోరాడ రాజబాబు పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పార్లమెంటరీ సెక్రటరీ పిట్ట సురేష్, జీవీఎంసీ మూడో వార్డు అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు, జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, విశాఖపట్నం పార్లమెంటరీ యూత్ సెక్రెటరీ పిల్ల రాజేష్, జివిఎంసి ఫస్ట్ డివిజన్ ఉపాధ్యక్షులు దొంతల పైడ్రాజు, సీనియర్ నాయకులు దేవుళ్ళు, నరవరామారావు, యూత్ అధ్యక్షుడు గరే సదానంద, యూత్ సెక్రెటరీ దండి వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దిల సుబ్బారావు, వివిధ పార్టీ నాయకులు వ్యాపారస్తులు నివాళులర్పించారు.

## తెలుకుల కుటుంబాలకు లోన్లు అందించాం : దాడి సత్యనారాయణ స్పష్టీకరణ



భీమునిపట్నం, జూన్ 25, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పరిధిలో అఖిల గాండ్ల తెలుకుల కుటుంబాలకు రెండు కోట్ల రూపాయలను బ్యాంకు లోన్లు మంజూరు చేయించామని విశాఖ నగర మాజీ డిప్యూటీ మేయర్, అఖిల గాండ్ల తెలుకుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దాడి సత్యనారాయణ స్పష్టం చేశారు. ఆదివారం కమిటీ సభ్యుల బృందమంతా కలిపి ఇప్పటివరకు మంజూరైన లోన్లతో ప్రారంభం మించిన ఆయిల్ మిల్లులను పరిశీలించారు. అనంతరం ముగ్గురు లబ్ధిదారులకు రూ.10 లక్షల చొప్పున మొత్తం రూ.30 లక్షల శాంక్షన్ ఆర్డర్లను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో దాడి సత్యనారాయణ మాట్లాడుతూ తెలుకుల కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కు కోవడానికి గాను బ్యాంకు రుణాలు మంజూరు చేయించి వారి వ్యాపార అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కల్లేపల్లి కూర్మనాద్ మాట్లాడుతూ కేవలం మన కులవృత్తి అయిన నూనె మిల్లులే కాకుండా సుమారు 60 రకాలు వ్యాపారాలలో ఏ వ్యాపారం పెట్టుకుందామని ముందుకు వచ్చిన తప్పకుండా రుణం మంజూరు చేయించి ఒక వ్యాపారస్తులుగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ సందర్భంగా రుణాలు మంజూరు చేయించే బాధ్యత తీసుకొని సబ్సిడీ కూడా అందించేలా కృషి చేస్తున్న విశాఖపట్నం సిటీ తెలుకుల సంక్షేమ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి జామి అప్పలరాజును ఘనంగా జిల్లా కమిటీ సభ్యుల బృందం సన్మానించింది. కార్యక్రమంలో జిల్లా కమిటీ కన్వీనర్ ఎన్నేటి తాతారావు ప్రధాన కార్యదర్శి బోయిదాపు రామారావు సంఘం నాయకులు గండేపల్లి గోవిందరాజు పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో చింతపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్



చింతపల్లి, జూన్ 25 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎపిఎస్ ఆర్టీసీ కాంప్లెక్స్‌లను మెరుగుపరుస్తుంటే అల్లూరి సీతరామరాజు జిల్లా చింతపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ మాత్రము అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుంది. ప్రతి రోజ నర్సీపట్నం చింతపల్లి, సీలేరు, భద్రాచలం, ఒడిస్సా, మల్కనగిరి, చిత్రకొండ, హైదరాబాద్, జి.మాడుగుల, రంపచోడవరం పాడేరు, అరకు, పెదవలస, కృష్ణదేవిపేట, కాకరపాడు మీదుగా తూర్పు గోదావరి జిల్లాకు వెళ్లే దూరప్రాంత ప్రయాణీకులు చింతపల్లి కాంప్లెక్స్‌లో విశ్రాంతి తీసుకుని ప్రయాణిస్తుంటారు. ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కరువయ్యాయి. మహిళల అవస్థలు వర్ణనాతీతం. మరుగు దొడ్లు, బెంచీలు, మంచినీటి సౌకర్యం, లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. మరుగుదొడ్లలో నీరు కల్పించవలసిన ఆ శాఖాధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరించడం వలన ఈ దుస్థితి దాపురించిందని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచి నీటి కొరకు మోటార్ ఉన్నప్పటికీ నీటి పైపులు మరమ్మతులకు గురవడంతో మరమ్మత్తు పనులు చేపట్టకపోవడంతో పైపులు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. నీటి వసతిలేక వేలాది రూపాయలు అద్దె కడుతూ క్యాంటీన్లు మూసి వేసామని క్యాంటిన్ నిర్వాహకుడు గిరి తెలిపారు. ఇప్పటికైనా ప్రయాణికులకు తగిన సౌకర్యాలు కల్పించాలని, ఏపీఎస్ ఆర్టీసీ ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని, చింతపల్లి కాంప్లెక్స్‌లో నీళ్ళు పైపులుకు మరమ్మత్తులు, మరుగుదొడ్లు, బెంచీలకు మరమ్మతు పనులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.




గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు కోటవురట్ల మండలం కోటవురట్ల-1 సచివాలయం పరిధిలో పర్యటించిన దృశ్యం (కోటవురట్ల, ప్రభాతవార్త)

## నేడు ధర్మవరం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలుపుదల

ఎస్.రాయవరం, జూన్ 25, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలంలోని 33/11కెవి కొరుప్రోలు సెక్షన్ పరిధిలో గల ధర్మవరం సబ్ స్టేషన్ పరిధిలోని ధర్మవరం గ్రామం, గెడ్డపాలెం గ్రామాల్లో సోమవారం 26న విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ డి.గోపి తెలిపారు. ఆదివారం ఏఈ తెలిపిన వివరాల ప్రకారం ధర్మవరం సబ్ స్టేషన్ పరిధిలో 11కెవి నూతన లైన్ల నిర్మాణం చేపట్టినందున అనకాపల్లి డివిజనల్ ఇంజనీరు కె.రాజశేఖర్ ఆదేశాల మేరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామన్నారు. సోమవారం ఉదయం 10గం. నుండి సాయంత్రం 5గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, ఆదివారం నాడు జరగవలసిన ఈ మరమ్మత్తు పనులు వర్షం పడటం వల్ల రద్దు అయ్యిందని కాబట్టి వినియోగదారులు సహకరించవలసిందిగా కోరుతున్నామని ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.

## భారమసి సర్పంచ్‌కు జడ్పిటిసి పరామర్శ

హుకుంపేట, జూన్ 25, ప్రభాతవార్త



ఇటీవల పక్షవాతానికి గురైన భారమసి సర్పంచ్ బెటీకేరి పుష్పాలమ్మ తన నివాసానికి చేరుకున్న విషయం తెలుసుకొని హుకుంపేట జెడ్పిటిసి రెగం మత్స్యలింగం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజల కోసం సేవ పనిచేస్తున్న పుష్పలమ్మ ఉన్నట్టుండి అనారోగ్యానికి గురి కావడం పట్ల జడ్పిటిసి ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పాతుకోట సూపర్ సర్పంచ్ పార్టీ చిన్నయ్య, మత్యరాజు, గ్రామ వాలంటీర్ సురేష్ జెడ్పిటిసితో పాటు వెళ్ళారు.

## వైసిపి నుండి జనసేనలోకి చేరికలు



గొలుగొండ, జూన్ 25, ప్రభాతవార్త

గొలుగొండ మండలం ఏఎల్ పురం గ్రామంలోని వైసిపి పార్టీకి చెందిన దుంగల రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర సమక్షంలో పది మంది జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర పార్టీలో చేరిన దుంగల రమేష్‌తో పాటు మరో పది మందికి జనసేన కండువాలు వేసి సాదనంగా ఆహ్వానించారు. సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆదేశాలకు ఆకర్షితులై రోజురోజుకు జనసేన పార్టీలో చేరికలు పెరుగుతున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జనసేన పార్టీ బలం పుంజుకుందన్నారు. పార్టీలో చేరిన వారు రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపు కోసం, పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయ్యేందుకు శాయశక్తులా కృషి చేయాలన్నారు. అలాగే జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. కేడిపేట ఉప సర్పంచ్ దుంపల పైడి సహదేవుడు, దుంపలపూడి శివ, పాతాళ శివ, రేగుబళ్ల శివ, సలా దుల ప్రసాద్‌బాబు, దుంపలపూడి వంశీ, ఏనుగులనాగేంద్ర, ఈర్లు చిన్నిదుంపలపూడి శివ పాల్గొన్నారు.

## ఘనంగా డా.వైఎస్సార్ టిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ తెడబారికి సురేష్ కుమార్ జన్మదిన వేడుకలు



పాడేరు,జూన్25,ప్రభాతవార్త

వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డా.వైఎస్సార్ టిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, వైఎస్ఆర్ సోషల్ మీడియా అల్లూరి సీతారామరాజు జిల్లా కన్వీనర్ తెడబారికి సురేష్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సురేష్ జన్మదినం సందర్భంగా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆవరణలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులతో కలిసి సురేష్ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.భారత రాజ్యంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సురేష్ ఘనంగా నివాళులార్పించారు.

## పదవతరగతి ఉన్నతమైన మార్కులు సాధించిన విద్యార్థులకు మేజిక్ బస్ ఆర్గనైజేషన్ బహుమతులు అందజేత

పాడేరు, జూన్ 25,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం అరడకోట పంచాయితీ పురోగోడి పుట్టు గ్రామంలో మేజిక్ బస్ ఆర్గనైజేషన్ అకడమిక్ ఎడ్యుకేట్ సభ్యులు మొద సాయి స్వర్ణలత అధ్వర్యంలో గ్రామానికి పర్యటించి గ్రామంలో పదవతరగతి ఉత్తీర్ణులైన వారికి మొదటి బహుమతి పొం దిన వారు గొల్లోరి సుమిత్ర, ద్వితీయ బహుమతి పొందిన వారు పాలసీ మహి మరియు తృతీయ బహుమతి కిమకరి అశోక్‌కి పెదబయలు మండల జెడ్పీటీసీ సభ్యులు కూడ బొంజుబాబు చేతుల మీదుగా బహు మతులు అందజేశారు. అనంతరం జెడ్పీటీసీ కూడా బొంజుబాబు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో మేజిక్ బస్ ఆర్గనైజేషన్ అనే సమస్త చాల అభివృద్ధి కార్యక్రమాలు చెప్పట్టుతుందని చదువుకునే విద్యార్థులకు ప్రోత్సహిస్తూ బడిమనేశిన విద్యార్థుల కు కూడా మరల వారి తల్లి దంద్రులతో మాట్లాడి పిల్ల వాడి భవిష్యత్ పాడైపోకుండా మరల విద్యార్థులకు పాఠశాలకు పంపే ప్రయత్నం చేస్తున్నందుకు మేజిక్ బస్ ఆర్గనైజేషన్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గ్రామం మేజిక్ బస్ ఆర్గనైజేషన్ సభ్యులు, అకడమిక్ ఎడ్యుకేట్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చక్కగా చదువు కోవాలంటే ప్రతి ఒక్క తల్లి తండ్రులు ప్రోతహం ఎంతో ముఖ్యం కావున చిన్నతనం నుండే ప్రతి విద్యార్థికి చక్కగా క్రమశిక్షణగా ఉంచవలసిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఎంతైన ఉంది. చిన్నతనంలోనే పిల్లవాడు క్రమశిక్షణగా మంచి ఉన్నతమైన చదువు చదివితే భవిష్యత్‌లో ఉన్నతమైన స్థానంకి చేరే అవకాశం ఉంటుందని అన్నారు. అలాగే గ్రామస్థులు ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహించిన మేజిక్ బస్ ఆర్గనైజే షన్ వారికి ఊరి గ్రామస్థులు అభినందనలు తెలిపారు. పెదబయలు మండలం జెడ్పీటీసీ సభ్యులు కూడ బోంజు బాబు, అరడకోట మాజీ సర్పంచ్ కిమంకరి మత్యరజు వైస్ సర్పంచ్ కొంటియ లక్ష్మణ రావు గ్రామ పెద్దలు బద్రియ నారాయణ, గోల్లోరి లక్ష్మణ, అంగన్‌వాడి టీచర్ ఆశావర్కర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పోలవరం పోరుకేక పాదయాత్ర బృందానికి యూటిఎఫ్, సిఐటియు సంఘీభావం

వి.ఆర్.పురం, జూన్ 25, ప్రభాతవార్త



సిపిఎం రాష్ట్ర కార్యాదర్శి, పాదయాత్ర రథ సారధి వి.శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఈ నెల 20న ఎటపాకలో ప్రారంభమై 15 రోజుల పాటు 400 కిమీ సాగి జూలై 4న విజయవాడ చేరనున్న పోలవరం పోరుకేక మహా పాదయాత్ర 6వ రోజు ఆదివారం వి.ఆర్.పురం మండలంలో సాగింది. పోరుయాత్ర పాదయాత్ర బృందానికి యూటిఎఫ్, సిఐటియు నాయకులు సున్నంవారిగూడెం గ్రామం వద్ద పూలమాలలతో ఘన స్వాగతం పలికి పోరాటానికి మద్దతు తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితుల పక్షాన, సిపిఎం చేస్తున్న పోరుకేక, పాదయాత్ర విజయవంతం కావాలని వారు ఆకాంక్షించారు.యూటిఎఫ్ నాయకులు సోడి నాగేశ్వరావు, నూనె జగదీష్, నూనె రామకృష్ణ, పాయం కన్నారావు, వెంకటనారాయణ, సిఐటియు నాయకులు సున్నం రంగమ్మ, సుజాత, రాజేస్వరి, సునిత పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్గో సేవలు మరింత విస్తృత పరచాలి : జోనల్ అధికారి బిఏ నాయుడు



యలమంచిలి, జూన్ 25, ప్రభాతవార్త

ఆర్టీసి అందిస్తున్న కార్గో సేవలను ప్రతీ ఒక్కరికి తెలియచేయాలని జోనల్ అధికారి బి.ఎ. అప్పల నాయుడు (డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మ్యానేజర్) అన్నారు. ఆదివారం పట్టణంలో గల ఆర్టీసీ కాంప్లెక్స్ ను తనిఖీ చేశారు. కాంప్లెక్స్ ఆవరణలో నిర్మాణంలో ఉన్నటువంటి షాపులని పరిశీలించారు. అదే విధంగా ఆర్టీసీ పార్సల్ కేంద్రాన్ని పరిశీలించిన నాయుడు కార్గో సేవలకు సంబంధించిన సమస్యలు అడిగి తెలిసుకుని మరింతగా పార్శల్ రవాణా వ్యాపారాన్ని విస్తృత ప్రచారం చేసి ఆర్టీసీకి అధిక ఆదాయం వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ యలమంచిలి ఆర్టీసి కాంప్లెక్స్‌లో రూ.30 లక్షలతో త్వరలో డ్రైవర్లకి విశ్రాంత గదిని నిర్మించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా యలమంచిలి నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న కారణంగా జాతీయ రహదారి నుంచి వెళ్తున్న బస్సులను కాంప్లెక్స్‌కి వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. కాంప్లెక్స్‌లో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఒక్క దుకాణానికి ఇప్పటికీ టెండర్ ఇచ్చామని కావల్సిన వాళ్ళు దక్కించుకోవచ్చన్నారు.

## ఎన్నికల తర్వాతే రోడ్ల విస్తరణ ఉంటుంది : వైసిపి పార్టీ బిసి నాయకులు పోతల ప్రసాద్

నర్సీపట్నం, జూన్25, ప్రభాతవార్త



2014 ఎన్నికల తర్వాతే నర్సీపట్నం మెయిన్ రోడ్డు విస్తరణ ఉంటుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బిసి నాయకులు పోతల ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం భవన యాజమానులతో కలిసి ఆయన మాట్లాడారు. అయితే ఈ రోడ్డు విస్తరణ 100 అడుగులకు కాకుండా 80 అడుగులకు మాత్రమే ఉంటుందన్నారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులు మరో రెండు మూడు రోజుల్లో అధికారులకు అందుతాయని చెప్పారు. ఈ విషయమై ఇప్పటికే ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జ్ వైవి.సుబ్బారెడ్డిని కలవడం జరిగిందన్నారు. అలాగే భవన యాజమానులతో కలిసి రాజ్యసభ సభ్యులు: విజయసాయిరెడ్డిని కలిసి ఇక్కడి పరిస్థితిని వివరించామన్నారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు భవన యాజమానులను భయభ్రాంతులకు గురి చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. దీనిపై ఎంతటికైనా వెళతామని ఆయన స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో వైసిపి 175కి 175 స్థానాలు గెలవడం ఖాయమని, అందులో నర్సీపట్నం మొదటి వరుసలో ఉంటుందని స్పష్టంగా తెలియజేశామని చెప్పారు.

## ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతాం...

### శ్రీ అనంతపద్మనాభ స్వామి స్వచ్ఛంద సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు డి.గోపాల కృష్ణమూర్తి రాజు



పద్మనాభం, జూన్ 25, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలంలో ఉన్న పద్మనాభం గ్రామంలో శ్రీ అనంతపద్మనాభ స్వామి స్వచ్ఛంద సేవా సంఘం కార్యాలయమును సేవా సంఘం అధ్యక్షులు డి.గోపాల కృష్ణమూర్తి రాజు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా సేవా సంఘం ద్వారా వివిధ ప్రభుత్వ శాఖలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పరిష్కారం కోసం కార్యాలయంలో ప్రతి సోమవారం గురువారం వినతులు స్వీకరిస్తామని వారి సమస్య పరిష్కారమయ్యే తుది వరకు తమ సంస్థ ప్రయత్నిస్తుందని పార్టీలకు కుల, మతాలకు, అతీతంగా పనిచేస్తామని తమ సంస్థ ద్వారా ఇప్పటివరకు అనేక వైద్య శిబిరాలు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అనంత పద్మనాభ స్వామి దీపోత్సవం కల్యాణోత్సవము తదితర ఉత్సవాలలో సేవా కార్యక్రమాలను మా సంస్థ ద్వారా చేపట్టామని పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాలలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామని రాబోయే రోజులలో అనంతుని ఘాట్ రోడ్లో ముఖద్వారం నిర్మాణం తెప్పోత్సవం నిర్వహించే కోనేరును, అభివృద్ధి చేయటం వంటి పనులతో పాటు అనంత పద్మనాభ స్వామి ఆలయ అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టడానికి సంకల్పించామని, ఈ 2023 సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు అభినంద సత్కారం చేపడతామని, మా సంఘ సభ్యులందరి, కార్యాచరణ మేరకు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి సంకల్పించామని ఈ సందర్భంగా తెలిపారు.

## పరశురామ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన జగన్నాథుడు



మాడుగుల, జూన్ 25, ప్రభాతవార్త

మాడుగుల జరుగుతున్న శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవంలో భాగంగా ఆరవ రోజున ఆదివారం స్వామివారు బలరాముని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పండా చిన్నారావు, నూకరాజు జరుగుబిల్లి శాస్త్రి తదితరులు స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈనెల 29వ తేదీతో ఉత్సవాలు ముగిస్తాయి. ఆరోజున పెద్ద ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

## రావికమతంలో అట్టహాసంగా జనసేన కార్యాలయం ప్రారంభం



చోడవరం, జూన్ 25, ప్రభాతవార్త

చోడవరం నియోజవర్గం రావికమతం మండలంలో జనసేన పార్టీ కార్యాలయం పిఎసి సభ్యుడు కొన తాతారావు, నియోజకవర్గ జనసేన ఇన్చార్జి పీవీఎస్ఎన్ రాజు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో నియోజవర్గ ఇన్చార్జి పివిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ ప్రస్తుత వైసిపి పరిపాలన పూర్తిగా అవినీతి అక్రమాలు దుర్మార్గంతో నిండిపోయిందని వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపిని ఓడించాలని జనసేన పార్టీని చోడవరం నియోజవర్గంలో గెలిపించి ఇక్కడ అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు. చోడవరం షుగర్ ఫ్యాక్టరీలో జరిగిన అవినీతిపై సిటింగ్ జడ్జితో విచారణ జరిపిస్తామని చెప్పిన ఉప ముఖ్యమంత్రి ముత్యాల నాయుడు తన హామీని నిల బెట్టుకోవాలని ఇది చెప్పి 9 నెలలు కావస్తున్న ఆ దిశగా ఎటువంటి కార్యచరణ లేదని ఆయన తెలియజేశారు. వారాహి విజయ యాత్రతో పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయంగా ఎదిగారని రాబోయే రోజుల్లో వారు ముఖ్యమంత్రి కావడం తథ్యమని వారి నాయకత్వంలో చోడవరం అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని రాజకీయాల్లో చివరి కంటూ ప్రజా శ్రేయస్సు కోసం మాత్రమే పనిచేస్తానని ఎటువంటి స్వార్థం వ్యక్తిగత ప్రయోజనాలు కాంక్షించకుండా ప్రజా శ్రేయస్సుకోసమే తాను రాజకీయాల్లో ఉన్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పిఏసి సభ్యులు గాజువాక ఇంచార్జ్ కోన తాతారావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ లాంటి నాయకులు అరుదుగా వస్తారని అటువంటివారిని ముఖ్యమంత్రిగా చేసుకుంటే రాష్ట్రం బాగుపడుతుందని అంతేగాని 16 నెలలు జైల్లో ఉన్న జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అతని పరిపాలనలో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారిని వెంటనే అధికారం నుండి దింపి జనసేన పార్టీని అధికారం తీసుకు వస్తేనే ఈ రాష్ట్రానికి మనుడు ఉంటుందని తెలియజేశారు. రావికమతం మండల పార్టీ అధ్యక్షులు మైచర్ల నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పలు గ్రామాల ముఖ్య నాయకులు, వీర మహిళలు జనసైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా పాండవుల పండుగ... ఆలయాల్లో ప్రత్యేక పూజలు

నక్కపల్లి, జూన్ 25, ప్రభాతవార్త



ఖరీఫ్ సీజనల్‌లో వర్షాల కోసం పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారం ప్రకారం ఈ సంవత్సరం వర్షాలు పడాలని ముందుగా వర్షాకాలం ప్రారంభానికి మొదలు ఆ గ్రామస్తులు అంగరంగ వైభవంగా గ్రామంలో ఉన్న అన్ని దేవాలయాల్లో పూజలు చేస్తూ చివరిలో ఊరిలో ఉన్న పాండవులకు పూజలు చేస్తారు. మండలంలో సుదొడ్డిగల్లు శివారు సీతంపాలెంలో ఆదివారం ఈ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కు బడులు చెల్లించుకుంటారు. ఈ మేరకు భక్తులు కుటుంబాల సైతం తరలివచ్చి పాండవులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పండుగను గొలగాని బాబ్జీ, గొర్ల కొండలరావు, కిల్లాడ తాతాలు, గొర్ల రమణ, ఎం.నానాజీ, బత్తుల కాసులు, ప్రసాదుల సత్యనారాయన, మేకాల రమణ, ప్రసాదుల తాతాలు, బొప్పా చంటిలు ఆలయాల్లో పూజలు నిర్వహించగా సర్పంచ్ గొర్ల విజయలక్ష్మి, నాగ అప్పలరాజులు దర్శించుకున్నారు.

## మామిడి కాయల పాక దగ్ధం



నక్కపల్లి, జూన్ 25, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న మామిడి కాయల పాక విద్యుత్ తీగల నుంచి వచ్చిన మంటలకు కాలి బూడిదైంది. ఆదివారం తెల్లవారు జామున వర్షాలు కారణంగా పెద్ద గాలులు వీయడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి పాక మొత్తం దగ్ధమైంది. ఈ పాక దగ్ధమవుతున్న విషయాన్ని స్థానికులు పాక యజమానికి రుద్రరాజు శ్రీనివాసరావు ఫైర్ ఇంజన్‌కు సమాచారం అందజేయడం తో సంఘటనా స్థలానికి మంటలను అదుపు చేశారు. విఆర్వోకు ఫిర్యాదు చేయగా తహశీల్దార్‌కు సమాచారం అందజేశారు.

## ఎంఎన్‌బి పాలెంలో బాలవికాస్



నక్కపల్లి, జూన్ 25, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక శివారు మనబాలవానిపాలెం గ్రామంలో ఆదివారం సత్యసాయి భజన మండలి ఆధ్వర్యం లో బాలవికాస్ సెంటర్‌ను ప్రారంభించారు. భజన మండలి సభ్యులు కక్కిరాల సురేష్, కొత్తా భగవాన్, నున్నా విశ్వేశ్వర రావులు ప్రత్యేక పూజలనంతరం ప్రారంభించారు. ఈ సెంటర్ మండలంలోని పలు ప్రాంతాల్లో ప్రారంభిచనున్నామని తెలిపారు.

## మాడుగులలో ఘనంగా డాన్ టు డస్క్ కార్యక్రమం

మాడుగుల, జూన్ 25, ప్రభాతవార్త

మాడుగులలో ఆదివారం వేణుగోపాల స్వామివారి ఆలయ ప్రాంగణంలో వాసవి క్లబ్ వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన డోన్ టు డస్క్ సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు నిర్వహించిన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షురాలు గాయత్రి దేవి ఆదేశాల మేరకు ఆదివారం అనకాపల్లి జిల్లాలో వివిధ వాసవి క్లబ్‌ల ఆధ్వర్యంలో డాన్ టు డస్ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. దానిలో భాగంగానే క్లబ్ అధ్యక్షుడు పాలకుర్తి సర్వారావు, వనిత క్లబ్ అధ్యక్షురాలు పుట్ట మాధవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ వాసవి క్లబ్ ప్రతినిధి రామనాథ రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించే సేవా కార్యక్రమంలో భాగంగా ఒక పేద వైశ్య కుటుంబానికి నెల రోజులకు సరిపడే కిరాణా సరుకులు పంపిణీ, పేద మహిళలకు చీరలు పంచేలు పంపిణీ చేశారు. రైతులకి పనిముట్లు అందజేయడం, మాజీ సైనిక ఉద్యోగి కే.కన్నారావుని సన్మానించడం జరిగింది. గ్రామంలో సిమెంట్ బెంచి ఏర్పాటు వంటి వివిధ కార్యక్రమాలు ముఖ్యఅతిథిగా చేతుల మీదుగా చేపట్టారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ శ్రీనాథ్ శ్రీనివాస రావు రీజనల్ చైర్మన్ అనప గడ్డి హరినాథ్ బాబా, డోన్ చైర్మన్ శ్రీనాదు కన్నయ్య శెట్టి కింతలి గాజు రాయి క్లబ్ అధ్యక్షుడు అర్జున్ రావు, జంపిన వాసవి మాత ఆలయ కమిటీ అధ్యక్షుడు పుట్ట మోహన్రావు, స్థానిక క్లబ్బుల ప్రతినిధులు పుట్టా స్వాతి, పాలకుర్తి పద్మ, మామిడి శ్రీనివాసరావు, పి.సప్త గిరి, కే.నరీన్, పి.నారాయణమూర్తి, ఎస్.సతీష్ పి.సంతోష్, నాచు అప్పారావు, కే.భాస్కర్, ఎస్.రవి, మోహన రావు వున్నయ్య శెట్టి తదితరులు క్లబ్బు పరిధిలో గల సభ్యులు పాల్గొన్నారు.

## తమర్భ అమ్మన్నకు ప్రముఖుల ఘన నివాళులు

పాడేరు, జూన్ 25,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్భ నరసింగరావు మాతృమూర్తి, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అత్తయ్య తమర్భ అమ్మన్న ఇటీవలే మరణించిన విషయం విధితమే. ఆదివారం తమర్భ అమ్మన్న స్వగ్రామమైన అరకు నియోజక వర్గం ముంచంగిపుట్టు మండలం పెదగూడ గ్రామంలో కుటుంబ సభ్యులు అమ్మన్న పెద్దఖర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి, జీసిసి చైర్పర్సన్ స్వాతి రాణి హాజరై అమ్మాన్న చిత్రపటం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే అమ్మన్నకు నివాళులు అర్పించిన వారిలో అరకులోయ మండల జెడ్పిటిసి శెట్టి రోషిని, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా మాజీ ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షుడు కమ్మిడి అశోక్, ప్రజాప్రతినిధులు వైసిపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఇజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ ఆకస్మిక మృతి



## విచారం వ్యక్తం చేసిన ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది

కొయ్యూరు, జూన్ 25, ప్రభాతవార్త

మండలంలోని రాజేంద్రపాలెం పంచాయితీ, సోలాబు గ్రామానికిచెందిన ఎన్ఆర్ఇజిఎస్ ఫీల్డు అసిస్టెంటు(2) పొట్టిక వెంకటలక్ష్మి(25) శనివారం రాత్రి ఆకస్మికంగా మృతిచెందింది. సుమారు నలభైఅయిదు రోజుల క్రితం ఒక పాపకు జన్మనిచ్చిన పొట్టిక వెంకటలక్ష్మి ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నట్టు గ్రామస్థులు ద్వారా తెలుస్తోంది. శనివారం కూడా ఆరోగ్యంగానే ఉన్న వెంకటలక్ష్మి యధావిధిగానే ఇంటిపనులు ముగించుకుని రాత్రి నిద్రించగా, సగంరాత్రి సమయంలో పసిపాప ఏడుస్తుండగా, నిద్రలేచిన భర్త పొట్టిక చిన్నబ్బాయి తన భార్య వెంకటలక్ష్మిని నిద్రలేపే ప్రయత్నంచేయగా, అప్పటికే వెంకటలక్ష్మి అపస్మారకస్థితిలో ఉన్నట్టు గుర్తించినట్టు తెలుస్తోంది. రక్తహీనతే వెంకటలక్ష్మి మృతికి కారణమై ఉంటుందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతురాలు వెంకటలక్ష్మి భర్త పొట్టిక చిన్నబ్బాయి గ్రామ వాలంటీరుగా పనిచేస్తున్నారు. ఆరోగ్యంగానే ఉన్న వివాహిత వెంకటలక్ష్మి ఆకస్మికంగా మృతిచెందడంపై స్థానికులు, కుటుంబీకులు, బంధువులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ బుధవారం వారాంతను మీటింగులో పాల్గొన్న వెంకటలక్ష్మి ఆకస్మికమృతి ఆశ్చర్యకరమంటూ ఉపాధిహామీ సిబ్బంది విచారం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం సోలాబుగ్రామంవెళ్లి కుటుంబీకులను పరామర్శించారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి ఆర్థికసాయమందించాలని ఎపిఓ రాజు, ఫీల్డుఅసిస్టెంట్లు యూనియన్ అధ్యక్షుడు బల్లాప్రసాద్, ఫీల్డుఅసిస్టెంట్లు జుర్రా సత్యనారాయణ, సుర్లదేవుడురాజు, మూర్తి, జుర్రారమణ, టిఎ వెంకట్, ధర్మ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సత్వర' సేవకులు'.. కొయ్యూరు 'పోలీసులు'

## కూలినచెట్లను తొలగించారు, 'అదృశ్య' మహిళ ఆచూకీ కనుగొన్నారు



కొయ్యూరు, జూన్ 25, ప్రభాతవార్త

చేతిలో అధికారముందని అనవసర 'దర్పం' చూపించకుండా, ఆ అధికారాన్ని ప్రజా సమస్యల సత్వర,సకాల పరిష్కారానికి వినియోగిస్తూ, నిత్యసేవకులుగా మారారు కొయ్యూరు పోలీసులు. ఇటీవల ఈదురుగాలులుతో కురిసిన వర్షాలకు పలుచోట్ల రోడ్డుకు అడ్డంగా చెట్లు కూలిపోతే వెంటనే స్పందించిన పోలీసులు కొయ్యూరు సిఐ ఎ.స్వామి నాయుడు నేతృత్వంలో కొయ్యూరుఎస్ఐ రాజారావు ఆధ్వర్యంలో హైవేరోడ్డు నిర్మాణసిబ్బంది, స్థానిక ప్రజలసహకారంతో చెట్లను తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చూసారు. గతనెల 29న నడింపాలెం గ్రామశివారులో రోడ్డుకడ్డంగా భారీవృక్షం కూలిపోగా సకాలంలో స్పందించిన కొయ్యూరుపోలీసులు భారీవృక్షాన్ని తొలగింపజేసారు. ఆదివారం చింతాలమ్మ ఘాట్‌రోడ్డులో కూలిన వృక్షాన్ని కూడా తొలగించడంలో కొయ్యూరు పోలీసులు ఎంతోచొరవచూపి ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చేసారు. కుటుంబసభ్యులతో ఈనెల 18న తిరుపతి వెళ్లి అదృశ్యమైన మండలంలోని వలసంపేట గ్రామానికిచెందిన సద్దాల లక్ష్మమ్మ ఆచూకిని సింగరాయికొండ పోలీసువారి సహకారంతో అతితక్కువ సమయంలోకనుగొని ఆమెను బంధువులకు అప్పగించారు. ఇలా కొయ్యూరు పోలీసులు సకాలంలో స్పందిస్తున్న తీరు ఒకింత మనుష్యులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మరొకింత మనస్సులను ఆకట్టుకుంటోంది.

# అధికారంలోనికి రాగానే రోడ్డు నిర్మిస్తా



## కుమ్మర్ల గ్రామానికి కాలినడకన వెళ్లిన గిడ్డిఈశ్వరి

కొయ్యూరు, జూన్25, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి రాగానే మూలపేట పంచాయితీ, కుమ్మర్ల గ్రామానికి రోడ్డునిర్మాస్తానని మాజీఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి హామీ ఇచ్చారు. గ్రామానికిచెందిన పాంగిరోజా ఇటీవల పురిటి నొప్పులతో బాధపడుతూ, రోడ్డు సదుపాయం లేక సకాలంలో వైద్యం అందక మృతి చెందిందన్న విషయమై శనివారం మాజీ ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి గ్రామానికి సుమారు ఆరు కిలోమీటర్లు కాలినడకన వెళ్లి గ్రామస్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు పరిస్థితి ఎంతో దారుణంగా ఉందన్నారు. గర్భిణీ రోజా మృతికి వైసిపి ప్రభుత్వం, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి బాధ్యత వహించాలని ఆమె డిమాండ్ చేశారు. గిరిజన జీవితాలతో చెలగాటమాడుతున్న వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని ఆమె పిలుపునిచ్చారు. ఏజన్సీలో ఇటువంటి మారుమూల గ్రామాల స్థితిగతులు మారాలంటే టిడిపి అధికారంలోనికి రావాలని అన్నారు. మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు బోనంగిసత్యవతి, నియోజకవర్గ మహిళా కార్యదర్శి గర్రంగిరాజేశ్వరి, బూత్‌కన్వీనర్ ఆకుసింగిభీమరాజు, సేవామిత్ర దేవి, చింతపల్లి మండల క్లస్టర్ ఇన్‌ఛార్జులు భీమన్న, పాంగిరాము, మండల ఐటిడిపి ఇన్‌ఛార్జి శ్రీధర్ పాల్గొన్నారు.

# బంగారయ్య వైద్యసేవలు వెలకట్టలేనివి



నక్కపల్లి, జూన్ 25 ప్రభాతవార్త

ఈవైద్యుడు పాయకరావుపేట నియోజకవర్గప్రజలకు దేవుడు. నిత్యం పేట నియోజకవర్గ ప్రజల ప్రాణాలను కాపాడటమే ధ్యేయంగా గత దశాబ్ద కాలంపైగా గ్రామాల్లో ఎన్నో ఉచిత వైద్యశిబిరాల ద్వారా ఎంతోమందికి వైద్యం అందించి ప్రాణాలను కాపాడిన ఘనత మరెవ్వరికి సాధ్యంకానిది ఒక్క ఈ వైద్యునికే సాధ్యం అయ్యింది. ఆయనే డాక్టర్ బంగారయ్య. పేదప్రజలు పట్టణాలకు వచ్చి డాక్టర్ అధికమొత్తంలో ఫీజులు చెల్లించుకుని వైద్యం చేయించుకోలేరని పెద్దాసుపత్రుల నుంచి వైద్యనిపుణులను గ్రామాలకు తీసుకువచ్చి మంచివైద్యం చేయించి అవసరం అయిన వారికి విశాఖలో వైద్యం అందించేవారు. అత్యవసరసమయాల్లో ఎంతోమందికి సకాలంలో వైద్యం అందించి రక్తం అవసరం అయితే రక్తం ఏర్పాటుచేసి ఎంతో మందికి వైద్యం అందించి వారి ప్రాణాలను కాపాడిన దేవుడిగా బంగారయ్య నిలిచారు. ఎంతోమంది డాక్టర్లు వేలాదిరూపాయలు ఫీజులు తీసుకునే ఈ రోజుల్లో కూడా పేదలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఆదివారం ఎస్.రాయవరం మండలం పెట్టుగుమ్మలూరు గ్రామం తిమ్మాపురం (అడ్డరోడ్డులో) ప్రజావైద్యశాలను స్థాపించి తన సొంతనిధులతో మందులుకొని తెచ్చి ఎంతోమందికి బిపి షుగర్ తదితర పరీక్షలు చేసి మందులు కూడా ఉచితంగా అందిస్తూ అందరి మన్ననలను పొందుతున్నారు. నియోజకవర్గంలో ప్రజలందరినోటా ఒకటేమాట ఎంతోమంది ప్రజాప్రతినిధులను చూసాంకాని ప్రజలకోసం ఇంతగాతాలించిదే ఇన్ని సేవలను చేసిన వారిని ఇప్పటివరకూ డాక్టర్ బంగారయ్యను తప్ప మరెవ్వరినీ చూడలేదని ఎంతో ఆశ చూడకుండా పేదప్రజలకు వైద్యం అందిస్తున్న బంగారయ్య భవిష్యత్‌లో కూడా ఆయన మరింత ఉన్నతస్థాయిలో ఉండి మరెన్నో సేవలు అందించాలని నియోజకవర్గప్రజలు కోరుతున్నారు.

# వరద ముంపు ప్రాంతాల్లో ప్రభుత్వం -ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

## మాజీ యంయల్ఏ వంతల



చింతూరు జూన్ 25 ప్రభాతవార్త

వరద ముంపు ప్రాంతాల్లో ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రంపచోడవరం మాజీ యంయల్ఏ వంతల రాజేశ్వరి డిమాండ్ చేశారు. ఆదివారం ముంపు మండలాల్లో పర్యటించిన ఆమె అని అన్ని రేషన్ షాపుల్లో భఫర్ స్టాక్ సిద్దంగా ఉంచాలని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం చింతూరు సిహెచ్‌సి సందర్శించిన ఆమె అక్కడ రోగులకు అందుతున్న వైద్యసేవలను అడిగితెల్సుకున్నారు. పిహెచ్‌సి,సిహెచ్‌సిల్లో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా లేదా అనే విషయాన్ని వైద్యాధికారులను అడిగితెలుసుకున్నారు. ఈ పర్యటనలో ఆమె వెంట మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, పొదిలి రామారావు,ముత్యాల శ్రీరామ్, పసుపులేటి సాల్మన్‌రాజు తదితరులు ఉన్నారు.

# 27వతేదీన విద్యుత్‌సరఫరాకు అంతరాయం

పాయకరావుపేటరూరల్, జూన్ 25 ప్రభాతవార్త

పాయకరావుపేట పట్టణమండల ప్రాంతాలైన ఇందిరాకోలనీ, అ ంబేద్కర్‌నగర్, దుర్గాకోలనీ, దుర్గానగర్, శాంతినగర్, షీలానగర్, ధనిశెట్టినగర్, జివిఆర్‌నగర్, ప్రశాంతినగర్, రాజీవ్‌కోలనీప్రాంతాలలో అలాగే మండలంలోని పిఎల్‌పురం, నామవరం గ్రామాలలోఈనెల 27వతేదీ మంగళవారం విద్యుత్‌సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏపిఈపిడిసిఎల్ అనకాపల్లి డిఈ కెరాజశేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. విద్యుత్‌కండక్టర్ మార్చడం వలన విద్యుత్ మరమ్మతు_లు చేపట్టేందుకు పైన పేర్కొన్న ప్రాంతాలలో 27వతేదీ ఉదయం 7గంటలనుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ విద్యుత్‌సరఫరా నిలిపివేయడం జరగనుందన్నారు. విద్యుత్ వినియోగదారులు ఇందుకు పూర్తిగా సహకరించాలని ఈసందర్భంగా డిఈ కెరాజశేఖర్ కోరారు.

# డిగ్రీకాలేజీ పూర్వవిద్యార్థుల ఆత్మీయసమావేశం



పాయకరావుపేట, జూన్ 25 ప్రభాతవార్త

పాయకరావుపేట, తుని డిగ్రీ పూర్వ విద్యార్థుల ఆత్మీయసమావేశం ఆదివారం డిగ్రీకాలేజీలో జరిగింది. ఈసమావేశంలో విద్యార్థులు తాము చదివేసమయంలో జ్ఞాపకాలు నెమరువేసుకుని ఒకరికొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. తమకు విద్యనేర్పిన ఉపాధ్యాయుల దయంతో ఇంతస్థాయికి ఎదిగామని ఉన్నత స్థాయిలో ఉన్న విద్యార్థులంతా తమ అనుభవాలను తోటివిద్యార్థులతో పంచుకున్నారు. ఈకార్యక్రమంలో యాళ్ళవరహాలబాబు, దాడిచెల్లారావు, కెసత్యనారాయణ, మొండివిజయదుర్గారాణి, నీలిమ పాల్గొన్నారు.

# వాహన తనిఖీలను నిర్వహించిన పోలీసులు

రాజవొమ్మంగి, జూన్ 25, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామశివారున ఆదివారం జెడ్డంగి ఎస్ఐ కె.షరీప్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలను నిర్వహించారు. వాహనదారులు ప్రతీ ఒక్కరూ ప్రయాణ సమయంలోరికార్డులు వెంట ఉండాలని ఎస్ఐ అవగాహన కల్పించారు. మైనర్లకు వాహనాలను ఇచ్చి డ్రైవింగ్‌ను ప్రోత్సాహించవద్దని అన్నారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి, ఎపియస్‌పి సిబ్బంది విధులను నిర్వహించారు.

# జనసేన వైఖరి రాష్ట్రంలో ఒకలా.. పాయకరావుపేటలో మరోలా

**జనసేన మద్దత్తుతో ఒకసారి టిడిపిని గెలిపించాం -ఈసారి టిడిపి జనసేనను గెలిపించండి అంటున్న జనసేన నేతలు**
**జనసేనతో టిడిపి సాన్నిహిత్యంగా ఉండే ప్రయత్నం - టిడిపిని దూరం పెడుతున్న జనసేన ఇప్పటికే టిడిపిఅభ్యర్థి అనుకుంటున్న మాజీఎమ్మెల్యేపై జనసేన నాయకులు తీవ్రవిమర్శలు విమర్శలపై స్పందించని టిడిపి నాయకులు**





పాయకరావుపేట, జూన్ 25 ప్రభాతవార్త

టిడిపికి జనసేన మద్దతు ఇచ్చే విషయంలో రాష్ట్రంలో ఒకలాగ పాయకరావుపేటలో మరోలా తయారైంది. టిడిపికి మద్దతు ఇచ్చే ప్రసక్తేలేదని జనసేన నాయకుడు గెడ్డంబుజ్జి ఆధ్వర్యంలో జనసైనికులు ముక్తకంఠంతో చెపుతున్నారు. ఇంకా రాష్ట్రంలో టిడిపితో జనసేన పార్టీకి 95శాతం టిడిపి జనసేన పొత్తుఖరారు అయ్యే అవకాశాలు ఉన్నట్లు అందరూ ఊహిస్తున్నారు. ఈనేపధ్యంలో టిడిపి జనసేన పార్టీలు రాష్ట్రంలో చాలాచోట్ల సఖ్యతగా ఉంటున్నాయి. పాయకరావుపేటకు వచ్చేసరికి జసేనకు తెలుగుదేశంపార్టీమీద వ్యతిరేకత లేనప్పటికీ మాజీ ఎమ్మెల్యే అనితకు తెలుగుదేశం పార్టీ టికెట్ ఇస్తారన్న ప్రచారం జరుగుతుండటంతో అదేస్థాయిలో జనసేన నాయకులు కూడా రియాక్షన్ ఇస్తున్నారు. ఆమెకు టికెట్ ఇస్తే ఎట్టిపరిస్థితులలోనూ పనిచేయమని ఓడిస్తామని జనసేన నాయకులు పబ్లిక్‌గా స్టేట్మెంటు ఇచ్చిన విషయం విదితమే. మాజీ ఎమ్మెల్యే అనితను ఓడిస్తామని రెండుమూడుసార్లు గెడ్డంబుజ్జి చెప్పినప్పటికీ టిడిపి నాయకులు నుండి ఎలాంటి ఎదురుదాడి కౌంటర్లు రాలేదు. అంటే దీన్ని బట్టిచూస్తే టిడిపి రాష్ట్రఅధిష్టానం ఆదేశాలతో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. జనసేనను దూరం చేసుకుంటే పాయకరావుపేటలో టిడిపి గెలవడం అసాధ్యం అనేమాట అందరినోటా వినిపిస్తున్నమాటే. స్వయంగా బండారుసత్యనారాయణమూర్తి ఆయన నోటినుంచే ఈవాఖ్యలు వెల్లువెత్తాయి. టిడిపి ఆవిర్భావంనుండి 2004 వరకూ కంచుకోటగా ఉన్న టిడిపికి 2009 పునర్విభజన తర్వాత కోటకు బీటలు వారాయి. 2009నుంచి 2019 వరకూ జరిగిన 4అసెంబ్లీ ఎన్నికల్లో ఒకసారి కాంగ్రెస్ రెండుసార్లు వైసిపి కేవలం ఒకసారి టిడిపి గెలుపొందింది. 2004వరకూ గ్రామీణ ప్రాంతాలన్నీ తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మలుగా ఉన్నాయి. అయితే వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి తనపథకాలతో గ్రామీణ ప్రాంత ఓటర్లను ఆకట్టుకోవడంతోపాటు 2009లో ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భావంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చిరంజీవి అభిమానులు చిరంజీవి పార్టీవైపు మొగ్గుచూపారు. ఈకారణాలతో 2009నుండి గ్రామీణప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లచీలిక మొదలైంది. ఆచీలిక ఇంకా కొనసాగుతునే ఉంది. టిడిపికి పట్టుకొమ్మలైన గ్రామీణప్రాంతాలు ఎక్కువ భాగం మళ్ళీవైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీవైపే చూస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కాగా పట్టణప్రాంతంలో మాత్రం టిడిపివైపు ఓటర్లు మొగ్గుచూపుతున్నట్లు ప్రచారంజరుగుతుంది. 2014లో జనసేన టిడిపికి సపోర్టు ఇవ్వడం వలన చిరంజీవిఫ్యాన్సు ఓట్లు టిడిపికి ఎక్కువగా పడ్డాయి. గ్రామీణప్రాంతాల్లోకూడా పవన్‌కళ్యాణ్‌కి అభిమానులు ఎక్కువగానే ఉన్నారు. రాజకీయపరంగా వీళ్లలో కొంతమంది వైఎస్సార్‌సిపి అభిమానులు కూడా ఉన్నారు. పవన్‌ను సియం అని ప్రకటిస్తే వైఎస్సార్‌సిపి పార్టీలో ఉన్న అభిమానులుకూడా మార్పువచ్చే అవకాశాలు ఉన్నాయి. లేకపోతే పవన్ టిడిపికి సపోర్టుచేసినప్పటికీ పూర్తిస్థాయిలో ఆయన అభిమానుల ఓటింగ్ ట్రాన్స్ఫర్ అచ్చే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. 2014 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి అనిత సుమారు 2700 మెజార్టీతో గట్టెక్కిన సంగతి తెలిసిందే. 2019 ఎన్నికల్లో జనసేన బిజెపి మద్దతు లేకపోవడంతో వైఎస్సార్‌సిపి గాలి ప్రభంజనంలా వేయడంతో వైఎస్సార్‌సిపి అభ్యర్థి గొల్లబాబూరావు సుమారు 35వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఇవన్నీ పరిశీలిస్తే 2009 పునర్విభజన తరువాత మారిన రాజకీయసమీకరణలు నేపథ్యంలో తెలుగుదేశంపార్టీ బలహీనపడిన విషయం తేటతెల్లమవుతుంది. జనసేన మద్దతు ఇస్తే గాని వైసిపికి గట్టిపోటీ ఇచ్చే అవకాశాలు లేవన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇవన్నీ నిర్ధారించుకున్న టిడిపి జనసేన పట్ల చేస్తున్న వాఖ్యలు పెద్దగా పట్టించుకోకుండా జనసేనతో సఖ్యతగా ఉండాలని వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా జనసేన నాయకులు 2014లో ఒకసారి టిడిపికి జనసేన మద్దతు తెలిపింది. అప్పుడు టిడిపిని గెలిపించాం. ఈసారి 2024 ఎన్నికల్లో టిడిపి జనసేనకు మద్దతు తెలిపి జనసేన అభ్యర్థులను గెలిపించాలని జనసేన కొత్తవ్యూహంతో ముందుకు వెళ్ళేందుకు సిద్ధం అవుతున్నట్లు తెలిసింది. ఈరాజకీయక్రీడారంగంలో ఎవరిది పైచేయి అవుతుందో వేచిచూద్దాం.

# అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత.. ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలి



## అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.నిర్మల

రాజవొమ్మంగి, జూన్ 25, ప్రభాతవార్త

అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, ఐసిడియస్ అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని రంపచోడవరం జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి బి.నిర్మల అన్నారు. ఆదివారం రాజవొమ్మంగి మండలం లాగరాయి గ్రామంలో సిఐటియు జిల్లా నాయకులు పుట్టా రామరాజు జీప్ జాతాను జెండా ఊపి ప్రారంభించారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన జీప్‌జాతా మూడు రోజులు పాటు డివిజన్‌లో అన్ని మండలాల్లో జీప్‌జాతా జరుగుతుందని రామరాజు అన్నారు. లాగరాయి, రాజవొమ్మంగి, జెడ్డంగి, చెరుకుపాలెం మీదుగా జీప్ జాతా సాగింది. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో జిల్లా నాయకురాలు కె.వెంకటలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీలకు గ్రాట్యూటీ, పనికి తగ్గవేతనం, పెండింగ్ వేతనాలను చెల్లించాలని అన్నారు. జిల్లా నాయకురాలు రాణి మాట్లాడుతూ రిటైర్మెంట్ సౌకర్యాలు, వేతనంలో సగం పెన్షను, మినీ అంగన్‌వాడీలు మెయిన్‌కేంద్రాలుగా మార్పు, భీమా సౌకర్యం, పలు డిమాండ్లను వెల్లడించారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు చిన్ని కుమారి, సంతోషి, మంగ, సత్యవేణి, సత్యవతి, వరలక్ష్మి, మంగ, రత్నకుమారి, లక్ష్మి, సునీత పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తండ్రి కూతుళ్లకు గాయాలు

కశింకోట, జూన్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోట సేంటర్లో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంతో తండ్రి కూతురుకు గాయాలయ్యాయి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం విశాఖపట్నం హనుమంతవాక విశాలాక్షి నగర్‌కు చెందిన బల్లంకి నిగేశ్వరరావు.అల్లవరపు సత్యవతి ఇరువురు ఏపి 31 ఆర్.ఎస్ 0341 నెంబర్ గల స్కూటీపై నాతవరం నుండి విశాఖపట్నం వెళ్ళుటకు బయలుదేరారు. ఈ క్రమంలో మార్పు మధ్యలో కశింకోటలో తమ స్కూటి సడన్ బ్రేక్ వేయడంతో అదుపుతప్పి రోడ్డు మీద పడిపోవడంతో బల్లంకి నాగేశ్వరరావు అల్లవరపు సత్యవతిలకు రక్త గాయలయ్యాయి వీరిని స్థానిక పోలీసులు 108లో అనకాపల్లి ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రికి వైద్యం నిమిత్తం తరలించగా అక్కడ ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారని కశింకోట పోలీసులకు తెలిపారు. బల్లంకి నానిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కశింకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


# హిందూ సనాతనధర్మంపై ప్రచారం



గొలుగొండ జూన్ 25, ప్రభాతవార్త

భాతదేశం సనాతనదర్మం హిందూయిజం వర్ధిల్లాలి అనే నానాదంతో ఎఎల్ పురంలో పురవీధులు మారు మ్రోగాయి. చింతపల్లి మండలం ఏర్రబొమ్మల పంచాయితీ గురుభక్తులు హిందూయిజంపై పాకలపాడు గురుదేవుల అశ్రమం పెదబాడ గ్రామం నుండి పాదయాత్రగా ఎఎల్ పురం చేరుకున్నారు. హిందువుగా పుట్టి హిందుయిజం ఏందకు పాటించవు అంటూ జైశ్రీరామ్ నినాదంతో ప్రచారం చేసారు. సనాతనదర్మం మెక్క ప్రాముఖ్యతను వివరిస్తు ఏజెన్సీ గ్రామాల నుండి భభక్తులు తరలిరావడంతో వీధువెట రామనామం స్మరించారు. అలాగే ప్రతీ పౌరుడు తమ హిందూయిజాన్ని చాటాలని దర్మంవైపు నిలవాలని అన్నారు. ఖ యాత్రలో రామానంద స్వామీజీ,ఎఎల్ పురం పెద్దలు,మహిళలు,యువత పది గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# 1983-1988 పూర్వపు విద్యార్థులు ఆత్మీయ కలయిక



గోపాలపట్నం జూన్ 25 ప్రభాతవార్త

సింహాలచం దేవస్థానం సంస్కృతోన్నత పాఠశాల 1983-88 విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన సభ ఆదివారం స్థానిక శ్రీనివాస కల్యాణమండపములో జరిగింది. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులంతా తమకు చదువు చెప్పిన గురువులను సత్కరించారు. ఈ సభను ఉద్దేశించి మాట్లాడిన గురువులు పాఠశాల ప్రస్తుత పరిస్థితి పై ఆందోళన వ్యక్తం చేశారు. ఏడు దశాబ్దాలు చరిత్ర గల పాఠశాల పర్మినెంట్ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలకు వెళ్ళిపోయారని, ప్రస్తుతం కమిటీ టీచర్స్ తో కాలం వెళ్ళబుచుతున్నారని చెప్పారు. ఎయిడెడ్ పాఠశాలగా దేవస్థానం సంస్కృతోన్నత పాఠశాల గుర్తింపునొ కోల్పోయిన నేపథ్యంలో పూర్వవిద్యార్థులంతా దేవస్థానంలో చర్చించి పూర్వవైభవానికి కృషి చేయాలని విశ్రాంత గురువులు సూచించారు. పూర్వ విద్యార్థులు సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు ఐలూరి. రామశాస్త్రి, అధ్యక్షతన జరిగిన సభలో అధ్యక్షుడు సిడగం. రాము ,ఉపాధ్యాక్షులు పాలూరి. నరసింగరావు, నాగలక్ష్మి ప్రధాన కార్యదర్శులు సావిత్రి, పి.శేఖర్ తదితరలు పాల్గొన్నారు. ముందుగా గురువులు టిపి. రామాచార్యులు, ఎం.లక్ష్మినరసింహం, రామచంద్రమూర్తితో పాటు విశ్రాంత సిబ్బంది సూరిబాబు, స్వామి, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు భాను లను పూర్వవిద్యార్థులు సంప్రదాయంగా సత్కరించారు.

# వైద్యులు దేవుళ్లతో సమానం కనిపించిన దేవుడే వైద్యుడు

## పశ్చిమ నియోజకవర్గం సమన్వకర్త ఆడారి

విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త

వైద్యులు దేవుళ్ళతో సమానం కనిపించిన దేవుడే వైద్యుడు అని విశాఖ డైయిరీ చైర్మన్, ఏపిఎంఎస్‌ఎంఈడిసి చైర్మన్, సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. ఆదివారం మధురవాడలో అంగవర్మ తమ్ముడి పిల్లలు ఐకానిక్ డెంటల్ హస్పిటల్ అంగవర్మ ఆధ్వర్యంలో ఆయన ప్రారంభించారు. సమాజంలో కులమత భేదాలకు అతీతంగా సేవాగుణంతో పనిచేసే వారే వైద్యులని ఆయన అన్నారు. మనకి సమాజంలో కనిపించిన దేవుడు ఉన్నాడంటే వారు వైద్యులు మాత్రమే అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి వైద్య రంగానికి పెద్దపీట వేయడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఆరోగ్యశ్రీ , లేని రోగులకు కూడ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. పేదల కష్టాలు తెలిసిన వాడిని కాబట్టి నావంతు సాయంగా ఆడారి తులసిరావు ట్రస్ట్ ద్వారా వైద్య సేవలను కూడా అందించడం జరుగుతుందన్నారు.

# నేడు పాడేరులో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని పర్యటన

## పలుఅభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న మంత్రి రజని



పాడేరు,జూన్ 25,ప్రభాతవార్త

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి,విశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని ఈనెల 26వ తేదీ(సోమవారం) పాడేరులో పర్యటించనున్నారని అల్లూరిసీతారామరాజు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఒక ప్రకనలో పేర్కొన్నారు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని సోమవారం ఉదయం విశాఖపట్నం నుంచి రోడ్డు మార్గంలో అల్లూరి జిల్లా పాడేరు జిల్లా కేంద్రానికి చేరుకుంటారన్నారు.మంత్రి పాడేరు చేరుకుని ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకుంటారు.అమ్మవారి దర్శినం అనంతరం పాడేరు బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో సికిల్ సెల్ అనీమియా నిర్మూలనే లక్ష్యంగా కిట్స్ పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి రజని లాంఛనంగా ప్రారంభించనున్నారు.అక్కడ నుంచి అల్లూరి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని అల్లూరి జిల్లా పరిధిలో ప్రభుత్వ పరంగా గిరిజనులకు అందిస్తున్న వైద్య ఆరోగ్య సేవలు తదితర అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షా సమావేశం మంత్రి రజని నిర్వహించనున్నారు.మధ్యాహ్నం భోజన విరామం అనంతరం పాడేరులో రూ/- 500 కోట్ల రూపాయల వ్యవయంతో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను మంత్రి రజని పరిశీలించనున్నారు.మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు పరిశీలన అనంతర పాడేరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మల్టీస్పెషాలిటీ హస్పటల్ ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వడదల రజని చేతు మీదుగా ప్రారంభించనున్నారు.ఈ కార్యక్రమం అనంతరం మంత్రి రజని పాడేరు నుంచి రోడ్డు మార్గం మీదుగా విశాఖపట్నం బయలుదేరి వెళ్లనున్నారు.మంత్రి రజని అధికారిక కార్యక్రమాలు వాతావరణంలో మార్పులు దృష్ట్యా సోమవారం ఉదయం 8 గంటలకే పాడేరు చేరుకోనున్నారని వైసిపి వర్గాలు పేర్కొన్నారు.మంత్రి రజని పర్యటన ఏర్పాట్లు అధికారులు,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి చేస్తున్నారు.

# ప్రమాదంలో బయటపడిన అక్రమ గంజాయి రవాణా అయిల్ ట్యాంకర్‌ను ఢీ కొన్న గంజాయి స్మగ్లర్ల కారు

**కారును విడిచిపెట్టి పరారయినా స్మగ్లర్లు: 400 కేజీలు గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు: కారును స్టేషన్‌కు తరలింపు**



పాడేరు,జూన్ 25,ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీ నుంచి ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో మహేంద్ర ఎక్స్‌యువి కారులో నాలుగు వందల కేజీలు గంజాయి ప్యాకెట్లుతో మైదానం ప్రాంతానికి వెళుతున్న కారు పాడేరు ఘాట్ అమ్మవారి పాదాలు సమీపంలో ఉన్న పోతురాజు గుడి మలుపు వద్ద ఎదురుగా వస్తున్న అయిల్ ట్యాంక్ లారీని ప్రమాదపుశాత్తు కారు ఢీ కొంది. అయితే ఈ ప్రమాదంలో కారు ముందు భాగం నుజ్జు నుజ్జు కాగా అక్కడ నుంచి కారును తీసుకువెళ్లడానికి గంజాయి స్మగ్లర్లు ప్రయత్నించినా కారు కదలకపోవడంతో స్మగ్లర్లు కారు ను అక్కడ సంఘటనా ప్రదేశంలో విడిచిపెట్టి అక్కడ నుంచి పరారయ్యారు. దీంతో ట్యాంకర్ లారీ ముందు భాగం ధ్వంసం కాగా ఏం చేయాలో లారీ డ్రైవర్‌కు తెలియక వెంటనే పాడేరు పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు.దీంతో పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు, సిబ్బందితి ప్రమాద సంఘటన ప్రదేశానికి చేరుకున్నారు.దీంతో కారును పరిశీలించగా కారులో వెనుక సీట్లో 400 కేజీలు గంజాయి ప్యాకెట్లు లభ్యమయ్యాయి.ప్రమాదానికి గురైన కారు మహారాష్ట్రం చెందిన కారుగా పోలీసులు గుర్తించారు.ప్రమాదానికి గురైన కారు ఎపి31 సిఈ 6567 నంబర్ గల రిజిస్ట్రేషన్‌తో ఉండగా ఈ కారులో మరి కొన్ని నంబర్ ప్లేట్లు ఉండటం గమనార్హం. అక్రమ గంజాయి రవాణాపై అలాగే ప్రమాదంపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్టు పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు పేర్కొన్నారు.



# జనసేనతో బిజెపి పొత్తు

5వ పేజీ తరువాయి

కనిపిస్తుందని, తెలుగు రాష్ట్రాలపై స్పెషల్ ఫోకస్ పెట్టామని ఆయన వెల్లడించారు. తెలంగాణలో తామే ప్రధానపాత్ర వహిస్తున్నామని చెపా ్ప్రరు. స్వాతంత్ర ్యంను కాలరాయడానికి కాంగ్రెస్ పార్టీ చేసిన దుర్మార్గ పని ఆనాటి ఎమర్జెన్సీ అని గుర్తుచేసారు. స్వతంత్రంగా నడిచే మీడియాపై ఏపిలో వేధింపులు కొనసాగుతున్నాయని, ప్రజాస్వామ్య వ్యతరేక ధోరణి ఎపిలో ఉందన్నారు. మీడియాపై దాడులు అనేక రూపాల్లో కొనసాగుతున్నాయని, ఇది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమన్నారు. 2024 ఎన్నికల్లో దక్షిణాధిలో అధిక సీట్లు సంపాదిస్తామని, ఎపిలో 20 సీట్లు ఖాయమని ఆయన జోష్యం చెప్పారు.

# పెంచిన విద్యుత్ చార్జీలను రద్దుచేయాలని 30న విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద నిరసన

5వ పేజీ తరువాయి

విద్యుత్ చార్జీలు పెంచిన ప్రభుత్వం తాజాగా నాల్గోసారి కూడా కొత్తభారం మోపిందని ఆవేదన వ్యక్తం చేసారు. కేంద్ర ప్రభుత్వం తాజా ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్రప్రభుత్వం నెలనెలా ట్రూ అప్ విధానాన్ని మే నెల నుంచే అమల్లోకి తీసుకురావడంతో జూన్ నెలలో ప్రతి వినియోగదారుడికి ఇంట్లో కరెండు వాడుకోకున్నా షాక్‌కొట్టేలా బిల్లులు వచ్చాయని ఎద్దేవా చేసారు. విద్యుత్ నియంత్రణ మండలి అనుమతి లేకుండానే డిస్కంలు నేరుగా వినియోగదారులపై భారాలు మోపవచ్చని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలకుఏపి ప్రభుత్వం ఆమోదం తెలపడంతో ఈ చార్జీల వసూళ్ళు మొదలయ్యాయన్నారు. ఇందులోభాగంగానే ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో యూనిట్లు 40 పైసలు చొప్పు కొత్త భారాని ్న వినియోగదారులపై మోపి వసూలు చేస్తున్నాయి. మే నెలకు సంబంధించిన బిల్లుల్లో కొత్తగా కిసిన చార్జీల కోణంగానే సాధారణం కన్నా రెండింతలు అధికంగా బిల్లులు వచ్చాయన్నారు. తక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలను,ట్రూఆప్,, సర్‌చార్జీలు, సర్దుబాటు రద్దుచేయాలి. లేకుంటే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు ఎం.పైడిరాజు, ఎం.జగ్గునాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎ.మహేస్, మూర్తియాదవ్, కాంగ్రెస్ పార్టీజిల్లా అధ్యక్షుడు జి.గోవిందరాజు, సిపిఐఎంఎల్‌నాయకుడు కొండయ్య, టిడిపి రాష్ట్రకార్యదర్శి ఎ.మహేష్ తదితర అనేక మంది పెద్దలు పాల్గొని ప్రసంగించారు.

# సత్ప్రవర్తనతో మెలగాలి

(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)

సత్ప్రవర్తనతో మెలగాలని, ప్రజాశాంతికి భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని విశాఖ పోలీసులు రౌడీ, సస్పెక్ట్ షీటర్లను హెచ్చరించారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా. సిఎం. త్రివిక్రమ వర్మ ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్లలో రౌడీషీటర్లకు, సస్పెక్ట్ షీటర్లకు ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో మెలగాలని, ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమన్నారు. ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ శాఖ ఆదేశాలను, సూచనలను పెడచెవిన పెట్టే ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే వారిపై పీడీ యాక్ట్ అమలుపరుచుట, నగర బష్కిరణ విధించడం జరుగుతుందన్నారు.

**నేరస్తుల కదలికలపై దృష్టి సారించండి : సీపీ త్రివిక్రమ వర్మ**

నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న రౌడీలు, సస్పెక్టులు, పాత నేరస్తుల కదలికలపై దృష్టి సారించాలని విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ పోలీసు అధికారులను ఆదేశించారు. నేరస్తులతో సన్నిహితంగా వుండే వ్యక్తుల వివరాలు, వారి జీవనోపాధి ఇతర సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. వారు కలుస్తున్న వ్యక్తులపై నిఘా వుంచాలన్నారు. షీటర్లు నేరం చేసే అవకాశం ఉన్నదా, లేదా అన్న సమాచారాన్ని తెలుసుకోవాలని, ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై పీడీ యాక్ట్ అమలుపరుచుట, నగర బహిష్కరణ వంటి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారికి తెలియజేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# అమెరికాలో సైతం గ్రామీణ ప్రాంతాల్లో (కౌంటీలు) వైద్యుల కొరత

5వ పేజీ తరువాయి

ఉండడం పెద్ద లోపంగా ప్రభుత్వాధికారులు గుర్తించారు. నగరపట్టణ ప్రాంతాల ప్రజలతో పోల్చితే గ్రామీణ కౌంటీల్లోని జనానికి గుండె జబ్బులు, క్యాన్సర్ దీర్ఘకాలిక శ్వాసకోశ సమస్యలు అన్ని రకాలు స్ట్రోకులు ఎక్కువ పీడిస్తున్నాయని అనేక సర్వేలు చెబుతున్నాయి. అగ్రరాజ్యానికి సంబంధించిన ఈ సమస్య గురించి ఇక్కడ వివరించడానికి కారణాలు లేకపోలేదు. ఇండియాలో పల్లె ప్రాంతాల్లో వైద్యుల సంఖ్య బాగా తక్కువే ఏపీలో కొత్త పరిష్కారం. వైద్య కళాశాలల సంఖ్య డాక్టర్ల సంఖ్య ఈ మధ్యనే పెరుగున్న భారతదేశంలోనూ ఆంధ్రప్రదేశ్ లోనూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు తగినంత మంది వైద్యులు అందుబాటులో లేక కొన్ని దశాబ్దాలుగా ఇబ్బంది పడుతున్నారనేది కూడా అందరికీ తెలిసిన విషయమే ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా ప్రజారోగ్యానికి మున్నెన్నడూ కనీవినీ ఎరగని రీతిలో ప్రాధాన్యం ఇచ్చారు. దివంగత జననేత డాక్టర్ ఎస్ రాజశేఖరరెడ్డి 2004 వరకూ ఐదేళ్లకు పైగా సాగిన ఆయన పాలనా కాలంలో రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలందరికీ వైద్య సౌకర్యాల కోసం విశేష కృషి చేశారు. వైఎస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్ల పోస్టులు పెద్ద సంఖ్యలో ఆయన ప్రభుత్వం భర్తీ చేసింది 108 వంటి అత్యవసర వైద్య సేవలతో పాటు పేదలు బడుగు వర్గాల కోసం ఉచిత వైద్యానికి ఆరోగ్య శ్రీ పథకం రూపొందించి పకడ్బందీగా అమలు చేశారు. నవ్యాంధ్రలో నాలుగేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాజన్న మార్గంలో పయనిస్తూ గ్రామీణ ప్రాంతాల వైద్య ఆరోగ ్య అవసరాలకు ఎక్కువ నిధులు కేటాయిస్తోంది. అనేక వ్యాధులను ఆరోగ్య శ్రీ పరిధిలోకి తీసుకొచ్చింది. వీటన్నింటికీ తోడు ఈ ఏడాది ఏప్రిల్ నుంచి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్యులు తగినంత సంఖ్యలో అందుబాటులో ఉండేలా చేయడానికి కొత్తగా ఫ్యామిలీ డాక్టర్ పథకం ప్రవేశపెట్టింది. ఈ వినూత్న వైద్య-ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమం పూర్తిస్థాయిలో అమలయ్యే నాటికి పల్లెల్లో ప్రజలందరికీ డాక్టర్లు పిలిస్తే పలికే మంచి రోజులొస్తాయి 10,032 డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్కుల ద్వారా పనిచేసే వైద్యుల సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ప్రజారోగ్య సంరక్షణలో దేశంలోని అన్న రాష్ట్రాలకూ ఆంధ్ర రాష్ట్రం ఆదర్శప్రాయంగా నిలుస్తుంది వైద్యులే స్వయంగా పల్లె ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి జనం ఆరోగ్యం గురించి వాకబు చేసి వైద్య సహాయం అందిస్తే గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తెలుగునాట సాకారమౌతుంది అప్పుడు అమెరికా విశ్వవిద్యాలయాలు సైతం ఏపీ వచ్చి ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలను అధ్యయనం చేయాల్సిన పరిస్థితులు వస్తాయి.

# జగన్ వెంటే జనం...

## రాష్ట్రంలో మళ్లీ వైసీపీ ప్రభంజనం -రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి



అనకాపల్లి, జూన్ 25, ప్రభాతవార్త

అడగకుండానే పేదలకు సంక్షేమ పథకాలను అందించి జగన్మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబంలోనూ సొంత మనిషిగా నిలిచిపోయారని జనమంతా ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి వెంటే ఉన్నారని వచ్చే ఎన్నికలల్లో వైసీపీ ప్రభంజనం కొనసాగుతుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. అనకాపల్లి మండలం రేబాక గ్రామంలో ఆదివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ప్రభుత్వం పథకాలను లబ్ధిదారులకు అందజేసి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందజేసి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి పథకాలందరని వారు తమ సమస్యలను మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకురాగా వచ్చేనెలలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తామని అందులో అర్హులందరికీ పథకాలు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. అనకాపల్లి నియోజకవర్గానికి చెందిన అగ్రిగోల్డ్ బాధితుల సంఘం నాయకులు మంత్రి అమర్నాథ్‌ని కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నారు. అనకాపల్లి నియోజకవర్గానికి చెందిన అగ్రిగోల్డ్ బాధితులకు సుమారు 60కోట్ల రూపాయలు రావాలని వారు తెలియజేశారు. దీనిపై తాను ప్రభుత్వంతో మాట్లాడతానని మంత్రి హామీ ఇచ్చారు.ఎస్సీ కాలనీలో ధోబీ ఖానా నిర్మించాలని కోరారు. అవసరమైన స్థలాన్ని పరిశీలించాల్సిందిగా మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే మంత్రి అమర్నాథ్ అతనికి బ్యాటరీ వాహనం ఇవ్వాలని ఆదేశించారు. స్థానిక సచివాలయం సమీపంలోని ఇటీవల కొన్ని పాకలను అధికారులు తొలగించారు. వాటి స్థానే స్థలాలు ఇప్పించాలని స్థానికులు మంత్రి ని కోరగా దీనికి పాత రేబాక ప్రాంతంలో మరో పదిమంది కూడా ఇటువంటి సమస్యను ఎదుర్కొంటున్నారు వీరికి కూడా ఇళ్ల స్థలాలు వేరేచోట మంజూరు చేయాలని మంత్రి ఆదేశించారు. ఇది ఇలా వుండగా 15లక్షల రూపాయలతో నిర్మించిన కాలువలను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ఆదివారం నాటి గడపగడపకు మనప్రభుత్వ కార్యక్రమానికి 1, 14 క్లస్టర్ కు సంబంధించిన వాలంటీర్లు హాజరుకాకపోవడం పట్ల మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజల చొరవతో అనకాపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామని ప్రజలు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మళ్లీ చేయూత నిస్తే రాష్ట్రంతలో అనకాపల్లి నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తానని చెప్పారు. ప్రజల ఇబ్బందులును గ్రామ అభివృద్ధికి చేట్టాల్సిన కార్యక్రమాలను తమన ప్రభుత్వం మాత్రమే గుర్తించందని అందుకే అనకాపల్లి నియోజకవర్గం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసికుందని చెప్పారు. జరుగుతున్న అభివృద్ధికి చూసి ఓర్వలేని టీడీపీ నాయకులు బస్సు యాత్రల పేరుతో ప్రజలను తప్పుతోవ పట్టిస్తున్నారని అమర్నాథ్ విమర్శించారు. జనం మేల్కోకపోతే భారీ నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు.ఎవరి ప్రభుత్వంలో పేదల జీవితాలు బాగుపడ్డాయో బేరీజ వేసుకొని రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలని ఆయన సూచించారు. ఎన్నికల మేనిఫెస్టోను ఇచ్చిన హామీలను చెత్తబుట్టలో పడేసిన తెలుగుదేశం ప్రభుత్వానికి మేనిఫెస్టోని భగవద్గీతగా భావించి ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు తేడా తెలుసుకుని జనం విజ్ఞత తో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు భీశెట్టి సత్యవతి, అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొర్లి సూరిబాబు, రేబాక సర్పంచ్ మార్పూరు సన్యాసమ్మ ఎంపీటీసీ మంత్రి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సేవలకై గడపగడపకు తిరిగే నిరంతర వాలంటీర్ అవంతి అంటున్న స్వాతంత్ర్య నగర్ ప్రజలు



విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త

మిగతా రోజుల్లో ఉద్యోగులు అందుబాటులో లేకపోతున్నాం మాకోసం ఆదివారం నాడు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించాలని కోరడంతో ఆదివారం నాడు కూడా ప్రజలు శ్రేయస్సు విషయంలో వెనుకడుగు వేయని అవంతి మండే ఎండల్లో కూడా ప్రజలు వద్దకు వెళ్ళి వారితో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. తమ సమస్యలు వినతులు రూపంలో అందించుటకై అపార్మెంట్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని సమస్యలు క్షుణంగా విని సంబంధిత అదికారులు కు ఆదేశాలు జారీ చేసిన అవంతి పర్యటనలో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు స్వాతంత్రనగర్ 1 సచివాలయం పరిధిలో మొదటి రోజు 450ఇళ్ళు కు వెళ్లి వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనపై ప్రజలు కు వివరించి ప్రచారం చేయడం జరిగింది.



జగన్మోహన్‌రెడ్డిపరిపాలనపై ప్రజలు అభిప్రాయం అడగగా వాలంటీర్లు సచిఆలయం సిబ్బంది ద్వారా వివక్ష చూపని పాలన బాగుంది అని సంతోషంతో వ్యక్తం చేశారు. అవంతి శ్రీనివాసరావు లబ్దిదారులతో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ప్రజలకు మంచి చేస్తామని హామీలు ఇచ్చి గెలిచి అధికారం పొందాక హామీలు మరిచి తమ పదవులు కాపాడుకోవడమే ధ్యేయంగా ఉంటే వైసీపీ ప్రభుత్వం గెలిచాక పేద మధ్యతరగతి బుడుగు బలహీనుల వర్గాల వారికి వివక్ష చూపని పాలనకు శ్రీకారం చుట్టి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా పనిచేసారని పేదలకు మంచి చేయడానికి కావల్సింది పెద్ద వయసు అనుభవం కాదు పెద్ద మనసు ఉండాలని అది ముఖ్యమంత్రి కి ఉందని ఇప్పుడు పేదలకు పెత్తందారులకు మధ్య యుద్ధం జరుగుతుందని ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా అంతిమ విజయం జగనన్నదే అని ప్రజలంతా సంపూర్ణ నమ్మకంతో ఉన్నారని రాబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తు కు ఓటేసి గెలిపించాలని కోరారు. భారత్‌నగర్-కృష్ణానగర్-ఆదిత్య నగర్ లో దీర్ఘకాలిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడుగుగా అవంతి దృష్టికి పెట్టిన దీర్ఘకాలిక సమస్యలు డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని , మరమ్మత్తులు చేపట్టాలని సిసి రోడ్లు మరమ్మత్తులు చేపట్టాలని సమస్యలువిన్న త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులు కు అవంతి ఆదేశాలు జారీ చేయడంజరిగింది. ఈకార్యక్రమంలో జీవీఎంసీ వైసీపీ శ్రేణులు సచివాలయం కన్వీనర్ లు గృహ సారధులు, ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పదో వార్డులో సురక్ష సర్వే



ఆరిలోవ, జూన్ 25, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సురక్ష సర్వేలో భాగంగా ఆదివారం స్థానిక 10వ వార్డు 28, 33వ సచివాలయంలో సచివాలయ కన్వీనర్లు బీజపు పైడిరాజు, చింతా శ్రీను, రజనీ రెడ్డి. బి.శారద, జయశ్రీ ఆధ్వర్యంలో సురక్ష సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్, వార్డు ఇంచార్జు జగ్గపిల్ల అప్పలరాజు హాజరయ్యారు. అనంతరం కన్వీనర్లతో కలిసి ప్రతి గడపకు వెళ్ళి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అగర్వాల్ మహాసభ పేదలకు వితరణ



జగదాంబ, జూన్ 25,ప్రభాతవార్త

సేవ కార్యక్రమాల్లో ముందుండే అగర్వాల్ మహాసభ తాజాగా దుప్పట్లు పంపిణీ చేసింది. అగర్వాల్ మహాసభ విశాఖపట్నం, భువనేశ్వర్‌కు చెందిన సత్యనారాయణ అగర్వాల్‌తో కలిసి తాటిచెట్లపాలెంలో ఈ సేవ కార్యక్రమాన్ని చేపట్టింది. 134 కుటుంబాలకు సరస్వతీ దేవి చేతుల మీదుగా బిస్కెట్ ప్యాకెట్లు, దుప్పట్లు, దోమతెరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అలూరి సీతారామరాజునగర్ ఎస్టీ సంక్షేమ సేవ సంఘం కార్యకర్తలు, అగర్వాల్ మహాసభ అధగేక్షుడు బిజేంద్రకుమార్ గుప్తా, చాంద్‌మాల్ అగర్వాల్, బిజయ్‌అగర్వాల్, సంజయ్ తికమానియా, కిషన్ అగర్వాల్, అశోక్‌కుమార్ అగర్వాల సంజయ్ అగర్వాల్, కేశవ్ అగర్వాల్ పాల్గొన్నారు.

## వైయస్సార్ కప్-2023ని ఆవిష్కరించిన మాజీ మంత్రి ముత్తంశెట్టి



విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త

మారుతి బాక్సింగ్ క్లబ్ వ్యవస్థాపకులు వంకాయల మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న వైయస్సార్ కప్ బాక్సింగ్ ఓపెన్ ఛాంపియన్‌షిప్ మెమొంటో ను మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అవంతి శ్రీనివాస్ ఆదివారం క్యాంపు ఆఫీసులో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈతరం యువత క్రీడల పట్లమక్కువ చూపడం ఎంతో విశేషమన్నారు. మారుతి బాక్సింగ్ క్లబ్ ద్వారా యువతో క్రీడా స్ఫూర్తి పెంపొందించడం శుభపరిణామమని అన్నారు. ఈపోటీలు జూలై 7, 8, 9, తేదీలలో మధురవాడ చంద్రపాలెం ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో ద్రోణాచార్య అవార్డు గ్రహిత ఐ వెంకటేశ్వరరావు, జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి అప్పలరెడ్డి, పల్లి రామకృష్ణారెడ్డి పిళ్ళ సత్యనారాయణ, బంగారు ప్రకాష్, పసుపులేటిగోపి, బైపిల్లి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ నార్త్ ఈస్ట్ ప్రగతికి కృషి చేస్తాం



జగదాంబ, జూన్ 25, ప్రభాతవార్త

విశాఖపట్నం నార్త్ ఈస్ట్ లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం బీచ్‌రోడ్డు దరి అంబికా సీగ్రీన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్స్‌క్లబ్ గవర్నర్ ఎం.ఉషారాజు హాజరై నూతన కార్యవర్గాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ లయన్స్‌క్లబ్‌నార్త్ ఈస్ట్ ద్వారా మంచిసేవా కార్యక్రమాలు నిర్వహించి సంస్థను అభివృద్ధి పథంలో నడిపిం చాలన్నారు. తదుపరి నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. 2023-2024కి గాను నార్త్ ఈస్ట్ లయన్స్‌క్లబ్ అధ్యక్షునిగా సిహెచ్ కాశీవిశ్వనాథ్, కార్యదర్శిగా జి.జయశ్రీనివాస్, కోశాధికారిగా పివిఎన్ మూర్తిలచే పూర్వ గవర్నర్ డాక్టర్ విఎస్‌విడి శివప్రసాద్ ప్రమాణస్వీకారం చేయించారు. ఎన్నికైన నూతన కార్యవర్గం సభ్యులందరి సహకారంతో లయన్స్‌క్లబ్ నార్త్ ఈస్ట్ ప్రగతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. వీరితో పాటు ఎంజెఎఫ్ సిహెచ్ కృష్ణమూర్తి సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మనోజ్ వైభవ్ జెమ్స్ అండ్ జ్యూయలర్స్ అధినేత గ్రంధి మనోజ్ కుమార్ జయంతి కార్యక్రమాలు

విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త

మనోజ్ వైభవ్ జెమ్స్ అండ్ జ్యూయలర్స్ లిమిటెడ్ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత గ్రంధి మనోజ్ కుమార్ 57వ జయంతిని పురష్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం ఆ సంస్థ పలు ఉద్యోగ సంక్షేమ సామాజిక కార్యక్రమాలను చేపట్టిన ఈ సందర్భంగా సామాజిక సేవలో భాగంగా ఎ.ఎస్ రాజా వాలంటరీ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదానం శిబిరంలో సుమారు 93 మందికి పైగా ఉద్యోగులు రక్తదానం చేశారు. మ్యాక్సి విజన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐ-క్యాంప్‌లో ఉచిత కంటి తనిఖీ సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిసిపి లా అండ్ అర్డర్ వి.విద్యాసాగర్ నాయుడు ఆయన భార్య భవ్యావిద్యాసాగర్ నాయుడు, రక్తదానం, ఐ-క్యాంప్ ఉచిత కంటి తనిఖీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వి.విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ మనోజ్ వైభవ్ జెమ్స్ జ్యూయలర్స్ లిమిటెడ్‌కే కాకుండా విశాఖలో అనేకమంది వ్యాపారులకు స్ఫూర్తిదాయకం మార్గదర్శకంగా నిలిచారని అద్భుతమైన బంగారు ఆభరణములు, డిజైన్‌లు, అత్యున్నత కస్టమర్ సేవలతో పాటు ఉద్యోగుల సత్‌ప్రవర్తన, చిరునవ్వులతో వారు అందించే సాదర స్వాగతం స్నేహపురిత సేవా వాతావరణం కస్టమర్‌ల ఆదరణను చూరగొనడం అభినందనీయమని అన్నారు. తమ అధినేత జయంతిని పురష్కరించుకుని ఎంతోమంది ప్రాణాలను కాపాడే రక్తదాన శిబిరాన్ని ఉద్యోగుల ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం వైభవ్ జ్యూయలర్స్ కార్పొరేట్ సామాజిక సేవ పట్ల వారి అంకితభావాన్ని తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్‌పర్సన్ భారత మల్లికా రత్నకుమారి, సంస్థ హోల్‌టైమ్ డైరెక్టర్ సాయి కీర్తన, సిఒఒ రఖాల్, కంకటాల మల్లిక్, వైభవ్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షపై మంత్రి అమర్నాథ్ సమీక్ష



అనకాపల్లి, జూన్ 25, ప్రభాతవార్త

వచ్చే నెల ఒకటో తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి రానున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి అనకాపల్లి నియోజకవర్గంలో చవేట్ట వలసిన కార్యాచరణపై రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆదివారం సచివాలయం సిబ్బంది అధికారులతో చర్చించారు జూలై 1వ తేదీన తుమ్మపాల, కోడూరు సచివాలయంపరిధిలో గ్రామ సభలు నిర్వహించాలని దీనికి సంబందించిన సిబ్బంది అన్ని వివరాలతో సిద్ధంగా ఉండాలని మంత్రి అదేశించారు. అలాగే గ్రామ సభకు వారం రోజుల ముందు జగనన్న సురక్ష యాప్ అందుబాటులోకి వస్తుందని సచివాలయం సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి అర్హులైన వారికి అందాల్సిన సంక్షేమపథకాలకు సంబంధించి వివరాలను ఈ యాప్ ద్వారా అప్లోడ్ చేయాలని మంత్రి అమర్నాథ్ సూచించారు. సోమవారం సాయంత్రం నాలుగు గంటలకి సచివాలయ సిబ్బంది అధికారులతో తాను వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని అమర్నాథ్ చెప్పారు.

## కనకదుర్గ ఫంక్షన్ హాల్‌లో మెగా రక్తదాన శిబిరం

### డాక్టర్ బొడ్డేపల్లి రఘు ముందస్తు జన్మదిన వేడుకలు



విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త

జనసేన పార్టీ డాక్టర్స్ సెల్ చైర్మన్ సురక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ బొడ్డేపల్లి రఘు ముందస్తు జన్మదిన వేడుకల్లో భాగంగా ఆదివారం మాధవధార కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో మెగా రక్తదాన శిబిరాన్ని అభిమానులు లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ సమాజహితమే ధ్యేయంగా బొడ్డపల్లి రఘు మందస్తు జన్మదిన వేడుకలు పలు స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలు మధ్య నిర్వహించుకోవడం హర్షనీయమని కొనియాడారు. డాక్టర్ బోడ్డేపల్లి రఘు మాట్లాడుతూ తను జన్మదిన వేడుకలను అభిమానులు, కార్యకర్తలు, వీర మహిళలు సేవా కార్యక్రమాలు ద్వారా నిర్వహించడం ఎంతో సంతృప్తినిస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న రక్తకొరత తీర్చేందుకు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు తన ముందస్తు జన్మదిన వేడుకల్లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సుమారు రెండు వందల మందికి పైగా స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయుకులు సంకువెంకటేశ్వరరావు, కందుల నాగరాజు, బీశెట్టి గోపి కృష్ణ, పెతకం శెట్టి శ్యాంసుందర్ గవర సోమశేఖర్, ప్రభ క్రికెట్ అకాడమి చైర్మన్ ప్రభాకర్, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ పప్పల రామ్మోహన్‌రావు, వీర మహిళలు, పిన్నింటి పార్వతి ఎడ్లపల్లి కల యజ్ఞశ్రీ,నందిత, శాలిని అధిక సంఖ్యలో మహిళలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## వివి రమణ శత జయంతి వేడుకలు



అనకాపల్లి, జూన్ 25, ప్రభాతవార్త


కీర్తిశేషులు విల్లూరి వెంకటరమణ బీసీ ప్రయోజనాల కోసం ఎంతో కష్టపడి అధికారులను ఒప్పించి గవర సామాజిక వర్గానికి చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు రిజర్వేషన్ అవకాశాలు కల్పించారని అలాగే తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీని స్థాపించారని రైతులకు వ్యయసాయి పెట్టుబడితో షుగర్ ఫ్యాక్టరీని స్థాపించారని రైతులకు వ్యవసాయ పెట్టుబడి నిమిత్తం సహకార రంగంలో శ్రీ గౌరి పిఏసిఎస్ బ్యాంకును నెలకొల్పి రైతులకు ఉపయోగపడే విధంగా వారి కృషి చేశారని బ్యాంకు దినదిన అభివృద్ధి చెంది డిపాజిట్లు సేకరించి బంగారంపై రుణాలకు అవకాశం కల్పించారనిఆ మహానీయుని సేవలు గుర్తించి వివి రమణ తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీగా పేరు మార్చారు. శత జయంతి ఉత్సవాలు చేసుకోవడం మన అందరి బాధ్యత అని అతని జయంతి ఉత్సవాలు చేసుకోవడం మన అందరి బాధ్యత అని అతని ఆశయ సాధన కోసం రైతాంగ సమస్యలపై నిరంతరం తెలుగుదేశం పార్టీ ఉందని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పారీ పార్లమెంట్ అధ్యక్షుడు బుద్ధ నాగజగదీష్ రావు అన్నారు.

## భవిష్యత్ గ్యారెంటీ బస్సు యాత్రపై విస్తృత స్థాయి సమావేశం

5వ పేజీ తరువాయి

మినీ మేనిఫెస్టోను విడుదల చేశారు. సంక్షేమ పథకాలకు అద్యంపోసిన వ్యక్తి అన్న ఎన్‌టీఆర్ అని అన్నారు. మినీ మేనిఫెస్టో పై కొందరు కామెంట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో సంపద సృష్టించి మరెన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలి అనేదే పార్టీ ధ్యేయం. విశాఖ అంటే ప్రశాంతతకు మారుపేరు అని పేర్కొన్నారు. అధికార పార్టీ ఎంపీకే విశాఖలో రక్షణ లేకుండా పోయిందన్నారు. నగరంల మధ్యలో ఎంపీ కుటుంబాన్ని మూడు రోజులు వారి సొంత ఇంట్లో నిర్బంధించారు, ఎంపీ కుటుంబంకు ఎదురైన సంఘటనతో సీఎం జగన్మోహన్‌రెడ్డి విశాఖ రాకను విరమించుకుంటారు అని తెలిపారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి విశాఖకు రారు అని నేను భావిస్తున్నాను అని, విశాఖలో ఎంపీ కుటుంబాన్ని కిడ్నప్ చేస్తే డిజిపి ప్రెస్ మీట్ పెట్టి నగరంలో శాంతిభద్రతల అదుపులో ఉన్నాయి అని అంటున్నారు. సిఐడి చీఫ్ ప్రక్క రాష్ట్రంలో ప్రెస్ మీట్ పెట్టి నోటికివచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఖచ్చితంగా రానున్న ఎన్నికలలో టీడీపీని గెలిపించుకోవలసిన అవసరం ఉందన్నారు. విశాఖ పార్లమెంట్ పరిధిలో బస్సు యాత్రను విజయవంతం చేయాలి మినీ మేనిఫెస్టోతోనే వైసీపీ బెంబేలెత్తుతుందన్నారు. విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ జూన్ 27 నుంచి జూలై 1వ తేదీ వరకు విశాఖ పార్లమెంట్ పరిధిలో భవిష్యత్తుకు భరోసా బస్సుయత్ర అని అన్నారు. 27వ తేదీన గాజువాక నియోజకవర్గం లో బస్సు యాత్రలో నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ప్రస్తుతం అనకాపల్లి జిల్లాలో బస్సు యాత్ర విజయవంతంగా సాగుతుందన్నారు. మినీ మేనిఫెస్టో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఎమ్మెల్సీ దువ్వరపు రామారావు మాట్లాడుతూ సంపద సృష్టించడం చంద్రబాబు నాయుడుకు తెలుసు, రాష్ట్రంకి అనేక పరిశ్రమలు తీసుకువచ్చి ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేశారు. 11లక్షల కోట్లు అప్పు సీఎం జగన్మోహన్‌రెడ్డి చేశారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు చేసిన అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రజలలోకి ఎన్నికల సమయంలో తీసుకువెళ్లలేకపోయము అని చంద్రబాబు చేసిన అభివృద్ధిని ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలి అని విశాఖ పార్లమెంట్ పరిధిలో బస్సు యాత్రను దిగ్విజయంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జిలు గండి బాబ్జీ, కోళ్ల లలితకుమారి, కోరాడ రాజబాబు, ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, రాష్ట్ర కమిటీ నాయకులు ఎండీ నజీర్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పిలా శ్రీనివాసరావు, చిక్కల విజయ్ బాబు, కోళ్ల రాంప్రసాద్, బొండా జగన్, లోడగల కృష్ణ ఒంట నూకరాజు అరేటి మహేష్, కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, గొల్ల గాని వీరరావు బుజ్జి, గొలగాని పోలారావు, పైలా ముత్యాల నాయుడు, రాజమండ్రి నారాయణ, మెల్లి లక్ష్మణ వాండ్రాసి అప్పలరావు, ఈతలపాక సుజాత, బొడ్డేపల్లి లలిత పల్ల ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## ట్రామా, ఎమర్జెన్సీ, అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్‌పై కేర్ వర్క్‌షాప్



జగదాంబ, జూన్ 25, ప్రభాతవార్త

కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ట్రామా, ఎమర్జెన్సీ, అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్‌లో పలు విభాగాలకు చెందిన వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాప్‌నకు ముఖ్యఅతిధిగా నగర పోలీస్‌కమిషనర్ సిఎం త్రివిక్రమ్‌వర్మ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. గౌరవ అతిధులుగా డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి.జదీశ్వరరావు, ఆంధ్ర మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డా.జి.బుచ్చిరాజు,కెజిహెచ్ సూపరింటెండెంట్ డా.పి.శివానంద్ హాజరయ్యారు. డా.త్రివిక్రమ్‌వర్మ మాట్లాడుతూ ప్రమాదాల కట్టడికి అవగాహన త్యంత అవసరమని అన్నారు. ప్రమాదం ఏదైనా సరైన అవగాహనతో ప్రాణనష్టం కలగకుండా నియంత్రణచేయవచ్చని తెలిపారు. ఇటువంటిసదస్సును ఏర్పాటుచేసిన కేర్ హాస్పిటల్స్ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలు కంపెనీల ప్రతినిధులకు పాటించాల్సి నభద్రత పరమైన ఏర్పాట్లపై పలు సూచనలు చేసారు.స్వయంగా వైద్యులు కావడం వల్ల ప్రాణరక్షణకు వైద్యులు ఏ తాపత్రయంను వైద్యునిగా ఉన్న యంలో తాను చూసిన ప్రమాదాల అనుభవాలను తెలియచేసారు.డాక్టర్ శివానంద మాట్లాడుతూ నిత్యం ప్రమాదాలబారిన పడి వైద్యసేవలు కోసం కెజిహెచ్‌కు వస్తున్నారని, వారిలోచాలామంది అవగాహనా రాహిత్యం వల్ల పాణాలు కోల్పోతున్నారన్నారు. ప్రాధమిక చికిత్స అందించినట్లయితే ఇటువంటి ప్రణనష్టం ఉండదని తెలిపారు. ప్రత్యేకమైన శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటుచేస్తూ కేర్ హాస్పిటల్స్ పోషిస్తున్న సామాజిక భాధ్యత ప్రశంసనీయమని డా.బుచ్చిరాజు పేర్కొన్నారు.ఈ సదస్సుకు ఆర్గనైజింగ్ చైర్మన్‌గా వ్యవహరించిన డా.ఎ.వి.వేణుగోపాల్ మాట్లాడుతూ సదస్సుల ఆవశ్యకతను, కేర్ హాస్పిటల్స్ గత 25 సంవత్సరాలుగా అందిస్తున్న అత్యవసర సేవల వవరాలు తెలియచేసారు.కేర్ హాస్పిటల్స్ పరిపాలనాధికారి వడ్డిపర్తిశ్రీనివాస్ మాట్లాడుతూ కేర్ హాస్పిటల్స్ ప్రతి క్షణం అత్యుత్తమమైన వైద్య సేవలు అందించడానికై తాపత్రయపడుతుందన్నారు. డాక్టర్ పవివిఎన్ ఎం.కుమార్, డా.జిసత్యన్నారాయణ, డా.కెఎస్.రవిశంకరఖ, డా.జి.కిషోర్‌బాబు, డా.ఎస్‌విఎస్ మోహన్, డా.సంతోష్‌రామ్, డా.సిద్ధార్థ్.డా. అమరేంద్రబాబు, లక్ష్మిరాణి, డా.హరీష్,డా.భరద్వాజ్‌నాయుడు పాల్గొని పలు అంశాలపై ప్రసంగించారు.

## అవంతి చెప్పాడంటే--చేస్తాడంతే

5వ పేజీ తరువాయి

ప్రారంభించడం జరిగింది శంభువానిపాలెం గిరిజన ప్రాంతం అందులోనూ ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంతో మంది ప్రజాప్రతినిధులు గెలిచినా వీరంటూ ఒకరు ఉన్నారా అనే అలోచనకు కూడా నోచుకోని జనాంగం అలాంటి గత ప్రభుత్వాలకు ప్రజా ప్రతినిధులకు మాకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరిన పట్టించుకోనే నాధుడు లేని నిస్సాయ ప్రాంతం శంభువానిపాలెం ప్రాంతానికి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా పర్యటనకు వెళ్లిన ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి మారుమూల గిరిజన ప్రాంతం అయిన మాకు ఎలాంటి జీవన అవసరాలు నిమిత్తం పట్టణానికి వెళ్లాలంటే ఎలాంటి రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము అని ప్రజలు వన్నివించుకోగానే వెంటనే స్పందించిన అవంతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులతో చర్చలు జరిపిపాత పోస్టాఫీస్ నుంచి శంభువానిపాలెంకి 25పి/ఎస్ అనే బస్సును ప్రతీరోజు ఆరు దఫాలుగా నడిపే విధంగా రవాణా సౌకర్యం కల్పించాలని ఆదేశాలు జారీ చేయడంతో ఆర్టీసీ వారు స్పందించి బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతం పర్యటన చేసేటప్పుడు ఇక్కడ ప్రజలు పడుతున్న సమస్యలు నా మనసును చలింపచేశాయని అన్నారు. యస్టీ లుగా కుల ధృవీకరణ పత్రాలు మంజూరు కావడం లేదని చెప్పటంతో అధికారులతో మాట్లాడికుల ధీవికరణ పత్రాలను మంజూరు చేయడం జరిగింది. గత నాలుగు ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం పేద బడుగు వర్గాల వారికి ప్రభుత్వం ఎన్నో సేవలు అందించడం తోపాటు అవి సరైన రీతిలో అమలు అవుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకోవాలనే మంచి ఆలోచనలతో రాష్ట్ర ముఖ్యమంత్రి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పెట్టడం జరిగిందని, దీనివలన ఏదో ఒక కారణం చేత పథకాలు అందని వారికి సమస్యలు పరిస్కారం కాని వారికి తెలుసుకుని మరల వాటిని అందేలా చేయడం జరుగుతుందని అప్పటికీ సంతృప్తి చెందని ఆయన ఇప్పుడు జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టి ప్రభుత్వ అధికారులు వాదంలో మూడు రోజులు గ్రామాల్లో వార్డుల్లో క్యాంపు ఏర్పాటు చేసుకొని నేరుగా ప్రజల సమస్యలు పరిస్కారం చేసే విధంగా చేయడం కోసం శ్రీకారం చుట్టారని అని అన్నారు. ప్రతిపక్షాలు అభివృద్ధి లేదు సెల్ఫీ చాలెంజ్ లు అంటూ మాట్లాడటం చాలా ఆస్యాస్పందంగా ఉందని అభివృద్ధి సంక్షేమం అనేది వాట్సప్ గ్రూపుల్లో కనపడదు ప్రజాక్షేత్రంలో ప్రజలు మధ్యకు వెళ్ళి వార్డుల్లో ఇలా గ్రామాల్లో తిరిగితే కనబడుతుంది తెలుస్తుందని మాకు మాటలతో కోటలు కట్టడం రాదు చేతలతో పనులు తో ప్రజలకు సేవలు అందించడం తెలుసునని ప్రజలకు అన్నంపెట్టే వారు ఎవరో సున్నం పెట్టేవారు ఎవరో బాగా తెలుసు జగనన్న ప్రజలు మనుసులో ఉన్నారని రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం రావడం ఖాయమని భీమిలి నియోజకవర్గంలో ప్రజలు దీవెనలతో నాయకులు తోడ్పటు తో గెలిచి అంచెఅంచెలుగా భీమిలి నియోజకవర్గం లో అభివృద్ధి పథంలో నడపటంలో ముందుంటానని నియోజకవర్గంలో ఇంకా ఏమైన సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ విషయంలో సంపూర్ణ సహకారాలు అందించిన విశాఖ కలెక్టర్ మల్లికార్జున రావు అటవీశాఖ అధికారులు కు ఆర్టీసీ డిపార్మెంట్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మీ మద్దిలపాలెం ఆర్టీసీ డిపో మేనేజర్ అరుణకుమారి జివిఎంసీ నాయకులు సచివాలయం కన్వీనర్ గృహ సారధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పెట్రోల్ బంక్ ప్రారంభించిన చైర్‌పర్సన్ రమాకుమారి, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్‌వర్మ

యలమంచిలి, జూన్ 25, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణ సమీపంలో జాతీయ రహదారిని ఎర్రవరం సమీపంలో నూతనంగా నిర్మాణం చేసిన డిఎస్ఆర్ ఎనర్జీ స్టేషన్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రామాకుమారి, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్‌వర్మ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్‌వర్మ మాట్లాడుతూ జాతీయ రహదారికి ఇరువైపులా పెట్రోల్ బంక్‌లు ఉండటం వల్ల ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడవచ్చని ఈ నూతన బంక్ ప్రారంభం ద్వారా రోడ్డు దాటాల్సిన పని లేదన్నారు. ఈ కార్యక్రమంలో బంక్ నిర్వాహకులు దాడి మణికంఠ, కర్రి నాయుడు, బీసీ కంపెనీ ప్రతినిధులు, ఎంపిపి బోదేపు గోవిందు, మాజీ ఎంపీపీ బొద్దపు ఎర్రయ్య దొర, మాజీ జెడ్పీటిసి ఆడారి శ్రీధర్, దాడి రామకృష్ణ, రంగసాయి, రాధాకృష్ణ, దాసరి కుమార్, బొద్దపు నాగు, మల్లకన్నారావు, కోడిగుడ్డు రమణ, ఎల్లపు గోపి, పీట్టా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాలం చెల్లిన రాజకీయ నాయకుడు చంద్రబాబునాయుడు

5వ పేజీ తరువాయి

సవాలు విసిరారు. 2014-19 సంవత్సరాలలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం 97 కోట్ల 7లక్షల ఎనిమిది వేల రూపాయలను క్రైస్తవలు సంక్షేమం కోసం 9111 మంది లబ్ధిదారులకు ఖర్చు చేసింది. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నాలుగు సంవత్సరాలులోనే 282 కోట్ల 18లక్షల 79 వేల రూపాయలను క్రైస్తవుల సంక్షేమం కోసం 1లక్ష41వేల 216 మంది లబ్ధిదారులకు ఖర్చు చేయడం జరిగింది. ఇది తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చుపెట్టిన దానికన్నా మూడు రెట్లు అధికంగా ఈ నాలుదు సంవత్సరాలలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఖర్చుపెట్టింది అని ఈ విషయాన్ని గణాంకాలతో సహా రుజువు చేస్తామని ఛాలెంజ్ విసిరారు ఈ ఛాలెంజ్ను మీరు స్వీకరిస్తే మీరు చెప్పిన చోట మీరు చెప్పిన సమయానికి క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ తరపున బహిరంగ చర్చకు వస్తానని తెలియజేశారు. భారత దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వని విధంగా క్రైస్తవులకు గౌరవ వేతనంగా ఏపీ ప్రభుత వ్యమేనని తెలియజేశారు. ఈ విషయంలో చంద్రబాబునాయుడు క్రైస్తవులకు అందజేస్తున్న గౌరవ వేతనం రాజ్యాంగ విరుద్ధమని చట్ట విరుద్ధమని తన మనుషుల ద్వారా కోర్టులో కేసు వేసి ఇప్పటికీ అడ్డుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. అదేవిధంగా క్రైస్తవుల క్రైస్తవుల పుణ్యక్షేత్రమైన జెరూసలేం వెళ్లే యాత్రికులకు తెలుగుదేశం హయాంలో దారిద్యరేఖకు దిగున ఉన్నవారికి 40వేలు దారిద్రరేఖకు ఎగువను ఉన్నవారికి 20వేల రూపాయలు సబ్సిడీ ఇవ్వడం జరిగింది. 2019లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ సబ్సిడీని దారిద్యరేఖకు దిగువన ఉన్నవారికి 60 వేల రూపాయలు ఎగువన ఉన్నవారికి 30వేల రూపాయలను పెంచడం జరిగిందని తెలియజేశారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా క్రైస్తవులకు ప్రత్యేకంగా క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈ ఒక్క తెలుగు రాష్ట్రాలలోనే ఉన్నదని ఏపీ లోనే క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు ఏర్పాటు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదేనని తెలియజేశారు. రెండు నెలలు మాత్రమే ఒక్క డైరెక్టర్‌ను కూడా నియమించకుండా ఆ చైర్మన్ ఏర్పాటు చేయడం టీడీపీ ప్రభుత్వంలో జరిగిందన్నారు. ఇటీవల కాలంలో జరిగిన క్రైస్తవులకు సలహాదారుడుగా మద్దు బాలస్వామిని నియమించడం జరిగిందని గుర్తు చేశారు. అదేవిధంగా మైనార్టీ కమిషన్ వైస్ చైర్మన్‌గా డేనియల్ జాషువాని ఆర్టిఐ వైస్ చైర్మన్‌గా జోనాథన్‌ని ఏపి పీఎస్సీ మెంబర్గా సోని వుడ్‌ని అధికారంలోకి వచ్చిన వెంటనే నామినేట్‌చేసి క్రైస్తవులకు పదవులలో అత్యధిక న్యాయం చేయడం జరిగిందని ఇవి కాకుండా పలు కార్పొరేషన్‌లో చైరమ్నా డైరెక్టర్లుగా క్రైస్తవులకు నియమించి గౌరవించడం జరిగిందన్నారు. ఏపి అసెంబ్లీలో దళిత క్రైస్తవులందరికీ ఎస్సీలతో సమానంగా రిజర్వేషన్ ఇవ్వాలని రిజల్యూషన్ పాస్ చేసి కేంద్రానికి పంపిన ఘనత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ఉందని తెలియజేశారు. నాలుగు రోజుల క్రితం పక్క రాష్ట్రమైన తమిళనాడులో కూడా ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో జగన్ పాలనను అనుసరించి దళిత క్రైస్తవుల పట్ల అక్కడ కూడా అసెంబ్లీలో రిజల్యూషన్ పాస్ చేసి పంపించడం జరిగింది. రామతీర్థాలు అంతర్వేధి, సంఘటనలు జరిగినప్పుడు క్రైస్తవుల పట్ల చంద్రబాబునాయుడు కించపరుస్తూ మాట్లాడిన మాటలు ఎప్పటికీ మరిచిపోరని ఆరోజు చంద్రబాబు మాట్లాడుతూ క్రైస్తవులు ఇతర మతాల వారిపై దాడులకు పాల్పడుతున్నారని బలవంతపు మతమార్పిడులు చేస్తున్నారని క్రైస్తవ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి క్రైస్తవులకు వత్తాసు పలుకుతున్నారని చెప్పి విమర్శించడం క్రైస్తవ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి అరి అనటం చాలా దారుణంగా అభివర్ణించారు. విశాఖలో క్రైస్తవులకు ఇచ్చిన ఐదెకరాల స్థలం ఇప్పటికీ వివాదంలో నే ఉండటం వలన క్రైస్తవులు అక్కడ ఖర్చుపెట్టిన 15 లక్షల రూపాయలు నష్టపోయారని చెప్పారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో మ్యారేజ్ సర్టిఫికెట్స్ విషయంలో లోపాలను సరిచేసి 45 రోజుల్లో సర్టిఫికేట్స్ వచ్చే విధంగా చేస్తున్నామని తెలియజేశారు. 35సంవత్సరాలుగా మీ పార్టీలో ఉన్న మీరు నామినేట్ చేసిన నామినేటెడ్ ఎమ్మెల్యే ఫిలిప్స్ తోచర్ మీపార్టీకి రాజీనామా చేయడం నిజం కాదా అదేవిధంగా ఆనాటి అన్ని జిల్లాల తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్స్ అధ్యక్షులు అందరూ రాజీనామాలు చేస్తామని చెప్పి గుంటూరులో సమావేశం వేర్పాటు చేసి మీ మీద తిరుగుబాటు చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో క్రైస్తవులందరూ జగన్మోహన్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించారని మరల ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పట్ల క్రైస్తవులు ఆకర్షితులయి మరల 2024 ఎలక్షన్స్‌లో జగన్మోహన్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని ఒక భయంతోనే చంద్రబాబు లోకేష్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఇలాంటి నీతిమాలిన రాజకీయలు మానుకోకపోతే మరల చంద్రబాబు నాయుడుకి 2019వ సంవత్సరంలో పట్టిన గతే పట్టి తండ్రి కొడుకులు రాజకీయ సన్యాసం చేసే పరిస్థితి వస్తుందని జోస్యం చెప్పారు.

## వామన-నృసింహ స్వామి అవతారంలో శ్రీజగన్నాథుడు

5వ పేజీ తరువాయి

భాగంగా వన్ టౌన్ టర్నర్ సత్రం ఆవరణలో రోజుకొక అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు ఈ సందర్భంగా స్వామికి నాదస్వరం, నిత్యపూజ, లలితా సహస్రనామార్చన, మేలుకొలుపు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణ గావించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు క్యూలైన్లలో బారులు తీరి కనిపించారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, ఫెస్టివల్ ఆఫీసర్ కె శిరీష పర్యవేక్షణలో జగన్నాథస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి.రాజగోపాలరెడ్డి పర్యవేక్షణలో భక్తులకు ఏర్పాట్లు చేశారు. ప్రధాన అర్చకకుడు జగన్నాధాచార్యులు ఆధ్వర్యంలో పూజలు జరుగుతున్నాయి

## విశాఖలో బిల్డర్ల మోసాలు

### -జీకాస్ బిల్డర్‌పై చీటింగ్‌కేసు నమోదు -కార్పెట్ ఏరియాలో మోసం చేసారని మహిళ ఫిర్యాదు -త్రీటౌన్ పోలీసుల దర్యాప్తు

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

సొంత ఇల్లు ఉండాలన్నదే ప్రతి ఒక్కరి కల. ఈకలను నెరవేర్చుకోవడానికిజీవితాంతం చెమటోడ్చి సొమ్మును దారబోయడానికికూడా మధ్యతరగతివాళ్లు సిద్ధంగా ఉంటారు. దాచుకున్న సొమ్ము.బ్యాంకు లోన్లు , బయటఅప్పు తీసుకుని ఒ చిన్న ఇల్లు కొనడానికి వెళ్తే బిల్డరు మోసగిస్తున్నారు. జరిగిన మోసాన్ని గ్రహించలేని వాళ్ళు ఎందరో..కానీ కొందరు మాత్రం బిల్డర్లు చేసిన మోసాలు గ్రహించి పోరాడిసాధించుకుంటారు. ఇదేతరహాలో విశాఖలో ఓ మహిల జీకాస్ బిల్డర్ మోసానికి గురై పోలీసులను ఆశ్రయించింది. భాధితురాలు సమాచారం మేరకు చెంగళ్రావుపేటకుచెందిన చెట్టి లక్ష్మీబాయి తన కుమారుడు జగన్ పాండురంగాపురంలోని జీకాస్ బిల్డర్స్‌కు చెందిన బేరెడ్జ్ అపార్టుమెంట్లో ఓ ఫ్లాట్‌ను 2018లో కొనుగోలుచేసారు. ఏడాదిలోగా అన్ని సదుపాయాలతో ఫ్లాట్ పూర్తిచేసి ఇస్తామని బిల్డరు సత్యనారాయణ, శివరాములుహామి ఇచ్చారని భాధితురాలు పేర్కొన్నారు. అనుకున్న సమయానికి ఫ్లాట్ సిద్ధం చేసి ఇవ్వకపోగా, అగ్రిమెంట్‌ప్రకారం అపార్టుమెంట్ బిల్టప్ ఏరియా 2884 ఎస్‌ఎఫ్‌లో కార్పొట్ రియా 1997 ఎస్‌ఎఫ్ ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ బిల్డ్ 1785.72 ఎస్‌ఎఫ్ఎ మాత్రమే ఇచ్చినట్టు గ్రహించామన్నారు. దీనిపై బిల్డర్‌ను వివరణ అడిగితే బెదిరించడంతో భాధితురాలు త్రీటౌన్ పోలీస్‌లకు ఫిర్యాదు చేసారు. తాము నష్టపోయామని, బిల్డర్లపై చర్యలు తీసుకోవాలని పోలీసలను విన్నవించుకున్నారు. దీంతో త్రీటౌన్ సిఐ కోరాడరామారావు బిల్డర్‌పై ఐపిసి సెక్షన్లు 420,506,ఆర్/డబ్ల్యు 34 కింద చీటింగ్‌కేసు నమోదు చేసారు.

## సాంప్రదాయ కళలను ప్రోత్సహించాలి

జగదాంబ, జూన్ 25,ప్రభాతవార్త

సాంప్రదాయ కళలలను ప్రోత్సహించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ పేర్కొన్నారు. ఆదవారం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో మిరాకిల్ డాన్స్ అకాడమి వ్యవస్థాపకుడు మహమ్మద్ షకీల్‌సారథ్యంలో 'సకల కళావైభవం' పేరిట సంగీతం, నృత్యం,చిత్రలేఖనం ఇలా విభిన్న అంశాలపై సాంస్కృతిక పోటీలు హుషారుగా జరిగాయిన వివిధ రంగాలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించి ముఖ్య అతిధి ఎంవి రాజశేఖర్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు.

# బెలారస్ రాయబారంతో తప్పిన తిరుగుబాటు ముప్పు

## ఫ్రిగోజిన్‌పై కేసుల ఎత్తివేత, ఆంక్షలు తొలగింపు, సరిహద్దు స్థావరాల్లోకి వాగ్నర్ ప్రైవేటు సైన్యం

**మాస్కో, జూన్ 25:** ఉక్రెయిన్‌పై దండయాత్ర కొనసాగించిన రష్యా అధినేతకు ఎదురయిన ఊహించని తిరుగుబాటు పరిణామం ఎట్టకేలకు బెలారస్ జోక్యంతో సద్దుమణిగింది. ముందురోజు రష్యాలోని రెండు కీలక నగరాలను స్వాధీనం చేసుకున్న వాగ్నార్ ప్రైవేటు సైన్యం రాత్రిపొద్దు పోయేంత వరకూ మాస్కో వైపునకు దూసుకువచ్చేవిధంగా మిలిటరీ కాన్వాయ్‌లు తరలివెళ్లాయి. భద్రతా పరంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ రహస్య స్థావరంలోనికి విమానంలో వెళ్లిపోయినా రష్యా బలగాలు మాత్రం స్వదేశంలోని కీలక నగరాల్లో గస్తీతిరిగాయి. రోస్తోవ్, వోరెజెన్‌నగరాలను స్వాధీనం చేసుకున్న రష్యా ప్రైవేటు సైన్యం వాగ్నార్ మాస్కోవైపు కదులుతున్న సమయంలోనే బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో వాగ్నార్ చీఫ్‌తో చర్చలు జరిపారు. రష్యాలో రక్తపాతం నివారించాలని, రష్యాప్రజల పరిరక్షణకు కట్టుబడి ఉండాలని విధించిన షరతులతోపాటు ప్రైవేటు సైన్యంపై విధించిన ఆంక్షలు అన్నీ ఎత్తివేయడం, కేసులతో సహా అన్నింటిని ఉపసంహారించుకోవడం వంటి షరతులతో కూడిన ఒప్పందంతో వాగ్నార్ చీఫ్ తిరుగుబాటుప్రక్రియ విరమిస్తున్నట్లు తెలిపారు.

అంతేకాకుండా తిరిగి తమసేనలు ఉక్రెయిన్ భూభాగంలోకి వెళుతున్నట్లు కూడా ప్రకటించడంతో ప్రస్తుతానికి రష్యాకు పెనుముప్పు తప్పినట్లయింది. క్రెమ్లిన్‌తో ఒప్పందం కుదిరిందని, ప్రిగో జిన్‌పై ఉన్న అన్ని ఆరోపణలు ఎత్తివేయడానికి పుతిన్ అంగీకరించారని ధృవీకరించింది. బెలారస్ అధ్యక్షుడు తనకు అందుబాటులో ఉన్న మార్గాలతో పరిస్థితులు చక్క దిద్దారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ సమన్వయంతో వాగ్నార్‌గ్రూప్ చీఫ్ ప్రిగోజిన్‌తో చర్చలుజరిపారని బెలారస్ అధ్యక్షభవనం ప్రకటన విడుదలచేసింది. రోజంతా చర్చలు సాగడంతో రష్యా భూభాగంలో రక్తపాతం నివారించేందుకు ఒక ఒప్పందానికి వచ్చామని రష్యాపై వాగ్నార్ సాయుధ తిరుగుబాటును ఆపేందుకు ఉద్రిక్తతలు తగ్గించడానికి తదు పరి చర్యలుతీసుకోవాలన్న అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో చేసినప్రతిపాదనకు వాగ్నార్‌చీఫ్ అంగీకరిం చారని బెలారస్ అధ్యక్షభవనం పేర్కొంది. అంతకుముందే అవినీతిపరులు, అసమర్థులైన రష్యన్ కమాండర్లను తొలగించేందుకు తాము మాస్కోదిశగా మార్చ్‌చేపట్టామని ప్రిగోజిన్‌ప్రకటించిన సంగతి తెలిసిందే. బెలారస్ అధ్యక్షుడు జోక్యంతో ఇపుడు వాగ్నార్‌ఛీఫ్ మెత్తడినట్లు తెలుస్తోంది.

**బెలారస్‌కువెళ్లిన ప్రిగోజిన్:** మొత్తంగా బెలారస్ రాయబారంతో రోస్తోవన్‌నగరంలో ఉన్న వాగ్నార్‌చీఫ్ బెలారస్‌కు వెళ్లినట్లు వేగులు సమాచారం అందించారు. ఆతడి గ్రూపులోని కిరాయి సైన్యం మొత్తం ఆక్రమించుకున్న నగరాలను వీడి సరిహద్దుల్లోని స్థావరాలకు వెళ్లినట్లు ఆప్రాంత గవర్నర్ వెల్లడించారు. రోస్తోవ్ నగరం వీడే సమయంలో వాగ్నార్ దళాలు గాల్లోకి కాల్పులు జరిపి సంబరాలు చేసుకున్నాయి. బెలారస్ రాయబారంతోనే వాగ్నార్ చీఫ్ వెనక్కి తగ్గారు. రష్యాలోని కీలక రహదారులపై విధించిన ఆంక్షలు తొలగించారు. దక్షిణ రష్యానుంచి రాజధాని మాస్కోవైపు ఉన్న మార్గాలన్నింటినీ మూసివేసారు. రోస్తోవ్, వోరెనెజ్, లిప్‌స్టెక్‌ప్రాంతాల్లోని రోడ్లను ప్రభావితంచేసాయి. మాస్కోకు సమీపంలో ఉన్న రోడ్లపైనే ఈ ఆంక్షలు విధించారు.



**చెచెన్‌నేత కదిరోవ్ ఆగ్రహం:** వాగ్నార్ చీఫ్ ప్రిగోజిన్‌కు గర్వం పెరిగిపోయిందని ఇది ప్రమాదకర పరిణామాలకు దారితీస్తుందని చెచెన్ నాయకుడు రంజాన్ కదిరోవ్ స్పందించారు. వరుసగా వ్యాపారాల్లో నష్టాలను చవిచూడటంతో ఆగ్రహం అదుపు తప్పి ప్రవర్తిస్తున్నాడని విమర్శించారు. ప్రిగోజిన్‌తో తాను మాట్లాడానని, వ్యాపార లక్ష్యాలను వదిలి పెట్టాలనికోరానని, జాతీయ ప్రాముఖ్యం ఉన్న అంశాల్లో వాటిని కలపకూడదని సూచించినట్లు చెప్పారు. ఆతడు తన మాట విన్నాడని భావించానని, కానీ కోపం ఆతడిని అదుపు తప్పేలాచేసిందని, కిరాయి సైనికుల నిర్ణయాలు హుందాగా ఉండాలని, లేకుంటే వినాశనానికి దారితీస్తాయని కదిరోవ్ హెచ్చరించారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-80

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 80 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,93,952కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,60,379 మంది కోలుకోగా 1670 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,903కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,756కి చేరగా,80,21,100 మంది వరకు కోలుకున్నారు.1,48,554మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,942కి చేరింది.అందులో 68,33,921 మంది కోలుకున్నారు.71,940మంది మరణించారు.



# మణిపూర్ ముఖ్యమంత్రిని తక్షణమే తొలగించాలి

## అఖిలపక్ష సమావేశంలో విపక్ష నేతల డిమాండ్

**న్యూఢిల్లీ,జూన్ 25:** మణిపూర్ అల్లర్లకు సగం కారణం ముఖ్యమంత్రి బీరేన్ సింగేనని తక్షణమే ఆయన్ను మార్చాలని అఃఖలపక్ష సమావేశంలో స్పష్టం కావడంతో కేంద్రం ఆదేశాలతో మణిపూర్‌ముఖ్యమంత్రి హోంమంత్రి అమిత్‌షానుకలిసారు. ముందురోజు జరిగిన అఖిలపక్ష సమావేశంలో మెజార్టీ విపక్ష పార్టీలు ముఖ్యమంత్రిని తొలగించాలని ఈ సమస్యకు సగం కారణం ఆయనేనని చెప్పారు. అలాగే సమయపాలనతో కూడిన ప్రణాళికను అమలుచేయాలని, శాంతిస్థాపనకు కేంద్రం బాధ్యతలు తీసుకోవాలనికోరారు. 36వేల మంది సెక్యూరిటీ సిబ్బంది నియమించారని 40మంది ఐపిఎల్ అధికారులు నిత్యం మణిపూర్ సమస్యను పర్యవేక్షిస్తున్నట్లు హోంమంత్రి ఈసందర్భంగా చెప్పారు. అయితే రాజకీయకోణం కూడా సంతరించుకోవడంతో అఖిలపక్ష సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా, మంత్రులు ప్రహ్లాద్‌జోషి, మరో ఇద్దరు సహాయ మంత్రులు నిత్యానంద్‌రాయ్, అజయ్‌కుమార్ తేనిలు కూడా సమావేశానికి హాజరయ్యారు. ఇపప్పటివరకూ 131 మందిచనిపోయారని, 419 మందికి గాయాలుకాగా 5036 సంఘటనలు చోటుచేసుకునాయి. 5889 ఎఫ్ఐఆర్‌లు దాఖలుచేసినా సమస్య చల్లారలేదని, ముందు మూలకారణం ముఖ్యమంత్రేనని, తక్షణమే ఆయన్ను మార్చాలని విపక్షాలు డిమాండ్‌చేసాయి. ఈ సందర్భంగానే సీఎం బీరేన్‌సింగ్‌కు పిలుపురావడంతో వెంటనేఆయన ఢిల్లీకివచ్చి హోంమంత్రిని కలిసి ప్రస్తుత పరిస్థితులను వివరించారు. కేంద్రప్రభుత్వం అవసరమైన అన్నిరకాల సాయం అందిస్తుందని హోంమంత్రి హామీ ఇచ్చారని బీరేన్‌సింగ్‌చెప్పారు. హోంమంత్రి కార్యాచరణను మరింతకఠినంగా అమలుచే యాలని శాంతిస్థాపనకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారన్నారు.అఖిలపక్ష సమావేశంలో మొత్తం 18రాజకీయ పార్టీలు,ఈశాన్యంలోని నలుగురుఎంపిలు, ఇద్దరుముఖ్యమంత్రులు కూడా పాల్గొన్నారు.



# సైన్యాన్ని అడ్డుకున్న 1200 మంది మహిళలు

## మిలిటెంట్లను వదిలిపెట్టిన అధికారులు

**ఇంఫాల్, జూన్ 25:** మణిపూర్‌లో జాతులమధ్య రగులుతున్న వైరం మరింత తీవ్రస్థాయికి చేరుతోంది.కంగ్లీయావోల్ కన్నలుప్ మైటీ మిలిటెంట్‌గ్రూప్‌సభ్యులు దాక్కున్న ఇంఫాల్ ఈస్ట్‌లోని ఇథమ్‌గ్రామాన్ని భద్రతా బలగాలుచుట్టుముట్టాయి. ఈసమయంలో మహిళల నేతృత్వంలోని అల్లరిమూక సైన్యానికి అడ్డుగా నిలిచింది. దీనితో పౌరుల ప్రాణాలను పణంగా పెట్టకుండా సైన్యం ఆయుధాలు స్వాధీనం చేసుకున్న మందుగుండు సామగ్రిని స్వాధీనంచేసుకున్న సైన్యం మిలిటెంట్లను వదిలిపెట్టింది. మైతీ మిలిటెంట్‌గ్రూప్ 2015లో ఆరు డోగ్రా యూనిట్‌పై దాడి సహా అనేక దాడుల్లో పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు. ఇథమ్‌లోప్రతిష్టంభన రోజంతా కొనసాగింది. గ్రామంలో దాక్కున్నవారిలో డోగ్రా మెరుపుదాడికి ప్రధాని సూత్రదారి మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాది మెయిరంగ్థెం తంబ అలియాస్ ఉత్తమ్‌కూడా ఉన్నట్లు వారన్నారు. మొత్తం 1500మందికిపైగా గుంపు సైన్యాన్ని చుట్టుముట్టి ముందుకువెళ్లకుండా అడ్డుకుందని చట్టప్రకారం భద్రతాదలాలు ఆపరేషన్ కొనసాగించేందుకు వెళ్లనీయాలని పదేపదే విజ్ఞప్తిచేసినా వారు కదలిపోలేదని అందువల్లనే వెనక్కుతగ్గాల్సి వచ్చిందన్నారు. మణిపూర్ కల్లోల సమయంలో ఎలాంటి ప్రాణనష్టం జరక్కూడదన్న నిర్ణయంతోనే సైన్యం వెనక్కితగ్గాలని నిర్ణయించిందని అధికారులు వెల్లడించారు. మైతీ,కుకీలమధ్య జరుగుతున్న తెగలపోరులో ఇప్పటి వరకూ 115 మందివరకూ చనిపోయారు. మూడువేలమం దికిపైగా గాయపడ్డారు. నాలుగువేల ఇళ్లు ధ్వంసం కాగా 40 వేలమందికిపైగా ఇళ్లను వదిలిపెట్టి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లిపోయారు.

# ప్రజాసామ్యచరిత్రలో చీకటిరోజులు

## 48 యేళ్లనాటి ఎమర్జెన్సీ కాలంపై ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జూన్ 25:** ప్రజాస్వామ్య భారత్‌లో 48 ఏళ్లనాటి అత్యవసరపరిస్థితి చీకటిరోజులను ఎన్నటికీ మరిచిపోలేమని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఆనాటి చీకటిరోజులు ప్రతిఘటించి అమరులైన పౌరులకు నివాళి ఘటిస్తూ ప్రజాస్వామ్య చరిత్రలో జూన్ 25వ తేదీని దేశ ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరని పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే అత్యంత అంధకారమైన రోజు అని ఆయన వర్ణించారు. ఆదివారం 25వ తేదీ అత్యవసరపరిస్థితి విధించిన రోజు కావడంతో నేటికి సరిగ్గా 48 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఆనాటిప్రధాన మంత్రి ఇందిరాగాంధీ 1975 జూన్ 25వ తేదీ దేశంలో అత్యవసరపరిస్థితిని విధించిన సంగతి తెలిసిందే. ఎమర్జెన్సీడేను పురస్క రించుకుని ప్రధాని తన ట్విట్టర్‌లో వ్యాఖ్యలు చేసారు. ఇదొక మరిచిపోలేని దుర్ఘటన అని దేశ చరిత్రంలోనే అత్యంత దుర్దినమని, రాజ్యాంగ విలువలకు పూర్తిగా విరుద్ధంగా వ్యవహరించిన రోజని అన్నారు. ఆనాటి పోరాటంలో ఈ అత్యవసరపరిస్థితులను ఎదుర్కొని ప్రతిఘటించిన వీరులందరికీ ఆయన నివాళి అర్పించారు. అలాగే ప్రజాస్వామ్య స్ఫూర్తితో పోరాడి అమరులైన వారిని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసారు. 1975 జూన్ 25నుంచి 1977 మార్చి 21వ తేదీవరకూ దేశంలో అత్యవసర పరిస్థితి కొనసాగింది. స్వతంత్ర భారత చరిత్రలో ఇదొక వివాదాస్పద సమయంగా మారిపోయింది. దేశంలో అంతర్గత అల జడి పెరిగిందన్న కారణంతో ఆనాడు ప్రధాని ఇందిరగాంధీ దేశంలో అత్యవసరపరిస్థితిని ప్రకటించారు. సుమారు రెండేళ్లపాటుసాగిన ఈ కాలంలో అనేకమంది ప్రతిపక్ష నాయకులను అరెస్టులుచేసారు. పౌరహక్కులపై అణిచివేత, పత్రికలపై సెన్సార్‌షిప్ యధేచ్ఛగా కొనసాగింది.

# బెంగాల్‌లో రెండురైళ్లు ఢీ: పట్టాలు తప్పిన 12 బోగీలు



**కోల్‌కత్తా, జూన్ 25:** పశ్చిమబెంగాల్‌లోని బంకురాలో రెండు గూడ్స్‌రైళ్లు ఢీకొన్నాయి. ఈ ఘటనలో 12 బోగీలు పట్టాలు తప్పాయి. ఆదివారం తెల్లవారుఝామున నాలుగు గంటలప్రాంతంలోజరిగిన ఈసంఘటనలో 12 బోగీలు ట్రాక్ తప్పాయి. వందా స్టేషన్‌లో ఓరైలును మరో రైలు వెనకనుంచి ఢీకొట్టడంతో ఈఘటన జరిగింది. ఈ ఘటనలో ఓ గూడ్సురైలు డ్రైవరుకు స్వల్పంగా గాయాలయ్యాయి. ప్రమాదసమయంలో గూడ్సురైళ్లు ఖాళీగా ఉన్నాయి. అయితే రైళ్లు రెండూ ఒకే ట్రాక్‌పైకి ఎలా వచ్చాయన్న విషయంలో ఇప్పటికీ స్పష్టత రాలేదు. ప్రమాదంలో అడ్రా డివిజన్‌లోరైళ్లరాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పట్టాలు తప్పిన బోగీలను తొలగించి రైళ్ల రాకపోకలను పునరుద్ధరించే పనులుచేపట్టారు. కాగా ఈనెల 2న ఒడిశాలోమూడు రైళ్లు ఢీకొన్న ఘటనలో దాదాపు 292 మందిప్రాణాలుకోల్పోయారు. వందలాదిమందిప్రాణాలు కోల్పోయారు. దేశంలోని అతిపెద్ద రైలుప్రమాదాల్లో ఒకటిగా మిగిలిపోయింది.

# యెల్లోనదిపై వంతన కూలి నదిలోపడిన రైలు



**కొలంబస్, జూన్ 25:** మోంటానాలోని ఎల్లోస్టోన్ నదవిపై నిర్మించిన వంతెన కుప్పకూలడంతో రవాణా సామగ్రితో వెళుతున్న గూడ్స్‌రైలు నదిలోకి పడిపోయింది. ఈ రైలులో ప్రమాదకర రసాయనాలు ఉండటంతో కొన్నిబోగీలు మొత్తం నదిలోపడిపోయాయి. మోల్టెన్ సల్ఫర్; ఆస్ఫాల్ట్‌వంటి రసాయనాలను ఈ గూడ్సు రైలులో రవాణాచేస్తున్నారు. ఈ ప్రమాదంతో ఈనదినుంచి మంచినీటిని తీసుకెళ్లకుండా అధికారులు నిలిపివేసారు. ఉదయం ఆరు గంటలకు జరిగిన ఈప్రమాదం వల్ల ఎలాంటి హాని జరగలేదు. నదిలోకూలిపోయిన ట్రైన్ బోగీలనుంచి పసుపురంగులో ఉన్న ద్రవం లీక్ అవుతున్నట్లు గుర్తించారు. ఈప్రమాదం వల్ల రైలు సిబ్బందికి కూడా ఎలాంటి ప్రాణహాని లేదని కొంత ప్రమాదకర రసాయనం నదిలో కలిసిందని మొత్తం మూడు బోగీల్లో ఆల్ఫాల్ట్, మరో నాలుగింటిలో సల్ఫర్ రవాణా అవుతోంది. ఇవన్నీ కూడా నదిలో కూలిపోయాయి. ఈ వంతెన కూలిపోవడం వల్లఫైబర్ అప్టిక్ కేబుల్‌కూడా దెబ్బతిన్నది. ఈ కేబుల్‌ద్వారానే ఇంటర్నెట్ సేవలకు అంతరాయం కలిగింది. గ్లోబల్‌నెట్‌కు సంబంధించిన కేబుల్ దెబ్బతిన్నట్లు సంస్థ ప్రకటించింది. మోంటానామీదుగా ఇదే అత్యంత పొడవైన ఇంటర్నెట్‌కేబుల్ అని గ్లోబల్‌నెట్ కస్టమర్లు అందరికీ నెట్ అంతరాయం కలుగుతుందని వివరించారు. వంతెన కూలిపోవడానికి కలకారణాలను అన్వేషిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గత ఏడాది యెల్లోస్టోన్ నదికి వచ్చిన వరదలకారణంగా పరిసరాల్లోని ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. యెల్లోస్టోన్ నేషనల్‌పార్క్‌న పరిసరాల్లోని మోంటానా పట్టణాలన్నింటిపైనా వరద ప్రభావం పడింది.

# ధాన్యం కొనుగోలు వ్యవహారంపై కాంగ్రెస్ డిమాండ్‌ను తిరస్కరించిన ఎఫ్‌సిఐ

## ఇది కేంద్రం కక్షపూరిత చర్య: ఎంపి జైరామ్ రమేష్

**న్యూఢిల్లీ, జూన్ 25:** ఓపెన్ మార్కెట్ సేల్ స్కీం (ఓఎంఎస్ఎస్) ద్వారా బియ్యం కొనుగోలుపై విధించిన పరిమితి నిర్ణయంపై పునరాలోచన చేయాలన్న ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల డిమాండ్‌ను ఎఫ్‌సిఐ తిరస్కరించిందని ఆదివారం ఇక్కడ కాంగ్రెస్ పార్టీ పేర్కొన్నది. ఈ చర్య ప్రధానమంత్రి నరేంద్రమోడీ కర్ణాటకకు కల్పించిన దుర్భాగ్యమని వ్యాఖ్యానించింది. కేంద్ర ప్రభుత్వం కర్ణాటక రాష్ట్రం అమలు చేస్తున్న అన్నభాగ్య 2.0 పథకాన్ని నీరుగారుస్తున్నది. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన పథకంలోని లబ్ధిదారులకే మళ్లీ రాష్ట్రాల పథకాలు లబ్ధి చేకూర్చాలనుకుంటున్నాయని ఎఫ్‌సిఐ పేర్కొన్నది. ఎఫ్‌సిఐలో అన్ని రాష్ట్రాల నుంచి సేకరించిన బియ్యంలో 95 శాతాన్ని క్వింటాల్‌కు రూ. 3,400 చొప్పున ఈ యేడాది జనవరి 1 నుంచి మే 24 వరకు కర్ణాటకలోని బిజెపి ప్రభుత్వం ఎత్తేసిందని, దీని వెనక బహుశా ప్రధాని మోడీజీ ఆశ్వీరాదం ఉందేమోనని కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి, ఎంపి జైరామ్‌రమేశ్ అన్నారు. ఎప్పుడైతే కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయిందో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా బెదిరించినట్టే ఆశీర్వాద్ పథకాన్ని తక్షణమే ఉపసంహారించుకున్నారని ఆయన దుయ్యబట్టారు. అలాగే రాష్ట్రాలకు ఉద్దేశించిన ఓఎంఎస్ఎస్‌ను కొనసాగించరాదన్న నిర్ణయాన్ని కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొనే తీసుకున్నట్లు ఉన్నదని జైరామ్‌రమేశ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన మేరకు కర్ణాటకలో అన్న భాగ్య 2.0 పథకాన్ని అమలుచేస్తున్నదని, ఆ పథకానికి కేంద్రం అడ్డంకులు కల్పిస్తున్నదని ఆయన విమర్శించారు. కర్ణాటకలోని ఎఫ్‌సిఐ జనరల్ మేనేజర్ బియ్యం అమ్మకం ముందస్తు ఆర్డర్‌ను ఈ నెల 12న ఉపసంహారించుకున్నారని ఆ తర్వాత రెండు రోజులకే ఈ నెల 14 జైరాంరమేశ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అంతేకాకుండా.. ఎఫ్‌సిఐ సిఎండి ఈ నెల 23న మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఒక రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు వ్యాపారులు మరో రాష్ట్రంలో బియ్యం విక్రయించకూడదని షరతులు విధించారు. ఇదంతా గమనిస్తే బిజెపియేతర ప్రభుత్వాలను, ఆయా రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు తమ పథకాలను అమలుచేయకుండా నిరోధించడానికేనని స్పష్టమవుతున్నదని జైరామ్‌రమేష్ అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన అదనపు ఐదు కిలోల ఉచిత బియ్యం పథకాన్ని దెబ్బ కొట్టడానికే కేంద్ర ప్రభుత్వం ఇట్వుంటి దుందుడుకు చర్యలకు పాల్పడుతున్నదని ఆయన విమర్శించారు. నిజం చెప్పాలంటే ఎఫ్‌సిఐ వద్ద కర్ణాటక సర్కారు అవసరాలకు మించి బియ్యం నిల్వలు ఉన్నప్పటికీ. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ఉన్న అన్ని మార్గాలను మూసేయడానికే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం యత్నిస్తున్నదని ఎంపి జైరామ్ రమేష్ దుయ్యబట్టారు.





# టేకాఫ్‌కుముందు విమానం టైరుకు మంటలు!

**హాంకాంగ్, జూన్ 25:** చైనా స్వయంప్రతిపత్తి ప్రాంతం హాంకాంగ్ ఎయిర్‌పోర్టులో పెనుప్రమాదం తప్పింది. లాస్‌ఏంజెల్స్‌కు బయలుదేరిన కాథే పసిఫిక్ విమానంలో సాంకేతిక లోపం గుర్తించిన వెంటనే పైలట్ టేకాఫ్‌ప్రక్రియను మధ్యలోనే ముగించాడు. తర్వాత విమానంనుంచి ప్రయాణీకులను అత్యవసరంగా కిందకు దించేసమయంలో 11మంది గాయపడ్డారు. స్లైడ్స్‌పై జారుతూ కిందకు దిగే ప్రయత్నంలో గాయపడ్డారు. వీరికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇప్పటి వరకూ తొమ్మిది మంది డిశ్చార్జి అయ్యారు. విమానం టైరు మంటల్లో చిక్కుకోవడం తాముచూసామని కొందరు వెల్లడించారు.ప్రమాదసమయంలో విమానంలో మొత్తం 17మంది సిబ్బంది, 293 మందిప్రయాణీకులున్నారు. మా అందరికీ భయం వేసిందని, విమానం దిగిపోవాలని పైలట్‌చెప్పడంతో విమానంలో ఒక్కసారిగా కలకలంరేగిందని, కొందరు భయంతో కేకలువేసారని, మేమంతా తీవ్ర ఆందోళనకు లోనయినట్లు ప్రయాణీకులు తెలిపారు. నాకు వెన్నులోంచి వణుకు ఉట్టిందని, ఎమర్జెనీ తలుపులు తెరుచుకున్నాక మేం స్లైడ్స్‌పై జారుతూ కిందకు దిగేశామని ఒక ప్రయాణీకురాలు వివరించింది. అయితే ఎవరికీ ప్రాణాపాయం లేకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు.

# తోడేళ్లు గుంపుగా వచ్చినా సింహం సింగిల్ ఫైటే!

## విపక్ష కూటమి సమావేశంపై కేంద్ర మంత్రి స్మృతి జోకులు

**ఇండోర్, జూన్ 25:** ప్రతిపక్షాల మహాకూటమి సమావేశంపై కేంద్ర మంత్రి స్మృతి ఇరాని జోకులు పేల్చారు. తోడేళ్లే గుంపుగా వస్తాయని ఎద్దేవాచేసారు. ప్రతిపక్షాల సమావేశం లక్ష్యం ప్రధాని నరేంద్రమోడీ కాదని దేశ ప్రజల ఖజానా అని ఆరోపించారు.మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లోజరిగిన కార్యక్రమంలో స్మృతి ఇరాని మాట్లాడుతూ తోడేళ్లు వేటకు వెళ్లినపుడు గుంపులుగా బయటకు వెళతాయని, కానీ తోడేళ్లు సింహాన్ని వేటాడటం అసాధ్యం. తల్లులు, అక్కచెల్లెళ్ల ఆశీర్వాదం ఉన్న సింహాన్ని తోడేళ్లు ఎలా వేటాడతాయని అన్నారు. పాట్నాలో కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెస్‌పార్టీలమధ్య పొత్తుకనిపించింద.ఇ కానీ కేరళలో మాత్రం కాంగ్రెస్ అధ్యక్షుడిని కమ్యూనిస్టు పార్టీ జైలులో పెట్టింది. అలాగే బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ లాలూప్రసాద్‌యాదవ్ పాదాలను తాకారు.



కానీ ఇదే మమత గతంలో పార్లమెంటులోనలే లాలూ అవినీతిపరుడని అన్నారని మండిపడ్డారు. పాట్నాలోజరిగిన సమావేశంలో మొత్తం 17 ప్రతిపక్ష పార్టీలుపాల్గొన్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించడానికి ఐక్యంగా పోరాడాలని తమ విభేదాలను పక్కనపెట్టి పనిచేయాలని తీర్మానిం చాయి. ఈ కూటమికి పిడిఎగా పేరు పెట్టారు. జులైనెలలో సిమ్లాలో జరిగే సమావేశంలో అధికారికంగా ఈపేరుప్రకటిస్తామని ప్రతిపక్షాలు చెపుతున్నాయి.

# తన ఛాంబర్‌లో దక్షిణద్వారం తెరిపించిన సిఎం సిద్ధరామయ్య



**బెంగళూరు,జూన్ 25:** అసెంబ్లీఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత పాలనపగ్గాలుచేపట్టిన సిద్ధరామయ్య సాహసనిర్ణయం తీసుకున్నారు. సుదీర్ఘకాలంగా మూసివేసిన సిఎం ఛాంబర్ ద్వారాలను తెరిపించారు. వాస్తునిపుణులను సంప్రదించి వారిసూచనలమేరకు విధానసౌదలోని తన ఛాంబర్‌లో మార్పులుచేర్పులుచేయించారు. ఛాంబర్‌లో అడుగుపెట్టడానికి ఇప్పటివరకూ అందుబాటులో ఉన్న ద్వారాన్ని మూసివేసారు. దానికి బదులు దక్షిణద్వారాన్ని వినియోగంలోకి తెచ్చారు. ఐదేళ్లుగా మూతపడి ఉన్న ఈ ద్వారం వాస్తుపూజలునిర్వహించిన అనంతరం తెరిచారు. సిద్ధరామయ్యఈ ద్వారంనుంచే తన ఛాంబర్‌లోకి ప్రవేశించారు. ప్రజల సంక్షేమం పట్ల శ్రద్ధపరిపాలనలో నిజాయితీ కర్తవ్యం పట్ల విధేయత మనలో ఉంటే వాస్తుకూడా చిన్నబోతుందని సిఎం సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. వాస్తుదోషాలకారనంగా ఐదుసంవత్సరాలుమూతపడిన విధానసౌధలోని ముఖ్యమంత్రి కార్యాలయం దక్షిణద్వారాన్ని ఈరోజు తెరిచామని ఆయన తెలిపారు. గతంలోని ముఖ్యమంత్రులు పలు వాస్తుదోషాలుచూపించి ఈ ద్వారాన్ని మూసివేసారు. అలాగే పడమటివైపు ఉన్న ద్వారాన్ని కూడా పలు సంవత్సరాలుగా మూసి ఉంచారు. మాజీ సిఎం యెడియూరప్ప అయితే తన పేరులో అదనపు అక్షరం మార్చుకుని వాస్తుదోషం లేకుండాచేసుకున్నట్లుప్రకటించారు.

# కిడ్నాప్ అనుకుని ఉబెర్ డ్రైవర్‌పై కాల్పులు



**టెక్సాస్,జూన్ 25:** కిడ్నాప్ అయ్యాననుకుని అపోహపడిన ఒక మహిళ ఉబెర్ డ్రైవర్‌పై కాల్పులు జరిపింది. అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన మహిళ ఫోబె కోపాస్ ఉబెర్ ట్యాక్సీలో ప్రయాణిస్తుండగా తాను కిడ్నాప్ అయ్యానేమోనన్న అను మానం కలిగింది. తనను మెక్సికో తీసుకెళ్లిపోతున్నాడని భ్రమపడింది. ఆ వెంటనే మరేం ఆలోచించకుండా తుపాకీతో కాల్పులు జరిపింది. పోలీసులు ఆమెపై నేరపూ రిత దాడికి పాల్పడిన అభియోగాలు నమోదుచేసారు. 1.5 మిలియన్ డాలర్ల బాం డ్‌పై విడుదల చేసారు. కాగా ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న డ్రైవర్‌కు బుధవారం లైఫ్ సపోర్టు తొలగించినట్లు ఆయన కుటుంబసభ్యులు తెలిపారు. పోలీసుల వివ రాలప్రకారం కెంటకీకి చెందిన నిందితురాలు కోపాస్ టెక్సాస్‌లో తన బాయ్ ఫ్రెండ్‌ను కలిసేందుకు వచ్చింది. స్థానిక కేసినో వద్ద ఉన్న తన బాయ్‌ఫ్రెండ్‌ను కలిసేందుకు ఉబెర్ ట్యాక్సీ ఎక్కినట్లు దర్యాప్తులో తెలిపింది.

# విద్యుత్‌షాక్‌కు గురై రైల్వేస్టేషన్‌లో యువతి మృతి

**న్యూఢిల్లీ, జూన్ 25:** దేశరాజధాని రైల్వేస్టేషన్‌లో ఒక మహిళకు విద్యుత్‌షాక్ తగిలి మృతిచెందింది. అకాల భారీ వర్షాలతో రైల్వేస్టేషన్‌లో పేరుకున్న భారీ వర్షాలకు ఆమెకు విద్యాదాఘాతం తగిలింది. తూర్పుఢిల్లీలోని ప్రీత్‌విహార్‌కు చెందిన సాక్షి అహూజా ఉదయం 5.30 గంటలకు మరో ఇద్దరుమహిళలు, ముగ్గురుచిన్నారులతో కలిసి రైల్వేస్టేషన్‌కు వచ్చింది. నడిచేందుకు పక్కనే ఉన్న ఒక విద్యుత్ స్తంభాన్ని ఆసరాచేసుకోవడంతో ఆమకు వెంటనే షాక్ తగిలి అక్కడికక్కడే కుప్పకూలింది. అక్కడే ఉన్న పలువురు ప్రయాణీకులు ఆమెను వెంటనే ఒక ఆసుపత్రికి తీసుకునివెళ్లారు. చికిత్సపొందుతూ ఆమె మృతిచెందిందని వైద్యులు తెలిపారు. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్ ఎగ్జిట్ నంబర్‌వన్ వద్ద ఈసంఘటన జరిగింది. తామక్కడికి చేరుకునేసరికి ఆమహిళ స్పృహతప్పి పడి ఉందని పోలీసులు తెలిపారు. సాక్షి అహూజా సోదరి మాధవి చోప్రా ఆమెను ఎల్‌హెచ్ ఎంసి ఆసుపత్రికి తీసుకెళ్లిందని అక్కడకు వెళ్లేసరికే ఆమె చనిపోయిందని వైద్యులు తెలిపినట్లు తెలిపారు. అదికారుల నిర్లక్ష్యంపై సాక్షి సోదరి ఫిర్యాదులుచేసింది. దీనిపై కూడా కేసులు నమోదుచేసినట్లు తెలిపారు. సాక్షి తండ్రి లోకేష్ కుమార్ చోప్రా కూడా అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. మేం చండీఘర్‌కువెళుతున్నామని, తాను పార్కింగ్



ప్రాంతంలో ఉన్నానని, ఆసమయంలోనే తన కుమార్తె సాక్షి అహూజా విద్యుత్‌షాక్‌కు దురయి మృతిచెందిందన్న సమాచారం అందిందని ఇదంతా కేవలం రైల్వే అధికారుల నిర్లక్ష్యం వల్లనే జరిగిందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్‌స్తంభం దిగువభాగంలో పడి ఉన్న విద్యుత్ వైర్లనుంచే ఆ ప్రమాదం సంభవించిందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

# 'గూడెం'లో సంఘటిత శక్తిగా ఆర్యవైశ్యులు

## మా అందరిదీ ఒకే మాట..ఒకే బాట.: గమిని సుబ్బారావు

**తాడేపల్లిగూడెం,జూన్25,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో ఆర్యవైశ్యులు సంఘటిత శక్తిగా ఐక్యతను చాటుతున్నారు.మా అందరిదీ ఒకే మాట...ఒకే బాట..అంటూ ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గమిని సుబ్బారావు చాటి చెప్పారు. స్థానిక గమిని ఫంక్షన్ హాలులో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాడేపల్లిగూడెంలో 1952 లో ఆర్యవైశ్య సంఘం స్థాపించబడిందన్నారు. తనతో పాటు అనేకమంది ప్రముఖులు అధ్యక్షులుగా చేయడం జరిగిందన్నారు. అనేక సామాజిక సేవా కార్యక్రమాలతో రోజురోజుకీ ఆర్యవైశ్యులు విలువ పెరిగేలా చేసామన్నారు. తాడేపల్లిగూడెంలో నేడు ఆర్య వైశ్యులు ఒక సంఘటిత శక్తిగా, నిర్ణయాత్మక శక్తిగా ఎదిగారన్నారు. మారం వెంకటేశ్వరరావు గౌరవ అధ్యక్షులుగా ఎన్నో సేవా,అభివృద్ధి కార్యక్రమాలతో తాడేపల్లిగూడెం శ్రీ ఆర్యవైశ్య సంఘం గౌరవ,ప్రతిష్టలు మరింత పెరిగాయన్నారు. వాసవి మాత ఆలయం అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఆలయ ప్రాంగణంలో ఆంజనేయస్వామి విగ్ర హాన్ని కూడా ప్రతిష్టించారన్నారు. ఇటీవల జరిగిన శ్రీనివాసుని కళ్యాణం, ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనాలు ఐక్యతను చాటేలా నిర్వహించామన్నారు. ఆర్యవైశ్యులందరినీ ఏకత్రాటిపైకి తీసుకువచ్చి ఒకే మాట...ఒకే బాట....లా చేయడంలో మారం వెంకటేశ్వరరావు కృషి ఎనలేనిదన్నారు. కొన్ని అవాంఛనీయ పరిణామాలతో 2022 నవంబర్ 9వ తేదీన సంఘం తీసుకున్న ఒక నిర్ణయం విషయంలో తిరిగి ఈ ఏడాది 2023 జూన్ 2వ తేదీన దానిని పున:సమీక్షించి ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటూ సంఘం తీర్మానం చేసిందని గమిని సుబ్బారావు తెలియజేసారు. దానికి సంబంధించిన తీర్మానం కాపీ ప్రతిని కూడా ఆయన మీడియాకు అందజేసారు.. సంఘంలో అనేక పార్టీలకు చెందినవారు ఉన్నప్పటికీ సంఘ పరంగా వచ్చేసరికి తామంతా ఏకత్రాటిపై ఉంటామన్నారు. మారం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం ఆర్యవైశ్య సంఘం మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు.

**బిజెపిని వీడుతున్నా : గమిని:** ప్రస్తుతం బిజెపి లో ఉన్న తాను త్వరలోనే ఆపార్టీని వీడుతున్నానని గమిని సుబ్బారావు వెల్లడించారు.తనకు బిజెపిలో మంచి గౌరవమే లభించిందన్నారు. అయినప్పటికీ ఆపార్టీనివీడాలని నిర్ణయించుకున్నానని చెప్పారు. కొద్ది రోజుల్లోనే ఏపార్టీలోకి వెళ్లేది నిర్ణయించుకుని తన రాజకీయ భవిష్యత్తును ప్రకటిస్తానని గమిని తెలియజేసారు.



ఆశీర్వచన మండపంలో భీమవరం కలెక్టర్ పి.ప్రశాంతి మరియు కె.హైమవతి ఐఏఎస్ లతో ఆలయ ఇఒ డి.భ్రమరాంభ

# భక్తకోటితో ఇంద్రకీలాద్రి: లోక సంరక్షణకు సూర్యోపాసన

**ఇంద్రకీలాద్రి, జూన్ 25, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ప్రతి ఆదివారం లోక సంరక్షణార్ధం నిర్వహించే సూర్యోపాసనలో వేద పండితులు అరుణం, సౌరం, ఆదిత్య హృదయం తదితర మంత్రపూర్వక అర్చనలతో ఆదిత్య మండల పూజ క్రతువులు నిర్వహించి, స్వామివారికి నివేదించిన గోదుమ పాయసం భక్తులకు ప్రసాదముగా పంపిణీ చేశారు.

**ఆషాడం సారె :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో అమ్మవారికి పవిత్ర సారె సమర్పించుటకు ఆదివారం ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు అనుమోలు ఉదయలక్ష్మి, సత్తెనపల్లి నుండి త్రిశక్తి దుర్గాపీఠం నుండి వి.హనుమత్ స్వామి వారి బృందం, కృష్ణలంక నుండి గంగానమ్మ మహిళా భక్త బృందం 250 మంది, విజయవాడ నుండి ఎస్ వరలక్ష్మి బృందం 250 మంది, ఎస్ ప్రసాద్, విజయవాడ వారి బృందం 100 మంది, నాగలక్ష్మి, కృష్ణలంక బృందం 50 మంది మరియు వివిధ ప్రాంతాలకు చెందిన బృందాలు కలిపి మొత్తం 1400 మందికి పైగా భక్తులు ఆషాడం ఆడపడచు అమ్మవారికి సారె సమర్పణకు రాగా, ఆలయాధికారులు వారిని స్వాగతించి, అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి, 6వ అంతస్థులో అమ్మవారికి వేద పండితులు పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు అందచేయడం జరిగినది.

**అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్ధం భీమవరం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఐఏఎస్ మరియు కె.హైమవతి ఐఏఎస్'లు రాగా వారిని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంభ ఆలయ మర్యాదలతో స్వాగతించారు. వీరికి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వీరికి వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఈవో అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదము అందచేశారు. కార్యక్రమంలో ట్రస్టు బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, బచ్చు మాధవీకృష్ణ పాల్గొన్నారు.

### ముగిసిన 12వ జాతీయ మార్షల్ ఆర్ట్స్ 2కే 23 ఛాంపియన్‌షిప్ పోటీలు

# ఓవరాల్ ఛాంపియన్‌గా ఆంధ్రప్రదేశ్ జట్టు



**తిరుపతి (క్రీడ), జూన్ 25, ప్రభాతవార్త:** తిరుపతి వేదికగా ఈ నెల 24 నుండి 25 వ తేది వరకు ఘనంగా 12వ జాతీయ స్థాయి తోంగ్ ఇల్ మూడో మార్షల్ ఆర్ట్స్ 2కే 23 ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ విజేతలుగా ఆంధ్రప్రదేశ్ జట్టు నిలిచింది. ద్వితీయ, తృతీయ స్థానాలను పాండిచ్చేరి, మహారాష్ట్ర రాష్ట్రాలు కైవసం చేసుకొన్నాయి. ఈ పోటీలు వివిధ రాష్ట్రాల నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులతో ఎంతో అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా స్కి అండ్ స్నోబోర్డ్ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మహ్మద్ అర్షద్, కర్లింగ్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి మహమడ్ ద్యానిష్ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాయలసీమ జోన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్. విశ్వనాధ్ రెడ్డి, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ సయడ్ సాహెబ్, రాష్ట్ర రోలర్ స్కీ అసోసియేషన్ చైర్మన్ ఎన్. విశ్వచందన్ రెడ్డి, రాష్ట్ర గ్రప్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సురేంద్ర రెడ్డి, తిరుపతి ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఆంజనేయులు నాయుడు, తోంగ్ ఇల్ మూడో ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు ఇందు, ప్రధాన కార్యదర్శి మణికంఠన్, కర్ణాటక రాష్ట్ర సెక్రెటరీ రజాక్ తదితరులు పాల్గొని వివిధ విభాగాల్లో గెలిచిన వారికి మెడల్స్ ప్రశంసా పత్రాలను, బహుమతులను ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు మాట్లాడుతూ ప్రతి ఆటలో గెలుపోటములు సర్వసాధారణమని క్రీడాకారులు సమయస్ఫూర్తితో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని తెలిపారు. ఈ పోటీల అనంతరం క్రీడాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# నాలుగేండ్లుగా మోత మోగుతున్న విద్యుత్ ఛార్జీలు

## మాజీమంత్రి నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, జూన్ 25, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగేండ్లుగా ఎన్నడూ, ఎక్కడా లేని విధంగా ఏడు సార్లు విద్యుత్ ఛార్జీల పెంపుతో సామాన్యుల జీవనం దుర్భరంగా మారిందని, విద్యుత్ ఛార్జీల మోతను భరించలేని ప్రజలు ఈప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు ఎదురు చూస్తున్నారని మాజీమంత్రి/ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి నాలుగేండ్ల పాలనలో ఇష్టారాజ్యంగా విద్యుత్ ఛార్జీలు పెంచారని, వినియోగదారులు బెంబేలెత్తుతున్నా పట్టించుకోని ఈప్రభుత్వ పాలకులను గద్దెదించే సమయం ఆసన్నమైందని అన్నారు. మోసపూరిత విధానాలతో, అసత్య ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలని వైఎస్ఆర్‌సిపి నాయకులు చేస్తున్న కుటిల ప్రయత్నాలు ఇక సాగవన్నారు. ప్రజలు చైతన్యవంతులై తమ



మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీమంత్రి నెట్టెం రఘురామ్

తీర్పుద్వారా బుద్ధి చెప్పేందుకు ఉవ్విళ్ళూరుతున్నార న్నారు. ఇప్పటికైనా పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించి కుట్ర పూరిత పనులను మానుకోవాలన్నారు. సామాన్యుడికి అండగా నిలిచే తెలుగుదేశం పార్టీ విద్యుత్ ఛార్జీలను తగ్గించా లని డిమాండ్ చేస్తుందన్నారు. కాగా సమావేశంలో టిడిపి వాణిజ్య విభాగం నాయకులు సంకా వెంకట్రావు కూడా పాల్గొన్నారు.

# పోలీసులపై ఫిర్యాదులకు కంప్లైంట్స్ అథారిటీ ఏర్పాటు

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోలీసులపై వచ్చే ఫిర్యాదులను తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీసు కంప్లైంట్స్ అథారిటీని ఏర్పాటు చేసింది. పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యులుగా ముగ్గురు రిటైర్డు ఐఎఎస్, ఐపిఎస్ అధికారులను నియమిస్త ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అధారిటీ సభ్యులుగా రిటైర్డు ఐఎస్ అధికారి ఉదయ లక్ష్మి, రిటైర్ట్ ఐపిఎస్ అధికారి కెవిబి గోపాలరావు,బత్తిన శ్రీనివాసులును ప్రభుత్వం నియమించింది. వీరు పోలీసులపై వచ్చే ఫిర్యాదులను నమోదు చేసుకుని విచారణఫ చేస్తున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు విశాఖపట్టణం, కృష్ణా,పశ్చిమగోదావరి జిల్లాలకు ,రాజమండ్రి, గుంటూరు, ప్రకాశం, నెల్లూరుజిల్లాలకు గుంటూరు, రాయలసీమ జిల్లాలకు కర్నూలు కేంద్రంగా కమిటీలను ఏర్పాటు చేసారు. ప్రతి కేంద్రంలో ముగ్గురు రిటైర్డు డిఎస్పీ, అడిషినల్ ఎస్పీ స్థాయి అధికారులను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# శ్రీవాణిలో రూ.100కోట్లు దోపిడి

## టిడిపి బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుచ్చి రాంప్రసాద్

**నెల్లూరు జూన్ 25, ప్రభాతవార్త-వైద్యం:** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రత్యేక దర్శనమైన శ్రీవాణిలో ప్రభుత్వం రూ.100కోట్లను దోచుకుందని తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుచ్చి.రాంప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చి మాట్లాడుతూ ప్రత్యేక దర్శనాల పేరుతో స్వామి వారి కోట్లాది రూపాయలను దారి మళ్ళిస్తున్నారని ఆరోపించారు. దీనిపై టీటీడీ విడుదల చేసిన శ్వేతపత్రంలో దేవాదాయ శాఖ ద్వారా ధనాన్ని ఖర్చు చేశామని అందులో తెలపడం జరిగిందన్నారు. టీటీడీ స్వయంపాలక సంస్థని దానిపై విచారణ చేసే అధికారం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతోపాటు టీటీడీ కూడా టెండర్ల ద్వారా పిలుస్తారన్నారు. వైసీపీ ఏర్పడిన తరువాత శ్వేతపత్రంలో లబ్దిదారుల పేర్లను ఎందుకు విడుదల చేయకుండా టీటీడీ ఎందుకు గోప్యంగా ఉంచిందో తెలపాలని రాంప్రసాద్ కోరారు. మాకు విచారణలో సుమారు నూరు కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని, ఈ అవినీతిపై వెంటనే సంబంధిత అధికారులు విచారణ చేసి అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి శ్రీకాకుళం, అంతర్వేది, అన్నవరం, కనకదుర్గమ్మ గుడి లో వెండి సింహాలు దొంగతనానికి గురి కావడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దేవాలయాల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. దేవాలయాలపై వస్తున్న ఆదాయాలు ఎక్కడికి పోతున్నాయో అర్థం కాని పరిస్థితిల్లో ప్రజలున్నారన్నారు. గతంలో చంద్రబాబునాయుడు బ్రాహ్మణ సంక్షేమ శాఖ, బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీని ఏర్పాటు చేసి రూ.280 కోట్లను వారి అభ్యున్నతికి ఖర్చు చేయడం జరిగిందని వెల్లడించారు. రూ.50కోట్లతో క్రెడిట్ సొసైటీని ఏర్పాటు చేశామన్నారు.తద్వారా వేలాదిమందికి ఉపాధి అవకాశాలను కల్పించిన ఘనత టీడీపీదేనన్నారు. గతంలో 54వేల సభ్యత్వ నమోదులు చేశామని, వైసీపీ ఏర్పడిన నంతరం కనీసం 8వేల సభ్యత్వాలను పూర్తి చేయలేక పోయిందని విమర్శించారు. నాలుగున్నరేళ్ళలో ఆసొసైటీ ఎక్కడ ఉందో కూడా తెలియదని, బడ్జెట్‌లో మాత్రం రూ.800కోట్లు బ్రాహ్మణ కార్పొరేషన్‌కి విడుదల చేశామని ప్రభుత్వం లెక్కలను చూపుతోందన్నారు. ఖర్చు చేసింది శూన్యమని, ఆ నిధులను నవరత్నాలకి మళ్లించారని ఆయన వివరించారు.



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న బుచ్చి రాంప్రసాద్

గతంలో బ్రాహ్మణ కార్పొరేషన్ల లోనే అమ్మఒడి పెట్టిన ఘనత చంద్రబాబుదన్నారు. వేదపఠనం చేసే పిల్లలకు స్టైఫండ్‌లు అందించామని అన్నారు. కార్పొరేషన్లో నిధులు లేవు, జీతాలు మాత్రం ఆన్‌లైన్‌లో వేస్తు న్నారని, బ్రాహ్మణ కార్పొరేషన్‌ని జగన్ నిర్వీర్యం చేశాడన్నారు. రాష్ట్రంలో బ్రాహ్మణుల ఆస్తులను కూడా కాపాడుకోలేని పరిస్థి తుల్లో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఏది ఏమైనా ఇలాంటి సమస్యల నుండి బయటపడాలంటే బ్రాహ్మణు లందరూ కలిసికట్టుగా ఉండి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు వేసి గెలిపించుకుంటేనే మన హక్కులను మనం కాపాడు కోగలమన్నారు. మనకు రక్షణ కలగడమే కాకుండా మనకు సంక్షేమాన్ని చంద్రబాబు నాయుడు అందించగలద న్నారు. రాష్ట్రంలో సిక్సీ దేవాలయాలు ఉన్నాయని అందులో పూజారులకి దేవాదాయ శాఖ వేతనాలు చెల్లించదని దేవాలయాలకు ఉన్న భూముల పంటలు చేతికొస్తే మాకు జీతాలు ఇస్తారని పూజాలు తెలపడం జరిగిందన్నారు. ఇలాంటి అనేక సమస్యలు ఎన్నో ఉన్నాయని ఆ సమస్యల పరిష్కారానికి ఒకటే మార్గమని అది టీడీపీని అధికారంలోకి తీసుకురా వడమే నన్నారు.

ఈ సమావేశంలో ఉచ్చి భువనేశ్వర్‌ప్రసాద్, మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ తడకపల్లి.సుధారాణి, సాయిరాం, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఈత నేర్చుకొని ప్రమాదాల నుండి సురక్షితులు కావాలి

## ఉచిత శిక్షణలు పొందిన స్విమ్మర్లకు సర్టిఫికెట్లు బహూకరణ

**జగ్గయ్యపేట, జూన్ 25, ప్రభాతవార్త :** ఈత నేర్చు కుని ఆరోగ్యాన్ని కాపాడుకోవటంతోపాటు నీటి ప్రమాదాల్లో తనతోపాటు ఇతరులను కూడా కాపాడే ఉద్దేశ్యంతో వేసవి ఉచిత ఈత శిక్షణ కార్యక్రమాలను నిర్వహించిన జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ ప్రతినిధులు ఆదివారం వారికి సర్టిఫికెట్లు పంపిణీచేశారు. ఇలా ఇంతకు ముందు శిక్షణ పొందిన స్విమ్మర్లు ఇటీవల దేశ రాజధాని న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ ఎస్‌బికెఎఫ్ 8వ జాతీయ ఈతల పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటకు ఖ్యాతిని సమపార్జిస్తూ 22 మంది పాల్గొని మొత్తం 59 పతకాలు సాధించిన విషయం పాఠకులకు విదితమే. ఆదివారం కౌతావారి అగ్రహారం శ్రీఓంకారేశ్వరస్వామి ఆలయంవద్ద శిక్షణ పొందిన పాలేటి ఒడ్డున శిక్షణ పూర్తిచేసుకున్న స్విమ్మర్లను ప్రోత్సహిస్తూ వారికి అసోసియేషన్ ప్రతిభ సర్టిఫికెట్లు బహూకరించారు.

కార్యక్రమంలో రాంకో సిమెంట్ వైద్యులు రాజా కేశవ్‌ప్రసాద్, జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు- లక్ష్మీ, అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, కార్యనిర్వాహక సభ్యులు కుర్రా శ్రీనివాసరావు, కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు రాటకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# తెలుగు తమ్ముళ్ల మధ్య వార్

## పార్థసారథి, సవిత వర్గాల ఘర్షణ

## బస్సుయాత్రలో ఉద్రిక్త వాతావరణం

**పెనుకొండ జూన్25 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర పెనుకొండలో అభాసు పాలైంది. బి.కె.పార్థసారథి, సవితమ్మ వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుంది. నివురుగప్పిన నిప్పులా ఉన్న వర్గపోరు బస్సు యాత్రలో భగ్గుమంది. నువ్వానేనా అనే రీతిలో ఎన్టీఆర్ విగ్రహం సాక్షిగా ముష్టియుద్ధానికి దిగారు. ఇరువర్గాలు తన్నులాటలో ఒక వ్యక్తికి స్వల్పగాయా లైయ్యాయి. తిమ్మాపురం నుంచి పట్టణంలోకి ప్రవేశించిన బస్సు యాత్రను స్వాగతం పలకడానికి ఎన్టీఆర్ సర్కిల్ వద్ద సవితమ్మ వర్గం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. యాత్రలో పాల్గొన్న నాయకుందరికీ పూలమాలు వేసేందుకు సవిత వర్గం నాయకులు, కార్యకర్తలు వేచి ఉన్నారు. ఈనేపథ్యంలో నాయకులు ఎన్టీఆర్ ఇప్పటికే ఆలస్యమైందని ఇలాంటివి అవసరం లేదని ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేసి జెండా కర్రను విసిరి వేశారు. జెండా కర్ర నేరుగా వెళ్లి శివ అనే వ్యక్తి తలకు తగిలి గాయమైంది. ఈ సంఘటనతో బి.కె వర్గం తరగబడి జెండా కర్ర విసిరిన వ్యక్తిపైకి దాడికి దిగారు. ఇరువర్గాలు ఒక్కరిమీద ఒకరూ పడి ముష్టియుద్ధంకు పాల్పడ్డారు. అక్కడే ఉన్న నాయకులు వారిని వారించే ప్రయత్నం చేసినప్పటికీ ఘర్షణ ఆపలేకపోయారు.జ జై బి.కె, జై సవితమ్మ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పోలీసులు రంగప్రవేశం చేసి కర్ర విసిన వ్యక్తి అక్కడి నుంచి తీసుకెళ్లారు. ఒకే పార్టీకి చెందిన ఇరువర్గాలు ఇలా ముష్టి యుద్దానికి పాల్పడం ప్రజల్లోచర్చనీయాంశమైంది. పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటలాంటిది. ?ఇలాంటి నియోజకవర్గంలో వర్గాపోరుతో నాయకులు, కార్యకర్తలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇరువర్గాలనాయకులపై అధిష్టానం దృష్టి సారించి ఆదిలోనే వర్గపోరు తుంచివేసి ఉంటే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకునే పరిస్థితు లుండవు. ఒక పక్కనాయకులు, మరోపక్క కార్యకర్తలు ఎటుపో వాలో తెల్చుకోలేక సతమతమౌతున్నారు. ఇప్పటికైనా అధిష్టానం దృష్టి సారించి వర్గాపోరుకు ఫుల్‌స్టాప్ పెట్టకపోతే భవిష్యత్తులో ఇలాంటి సంఘటలు మరిన్ని చోటుచేసుకుని పార్టీ నియోజకవర్గంలో పట్టుకోల్పోయో ప్రమాదంఉందనివిశ్లేషకులు అభిప్రాయంవ్యక్తం చేస్తున్నారు.



తన్నుకుంటున్న టిడిపి కార్యకర్తలు



పోలీసులు లాక్కెళ్లుతున్న ఘర్షణకు కారకుడైన వ్యక్తి

# టీస్టాల్‌లో చోరీకి బాలుడు యత్నం.. విద్యుత్‌షాక్‌తో మృతి



**గుంటూరు, జూన్ 25 ప్రభాతవార్త :** విద్యుత్‌షాక్‌తో బాలుడు మృతి చెందిన సంఘటన ఆదివారం స్థానికంగా పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక కలెక్టర్, ఎస్‌పి కార్యాలయాలకు సమీపంలో ఈ సంఘటన జరిగింది. లింగంగుంట్ల ప్రభుత్వసుపత్రి సమీపంలో టీస్టాల్ నిర్వహకులు యధావిధిగా షాపు మూసి వేసి శనివారం రాత్రి ఇంటికి వెళ్లారు. కాగా టీస్టాల్‌లో చోరీ చేసేందుకు మణికంఠ అనే 13సంవత్సరాల బాలుడు ప్రయత్నించాడు. చోరీ చేసే క్రమంలో బాలునికి కరెంట్‌షాక్ తగిలింది. దీంతో అక్కడకక్కడే మణికంఠ మృతిచెందాడు. స్థానికుల సమాచారం మేరకు మృతదేహన్ని పోలీస్‌లు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# బస్సు యాత్రకు అనూహ్యస్పందన

**అనంతపురం, జూన్ 25 ప్రభాతవార్త బ్యూరో :** చైతన్య యాత్రలో భాగంగా ఆదివారం రొద్దంలో చైతన్య యాత్రకు అడుగడుగునా జనాలు నీరాజనం పలికారు. ఈ సందర్భంగా మండలంలో రొద్దం తురకలపట్నం చినమంతూరు చెరుకూరు పెదమంతూరు కలిపి గ్రామాల్లో బస్సు యాత్ర పర్యటన కొనసాగించారు. మాజీ ఎమ్మెల్యే పార్థసారధి, మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, మాజీ ఎంపి నిమ్మలకిష్టప్ప, గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎక్కడ చూసినా హత్యలు హత్యాచారాలు దుర్మార్గాలు దొంగతనాలు బెదిరింపులు తప్ప రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి సంక్షేమం లేదని ఐదు సంవత్సరాల పాప నుంచి 60 సంవత్సరాల వృద్దులను అత్యాచారాలు చేస్తున్నారని రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండాపోయిందని మహిళ్యా సాధికారత అంటే జగన్ ప్రభుత్వంలో ఇదే నేమోనని తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో బస్సు యాత్ర మొదలు పెట్టినప్పుడు నుంచి వైఎస్ఆర్ పార్టీ నాయకులకు వెన్నులో వణుకు పుడుతుందన్నారు. మండలంలో ఎక్కడ చూసినా తెలుగుదేశం ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులు కనపడుతున్నాయని భవనాలు స్కూల్ కాలేజీ సిమెంట్ రోడ్లు అంగన్‌వాడీ సెంటర్లు ఒకటేమిటి కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసే ఈ రోజు ప్రజల్లోకి వస్తున్నామన్నారు. అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుకి రెండు కలలాంటివని జనాలు ఈ రోజున మార్పు కోసం ఆరాట పడుతున్నారని అందు కోసం మహిళలకు పెద్దపీట వేస్తూ మినీ మేనిఫెస్టో విడుదల చేసేమన్నారు. ఈ రోజు ఎక్కడ చూసినా రాష్ట్రంలో గంజాయి మత్తు పదార్థాలు మద్యపానం అక్రమంగా ఏరులై పారుతుంది అన్నారు. ఆ రోజున చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సంపద సృష్టించి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేశాడు. ఈ రోజున జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో భవనాలను భూములను ఖజానాలను అమ్మకానికి పెట్టి రాష్ట్రాన్ని దివాలా తీశారు. కేసుల భయంతో కేంద్రం వద్ద మోకరిల్లితో రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకురాలేని దద్దమ్మని నెల నెల ఒకటో తారీఖున అధికారులకు వేల్చిన జీవితాలను 15వ తారీఖున వరి ఖాతాలోకి వేస్తున్నారని నెల వచ్చిందంటే అప్పుడు ఎక్కడ దొరుకుతుందని వారి దగ్గరికి వెళ్లి అడ్డుక్కుతినే పరిస్థితి రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చాడు అన్నారు. అన్ని వర్గాల వారు ఈ రోజున వైఎస్ఆర్ ప్రభుత్వాన్ని చీదరించే పరిస్థితి ఏర్పడిందని ఇలాగే జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగితే కడపలో ఉన్న చంటి బిడ్డకు కూడా అప్పు మోపే పరిస్థితి వస్తుందని ఎద్దేవా చేశారు. మండలంలో అడుగుపెట్టిన తేదేపా శ్రేణులకు మండల ప్రజలు అడుగడుగునా నీరాజుల పలుకుతూ పూల వర్షం కురిపిస్తూ డబ్బులు వాయిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిటి నాయుడు అంబిక లక్ష్మీనారాయణ సవితమ్మ, సుబ్బరత్నమ్మ, నరసింహులు, చిన్నపయ్య, జివిపి నాయుడు మాధవ నాయుడు, చంద్రమౌలి నరహరి, వెంకటరామిరెడ్డి, రామకృష్ణ మురళి, నాగేంద్ర, పవన్ కార్యకర్తలు, నందమూరి అభిమానులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎక్కడ సమస్యలు తలెత్తకుండా పోలీసులలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.





బహిరంగ సభ సమావేశంలో మాట్లాడుతున్న బికె.పార్థసారధి, భారీగా తరలివచ్చిన టిడిపి అభిమానులు

# విశిష్ట వ్యక్తి బొడ్డేపల్లి రాజగోపాలరావు
# రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు



**శ్రీకాకుళం, జూన్ 25 ప్రభాతవార్త**

విశిష్ట వ్యక్తి బొడ్డేపల్లి రాజగోపాల్ అని, ఆయన శత జయంతి ఉత్సవాలను వంద రోజులపాటు నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావుఅన్నారు. స్థానిక ఎన్‌టిఆర్ మున్సిపల్ గ్రౌండ్స్‌లో శత జయంతి ఉత్సవాల ముగింపును నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసాదరావు మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చిన రోజుల్లో జరిగిన మొదటి ఎన్నికల్లో ఆయన తలపడ్డారు. సామాన్య కుటుంబంలో జన్మించి ఆరుసార్లు పార్లమెంట్‌లో అడుగు పెట్టారు. ఎవరి దన్నూ లేకుండానే విజయ పథాన




దూసుకుపోయారు. మూడు దశాబ్దాల పాటు ఆయన ఎంపీగా రాణించారు. జిల్లా ప్రగతిలో ప్రముఖపాత్ర నిర్వహించారు గనుక సిఎం జగన్ ఆయన శతజయంతి ఉత్సవాలు ప్రభుత్వం తరపున నిర్వహించాలని నిర్ణయించారు. ఆ మేరకు జిల్లా ప్రజలు, రాష్ట్ర ప్రభుత్వం కలిపి ఈ వేడుకలు నిర్వహించారు. ఆయన ఔన్నత్యాన్ని కొత్త తరానికి తెలిపేందుకు ఆయన్ను ఆదర్శంగా తీసుకుని రానున్న తరాలు రాణించేందుకు వీలుగా, ఆయన్ను గుర్తు పెట్టుకునేందుకు వీలుగా వంశధార ప్రాజెక్టుకు బొడ్డేపల్లి రాజగోపాల్ పేరు పెట్టాము, ఆ రోజు నేను కూడా వైఎస్సార్ క్యాబినెట్లో ఉన్నాను. జిల్లా ప్రజల జీవన ప్రమాణాలు పెంచే ప్రాజెక్ట్ అది. ఆయన ఉంటుండగా నాకు 26 ఏళ్ల వయస్సు ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా పోటీ చేయాలని నా రాజకీయ గురువు డోల సీతారాంకు చెపా ్పరు. అలాగే పోలాకిలో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీగా పోటీ చేయాలని నాకు సూచించారు. స్థానిక సంస్థలలో పని చేసిన ఆ అనుభవం నాకెంతో ఉపయోగపడింది. 1989లో కేబినెట్‌లో నాకొక స్థానం దక్కింది. ఆరోజు శుభాకాంక్షలు తెలిపి, ఇంకా పెద్దస్థాయికి వెళ్లాలి అని ఆకాంక్షించారు. ఏదేమైనప్పటికి ప్రజా క్షేత్రాన అరుదైన వ్యక్తులకే ఇలాంటి గౌరవం లభిస్తుంది. జిల్లా వెనుకబాటుతనాన్ని నివారించాలని సిఎం జగన్ 4వేల కోట్లతో మూలపేట పోర్టు నిర్మాణం చేపట్టారు. బుడగట్లపాలెం హార్బర్ నిర్మిస్తున్నారు. గడచిన నాలుగేళ్లలో అనేకరంగాల్లో ముందుకు వెళ్లాము. మూలపేట పోర్టు పూర్తయితే అనేక మందికి ఉపాధి దొరుకుతుంది. బుడగట్లపాలెం హార్బర్ పనులు పూర్తయితే మత్స్యకారులు వలస వెళ్లే అవసరమే ఉండదు. స్థానికంగానే ఉపాధి దక్కడంతో పాటు గుజరాత్ లాంటి వేరే రాష్ట్రాలకు పోయి సమస్యలు ఎదుర్కోవల్సిన దుస్థితి ఉండదు. 1955లో మొదలు పెట్టిన వంశధార ప్రాజెక్టును సిఎం జగన్ పూర్తి చేయనున్నారు. అలానే గొట్టా బ్యారేజ్ దగ్గర చేపడుతున్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులు పూర్తయితే ఉద్దానానికి సైతం తాగునీరు అందించవచ్చు. అలానే మరోమూడు నియోజకవర్గాలకు తాగు, సాగునీరు సునాయసంగా అందించవచ్చు.ఇందుకు సంబంధించి పనుల పూర్తికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది. అనుకున్న విధంగా అన్ని పూర్తయితే మనపెద్దలు కలలు గన్న శ్రీకాకుళాన్ని మనం చూస్తామని మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు.

# దొంగలు హల్‌చల్

**ఆమదాలవలస, జూన్ 25 ప్రభాతవార్త**



సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో దొంగలు హల్‌చల్ చేశారు. పురుషోత్తపురం గ్రామంలో గల శివాలయం, మందలమ్మ తల్లి పేరంటారు, సంతోషిమాత, కోదండరామస్వామి ఆలయం, త్రినాధస్వామి ఆలయాల్లో శనివారం అర్ధరాత్రి దొంగలు భీభత్సం సృష్టించారు. ఈ ఆలయాల్లో అర్ధరాత్రి దొంగలు దోపిడీకి పాల్పడ్డారు. శ్రీకోదండరామస్వామి ఆలయంలో స్వామివారి కిరీటాలు, వెండి వస్తువులు దొంగిలించారు. శివాలయంలో పూజల కోసం ఉపయోగించే వెండి వస్తువులను దొంగలు అపహరించారు. త్రినాధస్వామి ఆలయంలో స్వామివారి బంగారు కళ్లు, సుమారు కిలో వెండి కిరీటాలు దోచుకుపోయినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. రాత్రి సమయంలో దొంగలు ఆలయాల్లో దోపిడీ సృష్టించడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. ఎన్నడూ లేని విధంగా ఒకేసారి ఐదు ఆలయాల్లో దొంగలు పడడంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆలయాలను సరుబుజ్జిలి పోలీసులు పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

# నౌపడలో పాలపోలమ్మ తల్లి సంబరాలు ప్రారంభం

**సంతబొమ్మాళి, జూన్ 25 ప్రభాతవార్త**



కోర్కెలు తీర్చే తల్లి కొంగు బంగారమైన శ్రీపాలపోలమ్మ తల్లి ఉత్సవాలు (బల్లోల సంబరం మహోత్సవాలు) ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ఆదివారం ఉదయం 9 గంటల నుంచి పగటి వేషాలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. మూడు గంటల నుంచి ఉత్తరావెల్లి విజయనగరం జిల్లా వారిచే అన్ని వీధుల్లో బిందెలు, కర్ర డ్యాన్సులు, రాత్రికి బుర్రకథ నిర్వహించారు. ఉత్సవాలు ఈ ఏడాది మూడు రోజులు నిర్వహించడానికి లేబర్ యూనియన్, గ్రామపెద్దలు, స్థానిక యువత నిర్ణయించారు. మరో రెండు రోజులు పగటి వేషాలతో పాటు ఒరిస్సా వారిచే థూమ్ ధడాక, వైజాగ్ వారి మెగాడాన్స్ ఈవెంట్ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. మంగళవారం ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు, మొక్కుబడులు చెల్లిచండం జరుగుతుందని, అన్ని వీధుల్లో కాళీమాత డాన్సులు, డిజె ప్రోగ్రామ్స్ బాణాసంచా కాల్పులు జరుగుతాయని తెలిపారు. సకాలంలో వర్షాలు కురవాలని, గ్రామ ప్రజలు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి సంవత్సరం గ్రామస్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాలతో పోలమ్మ ఉత్సవాలు గ్రామపెద్దలు, గ్రామ ప్రజలు, లేబర్ యూనియన్, స్థానిక యూత్ ఆధ్వర్యంలో జరుపుతుంటారు. మంగళవారం పోలమ్మతల్లిని ప్రతి ఒక్కరూ సాంప్రదాయవస్త్రాలు ధరించి దర్శించుకోవాలని కోరారు.



# శ్రీపోలమ్మ గుడి అభివృద్ధికి కృషి చేయాలి
# వైకాపా రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి చిరంజీవినాగ్

**ఆమదాలవలస, జూన్ 25 ప్రభాతవార్త**



ఎ పోలపోమల్మ గుడి అభివృద్ధికి నూతన ఆలయ పాలక మండలి సభ్యులు కృషి చేయాలని వైకాపా రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. శనివారం శ్రీపోలపోమల్మ గుడి ఆవరణలో నూతన పాలక మండలి సభ్యులు ఏ క ౹ గ్రీ వ ం గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చిరంజీవినాగ్ మాట్లాడుతూ పూర్వం నుంచి ఉన్న పాత కమిటీని మార్చాలని ఉద్దేశ్యంతో కొత్త కార్యవర్గాన్ని నియమించడం జరిగిందన్నారు. కొందరు పోలపోలమ్మ గుడి వ్యవహారంలో రాజకీయం చేయడం తగదన్నారు. గుడి విషయంలో టీడీపీ అధ్యక్షుడు తమ కుటుంబంపై లేనిపోని ఆరోపణలు చేయడం తగదన్నారు. ఎన్నో దేవాలయాలకు తమ కుటుంబం విరాళాలు ఇస్తున్నామని అన్నారు. ఏమైన అపోహాలు ఉంటే మంగళవారం ఉదయం 11 గంటలకుతమ కుటుంబం వచ్చి దీపం ఆపుతామని, నీకు (కూనరవికుమార్) దమ్ము ధైర్యం ఉంటే నీ భార్య పిల్లలతో వచ్చి ఈ నిరూపణకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. ఆరోపణలు చేసేటప్పుడు అన్ని విషయాలను తెలుసుకుని మాట్లాడాలని రవికుమార్‌కు హితవు పలికారు. అనంతరం పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కూన బాలకృష్ణ, ఆలయ కమిటీ కోశాధికారిగా శిల్ల మల్లిఖార్జునరావు, గుడ్ల బాబు, కార్యవర్గ సభ్యులుగా కుసుమంచి శ్యామ్‌ప్రసాద్, కూన రామకృష్ణ, పైడి అయ్యప్ప, దుంపల శ్యామలరావు, కూన కార్తీక్‌రాజు, సనపల మధు, బొడ్డేపల్లి జోగారావుతో పాటు మరో 8 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. అంతకు ముందు పాలకవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేస్తూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

# రాధాకాంత పార్కులో ఆక్రమణలు తొలగించండి



**పలాస, జూన్ 25 ప్రభాతవార్త**

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 12వ వార్డు పరిధిలోనున్న రాధాకంత పార్కులోపల ఆక్రమణలు తొలగింపు చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు, పెంట పోలమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సంబంధిత అధికారులను ప్రజాప్రతినిధులను కోరారు. మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబుకు, కమిషనర్ నాగేంద్రకు ఆదివారం పెంట పోలమ్మ ఆలయం అభివృద్ధి కమిటీ సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బి.షన్ముఖ, ఎన్.భగీరధి, ఎస్.రవి, ఎస్.గిరి మాట్లాడుతూ రాధాకాంత పార్కుపరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేదని నేడు అటువంటి పరిస్థితి లేదన్నారు. పార్కు అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కోరారు. పార్కుపక్క నుంచి గ్రామదేవత పెంట పోలమ్మ ఆలయంకు వెళ్లే దారిలో మూగజీవులను రహదారిమధ్యలో అడ్డదిడ్డంగా కట్టడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఆలయానికి నిత్యం వందలాది మంది భక్తులు దర్శనంకు వస్తుంటారని రహదారి మధ్యలో పేడ, చెత్త, చెదారంతో నడవడానికి కూడా వీల్లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమీపపార్కుకు నిత్యం వందలాది మంది సేద తీరేవారని నేడు ఆ పరిస్థితి లేదన్నారు. ఆహ్లాదాన్నిచ్చే రాధాకాంత పార్కు పరిసరాలలో ఆక్రమణలు తొలగించి, మూగజీవులను కట్టకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ 10, 12 వార్డు కౌన్సిలర్‌లకు ఫిర్యాదు చేయడం జరిగిందని వారు పరిష్కరించకుంటే స్థానిక ప్రజలు యువకులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్.రూపుసుందర్, కె.నాగరాజు, పి.వెంకటరావు, సి.హెచ్.శ్రీనివాసరావు, ఆలయం అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ భారాలను ప్రతిఘటించండి : సీపీఎం పిలుపు

**పలాస, జూన్ 25 ప్రభాతవార్త**



విద్యుత్ 100యూనిట్‌ల లోపు వాడే పేదలకు ఉచితం అని చెప్పి వైసీపీ ఉచితం లేదు కదా అదనపు భారాలు మోపి పేదలు నడ్డి విరుస్తున్నారని, సిపిఎం నాయకులు బి.ఆనందరావు, ఎన్.మోహనరావులు అన్నారు. నేడు నగరంపల్లి, శివరాంపురంలో విద్యుత్ భారాలు కరపత్రాలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు కరెంటు వాడకంపై 13000 కోట్ల రూపాయల ట్రూఆఫ్ చార్జీల పేరుతో ప్రతి వినియోగదారుడుపై అదనపు భారం మోపుతున్నారని వీరు ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి తోడు 2024 భవిష్యత్ ఏడాది కూడా ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో అదనపు చార్జీలు ఈ కరెంట్ బిల్లులోనే మోపారని వారు అన్నారు. కరెంట్ ధర కంటే అదనపు చార్జీలు పేరుతో 95 శాతం ప్రజల వద్ద నుంచి వసూలు చేయడం అత్యంత దారుణమని వారన్నారు. నాణ్యమైన కరెంట్ పేదలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30వ తేదీన విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో ప్రజలు విరివిగాపాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు భానుమతి, రామకృష్ణ, సుగుణవతి, ఎస్.మల్లేసు, ఇప్పిలి బాలకృష్ణ, బి.ధనలక్ష్మి, పాపారావు పాల్గొన్నారు.

# దేవుడు భూముల్లో అక్రమంగా నిర్మిస్తున్న పది వ్యాపార సముదాయాలు
# -చోద్యం చూస్తున్న అధికారులు




**రాజాం, జూన్ 23 ప్రభాతవార్త**

రాజాం పట్టణ పరిధిలో డోలపేటలో ఉన్న శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర దేవాలయానికి చెందిన దేవుడు భూముల్లో మీసాల ఆదినారాయణ అనే వ్యక్తి సుమారుగా సర్వే నెంబరు 94లో సబ్‌డివిజన్ 1నుంచి 25లో 6 ఎకరాల 72 సెంట్లులో 10 షాపింగ్ కాంప్లెక్స్‌లను అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మాధవరావు వెళ్లి నిర్మాణం చేపడుతున్న వ్యక్తిని నిలదీయగా ఆ వ్యక్తి సరైన సమాధానం చెప్పలేకపోయాడు. ఈ నిర్మాణ విషయంలో పై అధికారి అయినటువంటి దేవాదాయశాఖ ఆర్‌జేసీకి ఫిర్యాదు చేయగా ఆ నిర్మాణాలను చేపట్టకుండా నిలుపుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్మాణ విషయంలో కాసులకు కక్కుర్తిపడి మున్సిపల్ సిబ్బంది కాని, రెవెన్యూ సిబ్బంది చాలా కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ అక్రమ కట్టడాలపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన పోలీస్ అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు చేపట్టలేదు. తక్షణమే జిల్లా కలెక్టర్, దేవాదాయ, ధర్మాదాయశాఖ కమిషనర్ ఈ అక్రమ కట్టడాలపై విచారణ జరిపి తక్షణమే దేవాలయ భూముల్లో కట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించి ఆలయ భూములు అనా ్యక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలి.



# నూరుశాతం అర్హులకు ప్రభుత్వ పథకాలను అందజేయడమే లక్ష్యంగా జగనన్న సురక్ష
## - ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**పాతపట్నం, జూన్ 25 ప్రభాతవార్త**

ఎమ్మెల్యే రెడ్డి శాంతి క్యాంపు కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ దేశ చరిత్రలో ప్రతి ఇంటికి వెళ్లి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడుగుతున్న తొలి ప్రభుత్వం మన ప్రభుతమవమని, అర్హత కలిగి ఉండి ఏ కుటుంబమైనా ఫలనా సేవ, ఫలనా పథకం అందలేదని చెప్పే అవకాశం ఉండకూడని విధంగా సమస్యలు పరిష్కరించాలన్నదే జగనన్న ధ్యేయమని అందులో భాగంగానే ప్రతి ఇంటికి జల్లెడ పట్టి అర్హులైన వారిని గుర్తించి పథకాలే కాదు సచివాలయాలు ద్వారా ప్రభుత్వం అందిస్తున్న తొమ్మిది రకాల డాక్యుమెంటేషన్లు కూడా అందజేయడం కోసమే జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తూ దానిలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన మరో ప్రతిష్టాత్మక కార్యక్రమం జగనన్న సురక్ష అన్నారు. దీని ద్వారా నూరు శాతం అర్హులకు ప్రభుత్వ పథకాలను వర్తింపజేయడం,వారికి అవసరమైన ధృవీకరణపత్రాలను పరిష్కరించడం, పౌరుల సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా వాలంటీర్లు, గృహసారధులు,సచివాలయం కన్వీనర్లు ఆధ్వర్యంలో వారి క్లస్టర్ పరిధిలో గల ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వ పథకాల పత్రాలకు సంబంధించిన సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కావల్సిన పత్రాలను వెంటనే సేకరించడం జరుగుతుందన్నారు. సేకరించిన తర్వాత ఏడవ రోజు సచివాలయం పరిధిలో సురక్ష క్యాంపు నిర్వహించి వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, అలాగే మండలస్థాయి అధికారులు ప్రతి సచివాలయాల్లో ఒక్కొక్కరోజు పర్యటించి అక్కడికక్కడే పథకాలు లేదా ధృవీకరణపత్రాలు సమస్యలను పరిష్కరించి ఎటువంటి సేవ రుసుం లేకుండా అదే రోజు లబ్ధిదారులకు అర్హత పత్రాలు అందిస్తారని చెప్పారు.

# జిల్లా దేవాదాయశాఖ సహాయకమిషనర్‌గా చంద్రశేఖర్



**పాతపట్నం, జూన్ 25 ప్రభాతవార్త**

దేవాదాయ, ధర్మాదాయ శాఖ శ్రీకాకుళం సహాయ కమిషనర్‌గా ఎస్.చంద్రశేఖర్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆదివారం నీలమణి దుర్గ అమ్మవారిని, శ్రీనీలకంఠేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వారితో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, ముఖలింగం ఈఓ ప్రభాకర్, ఆలయ రిటైర్డ్ ఈఓ డకర రమణయ్య,నీలమణి దుర్గ ఆలయ ఈఓ టి.వాసుదేవరావు, ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు, కమిటీ సభ్యులు పడ్డ నేతాజీ, సవిరిగాన కృష్ణారావు,ఆలయ అర్చకులు ఎక్స్ అఫీసియో మెంబర్ గానుగుల సంతోష్‌కుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త
25 Glorious years

# బొడ్డేపల్లి శతజయంతి వేడుకల్లో పిఏసిఎస్ 'చింతాడ'ను సన్మానించిన స్పీకర్



**కొత్తూరు, జూన్ 25 ప్రభాతవార్త**

జిల్లా కేంద్రం శ్రీకాకుళంలోని ఏడురోడ్ల కూడలి సమీపంలో గల మున్సిపల్ గ్రౌండ్‌లో ఆదివారం జరిగిన బొడ్డేపల్లి రాజగోపాలరావు శతజయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో కొత్తూరు ప్రాథమిక పరపతి సహకార సంఘం (పిఏసిఎస్) అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణను ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించినట్లు మండలానికి చెందిన పలువురు వైకాపా నేతలు 'ప్రభాతవార్త' ప్రతినిధికి తెలిపారు. సన్మానంతో పాటు జ్ఞాపికను అందజేశారు. స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు జయంతి ముగింపు వేడుకల్లో కొత్తూరు పిఏసిఎస్ అధ్యక్షులు చింతాడ పని తీరును గుర్తించి ఈ సన్మానం జరగడం పట్ల మండలంలోని పలువురు వైకాపా నేతలు చింతాడను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేయడం విశేషం. కార్యక్రమంలో చింతాడ వెంట పలువురు మండల వైకాపా నేతలు ఉన్నారు.



# డ్రైనేజీలు పనిచేయక రోడ్డుపై చెత్తకుప్పలు

**మెళియాపుట్టి, జూన్ 25 ప్రభాతవార్త**

మెళియాపుట్టిలో ఆదివారం కురిసిన వానకు వరద ఎక్కువ అవడం వల్ల డ్రైనేజీలు పని చేయనందున రోడ్డుపై చెత్తకుప్పలుగా తయారై వెళ్లి రావడానికి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలిగింది. డ్రైనేజీలలో పూడికలు తీసి శుభ్రం చేసినా ఇటువంటి ఇబ్బందులు ఎదురవ్వవు. డ్రైనేజీ సంబంధించి పంచాయతీ అధికారులు సర్పంచ్ వాటిపై దృష్టి పెట్టాలని వాపోయారు.

# ఉప్పరబట్టి స్లాబ్ కల్వర్టు బ్రిడ్జ్‌ను ప్రారంభించిన ఎంపి రామ్మోహన్‌నాయుడు

**కొత్తూరు, జూన్ 25 ప్రభాతవార్త**



పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం కుద్దిగాం గ్రామపంచాయతీ పరిధిలోని మాకవరం, వీరనారాయణపురం గ్రామాల మధ్యలో ఉన్న ఉప్పరబట్టి బ్రిడ్జ్ నిర్మాణం కొరకు ఇదివరకు శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తన ఎంపి ల్యాడ్స్ నుంచి రూ.23లక్షల నిధులు కేటాయించిన సంగతి పాఠకులకు విధితమే. ఈ మేరకు ఆయన ఆదివారం ఉప్పరబట్టి స్లాబ్ కల్వర్టు బ్రిడ్జ్‌ను ప్రారంభించారు. దీంతో పాటు మండలంలోని మాకవరం గ్రామపంచాయతీ పరిధిలో ఆయన తన ఎంపీ నిధులతో రూ.2లక్షల రూపాయల నిధులతో చేపట్టిన మంచినీటి పథకాన్ని కూడా ప్రారంభించడం విశేషం. ఎంపి కింజరాపు తన ఎంపి నిధులతో ప్రజల ఇబ్బందులు తెలుసుకుని ఎన్నో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి సమస్యలు పరిష్కారం చేయడం పట్ల మాకవరం, కుద్దిగాం ఏరియా గ్రామాలలో అన్ని వర్గాల ప్రజలు ఎంపీ రామ్మోహన్‌నాయుడు పనితీరు పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు వెల్లువెత్తున్నాయి. ఎంపి రామ్మోహన్‌నాయుడు వెంట పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్‌తో పాటు పలువురు సర్పంచ్‌లు మండల నియోజకవర్గ తెదేపా శ్రేణులు, నేతలు, కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వీరఘట్టం ఇఓపిఆర్‌డిగా రామచంద్రరావు

**వీరఘట్టం, జూన్ 25 ప్రభాతవార్త**



వీఘరట్టం మండల విస్తరణాధికారి మరియు గ్రామీణాభివృద్ధి అధికారిగా (ఇఓపిఆర్‌డి) వి.రామచంద్రరావును నియమిస్తూ ఎంపిడిఓ జి.జయంత్‌ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన ప్రస్తుతం వీరఘట్టం మేజర్‌పంచాయతీ గ్రేడ్ 1 ఎగ్జిక్యూటివ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఇదేస్థానంలో పని చేసిన పి.రాజ్‌కుమార్ గత ఏడాది బదిలీపై ఇతర జిల్లాకు వెళ్లారు. ఈయన స్థానంలో రామచంద్రరావును ఇఓపిఆర్‌డిగా నియమించారు. దీనిపై ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు.

# పేద విద్యార్థినికి చింతామణి ట్రస్ట్ చేయూత



**కవిటి, జూన్ 25 ప్రభాతవార్త**

మండలానికి చెందిన దుమ్ము రజిని సోంపేటలో ఇంటర్మీడియెట్ విద్యాభ్యాసం చేస్తుంది. ఈ విద్యార్థినికి ప్రభుత్వ సహాయ సహకారాలు అందుతున్నాయి.అయితే వసతిగృహంలో ఉండడానికి గాను ఆర్థికలేమి వెంటాడుతుంది. గమనించిన శ్రీచింతామణి ట్రస్టు హైదరాబాద్, కవిటి వారు దుమ్ము రజినికి చేయూత నివ్వడానికి ముందుకు వచ్చారు. ఈ మేరకు ఆదివారం రజిని తల్లికి హాస్టల్ ఖర్చుల నిమిత్తం పది వేల రూపాయలు ఆర్థిక సహకారాన్ని స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు చేతుల మీదుగా అందించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ పాండవ చంద్రశేఖర్, వైఎస్సార్ సీపీ నాయకులు బెందాళం రమణమూర్తి, పిన్నింటి జయరాం, లోకనాధం, పొల్లాయి ఉమామహేశ్వరరావు, యువకులు బావన రవి, కోల ముకిందరావు, కొత్తపల్లి జ్ఞానానందం తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ హ్యాట్రిక్ సాధించిన శ్రీలంక

### 133 పరుగుల తేడాతో ఐర్లాండ్ ఓటమి

**బులవాయో:** ఐసిసి నిర్వహిస్తున్న ప్రపంచ కప్ క్వాలిఫయర్‌లో శ్రీలంక హ్యాట్రిక్ విజయం సాధించింది. వన్డే ప్రపంచకప్ క్వాలిఫయింగ్‌మ్యాచ్‌లో శ్రీలంక ఐర్లాండ్‌తో జరిగినపోరులో 133 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది.

సూపర్‌సిక్స్‌కు అర్హత సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక 49.5 ఓవర్లలో 325 పరుగులకు ఆలౌట్ అయింది. దిము త్‌కరుణరత్నే 103 బంతుల్లో 103 పరుగులుచేసాడు. ఎనిమిది ఫోర్లుసెంచరీలతో చెలరేగాడు. సమరవిక్రమ 86 బంతుల్లో 82




పరుగులుచేసాడు. చనాలుగుఫోర్లుసాధించి అర్థశతకంతో చెలరేగాడు. చివరిలో ధనంజయ డిసిల్వా 35 బంతుల్లో 42 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దాంతో శ్రీలంక భారీ స్కోరుసాధించింది. ఐర్లాండ్ బౌలర్లలో మార్క్ అడైర్ నాలుగు వికెట్లు, మెకార్థి మూడు వికెట్లు తీసాడు. గ్యారెట్ డెలానికి రెండువికెట్లు దక్కాయి. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఐర్లాండ్ 31 ఓవర్లలో 192 పరుగులకు ఆలౌట్ అయింది. హసరంగ మరోసారి ఐదు వికెట్లతో చెలరేగాడు.

తీక్షణ రెండు వికెట్లుసాధించాడు. ఐర్లాండ్ బ్యాటింగ్‌లోకర్టిస్ కిక్యాంఫర్ 39, హ్యారీ టెక్టార్ 33 మినహా మిగిలిన అందరూ విఫలం అయ్యారు. వరుసగా మూడు మ్యాచ్‌ల్లోను ఓడిన ఐర్లాండ్ సూపర్‌సిక్స్ రేసునుంచి తప్పుకుంది. అంతేకాకుండా భారత్ వేదికగా జరిగే వన్డేప్రపంచకప్‌నుంచి వైదొలిగింది. గ్రూప్‌బినుంచి శ్రీలంక స్కాట్లాండ్ ఒమన్‌లు సూపర్‌సిక్స్ చేరుకున్నాయి.



# బిసిసిఐకి సర్ఫరాజ్‌ఖాన్ కౌంటర్

**ముంబయి:** వెస్టిండీస్‌పర్యటనకు భారత్‌జట్టు ఎంపికపై దుమారం రేగుతోంది. ఫస్ట్‌క్లాస్‌క్రికెట్‌లోఅద్భుతంగా రాణించిన సర్ఫరాజ్‌ఖాన్‌ను టీమిండియా టెస్టుజట్టులోకి ఎంపికచేయకపోవడంపై మాజీలు క్రికెట్ విశ్లేషకులు బహిరంగవిమర్శలుచేసారు. 20 ఓవర్ల టోర్నీ ఐపిఎల్ ఆధారంగా టెస్ట్‌టీమ్‌ను ఎలా ఎంపికచేస్తారంటూ బిసిసిఐ సెలక్షన్‌కమిటీని తీవ్రంగా విమర్శించారు.

మాజీ క్రికెటర్లు సునీల్ గవాస్కర్; వసీం జాఫర్‌లతో సహా పలువురుమాజీలు టెస్టు జట్టు ఎంపికపై బహిరంగ విమర్శలు గుప్పిస్తున్నారు. జట్టుకు ఎంపిక కాకపోవడంపై సర్ఫరాజ్ కూడా స్పందించాడు. బిసిసిఐ కౌంటర్‌ఇచ్చేలా తన ఇన్‌స్టాగ్రామ్‌లో విడియో పంచుకున్నాడు.

రంజీలో తన గణాంకాలు సహా తన బ్యాటింగ్ వివరాలు, పరుగులున్నాయి. ఈపోస్టుకు సర్ఫరాజ్‌ఖాన్ క్యాప్షన్ ఇవ్వలేదు. కానీ క్రికెట్ అభిమానులు తన బ్యాటింగ్‌చూడండయ్యాబాబూ అనే విధంగా కౌంటర్ ఇచ్చాడని చెపుతున్నారు. బోర్డర్‌గవాస్కర్, బంగ్లాదేశ్ సిరీస్‌కు కూడా ఎంపికచేయాలేదు. వెస్టిండీస్ సిరీస్‌కు ఎంపికచేసాన్రి భావించారు.

ఇపుడు ఆతడిని కాదని ఐపిఎల్‌లో బాగా ఆడారని యశస్విజైస్వాల్, రుతురాజ్‌గైక్వాడ్‌లకు ఛాన్స్ ఇవ్వడంపై భారీస్థాయిలో వమిర్శలు వచ్చాయి. 25 ఏళ్ల సర్ఫరాజ్‌ఖాన్ దేశవాళీ టోర్నీల్లో పరుగులు ర్యాలీతీసాడు. 37 ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌ల్లో సుమారు 80 సగటుతో 3505 పరుగలుచేసాడు. 13 సెంచరీలు, తొమ్మిది ఫిఫ్టీలున్నాయి.




## విండీస్‌కు ఎంపికపై ఆనందంతో ఏడ్చేసిన జైస్వాల్‌తండ్రి

**జైపూర్:** ఐపిఎల్‌లో పరుగులు ర్యాలీతీసిన యువస ంచలనం యశస్విజైస్వాల్‌కు టీమిండియా పిలిచి వెస్టిండీస్‌కు ఎంపికచేయడంతో ఆతని తండ్రి పట్టలేనంత సంతోషంతో ఉన్నాడు .యశస్వి ఎంపికైన సంగతి తెలియగానే ఆతడి తండ్రి భూపేంద్ర జైస్వాల్ ఆనందంతో ఏడ్చేశాడట. ఆ సమాచారం స్వయంగా జైస్వాల్ చెప్పాడు. టీమిండియాకు ఎంపికకావడంపట్ల యువ బ్యాటర్ సంతోషించాడు. వెస్టిండీస్ పర్యటనలో నా సత్తామేరకు చూపిస్తానని, తొలిసారి టీమిండియాకు ఎంపికకావడం, ఆడుతుండటంపట్ల కొంత కంగారుగా ఉందని, క్రీజులోకి వెళ్లేవరకే వెళ్లినవెంటనే నా తరహా గేమ్ ఆడతానని యశస్వి చెప్పాడు. టెస్టుజట్టులోకి చోటు దక్కిందని తెలిసి ఒక్కసారిగా నాన్న ఏడ్చేశాడని ఆనందంతో ఆయనకు కన్నీళ్లు అసలు ఆగలేదని, ఇంకా మా అమ్మను కలవలేదని, వాళ్లిద్దరినీ కూడా కలుస్తానని అన్నాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున పరుగులుచేసిన యశస్వి జైస్వాల్ 14 మ్యాచ్‌ల్లో 625 పరుగులుచేసాడు. ఒకసెంచరీ, ఐదు అర్థశతకాలున్నాయి. 13 బంతుల్లోనే అర్థసెంచరీ చేసాడు. మధ్యప్రదేశ్‌తోజరిగిన ఇరానీకప్‌లో రెస్టాఫ్ ఇండియా తరపున ఆడిన యశస్వి రెండు ఇన్నింగ్స్‌లోనూ రాణించాడు. ఈ సామర్థ్యంతోనే ఇంగ్లండ్ వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌కోసం స్టాండ్‌బైగా ఎంపికయ్యాడు. ఈసారి మరో అడుగు ముందుకేసి టెస్టుజట్టులో చోటుసాధించాడు.

# టీమిండియాకు చుక్కలు చూపిస్తా

### విండీస్ స్టార్ బ్యాటర్ బ్లాక్‌వుడ్

**డొమెనికా:** వెస్టిండీస్ పర్యటనకువెళుతున్న టీమిండియాకు తన సత్తాచూపించి చుక్కలు చూపిస్తానని వెస్టిండీస్ స్టార్ బ్యాటర్ జెర్మెన్ బ్లాక్‌వుడ్ పేర్కొన్నాడు. భారత్‌తో టెస్టుసిరీస్‌లో సత్తాచాటేందుకు సిద్ధంగా ఉన్నానని బ్లాక్‌వుడ్ అన్నాడు. 31 ఏళ్ల బ్లాక్‌వుడ్‌ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్నాడు. బ్లాక్‌వుడ్ దేశవాళీ క్రికెట్‌లోపరుగులు వరద పారిస్తున్నాడు. ఇదే జోరును టీమిండియాపైకూడా కొనసాగించాలని ఆతడు ఆశిస్తున్నాడు. టీమిండియాతో టెస్టుసిరీస్ ఆడేందుకు




ఆతృతగా ఉన్నానన్నాడు. నేను చివరిసారి భారత్‌తో ఆడినపుడు అంతగా రాణించలేకపోయాను. కానీ ఈసారి మాత్రం చాలా ఆత్మవిశ్వాసంతో ఉన్నట్లు తెలిపాడు. తాను ఈసిరీస్‌కోసం చాలా కష్టపడినట్లు చెపుతూ భారీ స్కోర్లు సాధిస్తానని, రెండేళ్లుగా మేం టెస్టుల్లో మంచిగా రాణిస్తున్నట్లు తెలిపాడు. ఈసారిభారత్‌పైగెలిచి మా సత్తా చాటాలి అనుకుంటున్నట్లు చెప్పాడు. ప్రపంచంలోని అగ్రశ్రేణి జట్లలో భారత్ ఒకటని మేం అద్భుతప్రదర్శనతో మా సొంతగడ్డపై టీమిండియాను ఓడిస్తామని బ్లాక్‌వుడ్‌ధీమా వ్యక్తంచేసాడు.




## ఓటమి చెందిన విండీస్‌కు ఐసిసి మరో ఝులక్

**ట్రినిడాడ్:** వన్డేప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లో వెస్టిండీస్‌కు జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్‌రేట్‌చేసినందుకుగాను ఆజట్టు మ్యాచ్‌ఫీజులో 60శాతం కోత పడింది. నిర్ణీత సమయంలోపు మూడు ఓవర్లు తక్కువ వేసినందుకు ఓవర్‌కు 20శాతం చొప్పున ఆటగాళ్ల మ్యాచ్‌ఫీజులో 60శాతంకోవిధించారు. కెప్టెన్ షైయ్‌హోప్ తప్పును జరిమానాలను అంగీకరించడంతో ఇక అధికారిక విచారణ ఉండదు. జింబాబ్వేచేతిలో వెస్టిండీస్ 35 పరుగులతో అనూహ్య ఓటమి చవిచూసింది. సికిందర్‌రజా 58, ర్యాన్‌బర్ల్ 50, క్రెయిగ్ ఎర్విన్ 47పరుగులతో రాణించడంతో జింబాబ్వే 268 పరుగులుచేసి ఆలౌట్ అయింది. అనంతరం చటార 3/52, సికిందర్‌రజా 2/36, ఎంగరవ 2/25, ముజరబాని 2ు/33ల ధాటికి విడీస్ 44.4 ఓవర్లలో 233 పరుగులకే ఆలౌట్ అయింది. కైల్‌మేయర్స్ 56, చేజ్44, పూరన్ 34 మినహా బ్యాటర్లు విఫలం అయ్యారు. ఈ మ్యాచ్‌ఓడినప్పటికీ తొలతిరెండు మ్యాచ్‌ల్లో నెగ్గడంతో విండీస్ సూపర్‌సిక్స్‌కు అర్హత సాధించింది. జింబాబ్వే, నెదర్లాండ్స్‌కూడా గ్రూప్‌యే నుంచి ముందంజవేసాయి. నేపాల్ అమెరికా, సూపర్‌సిక్స్ రేసుకు దూరం అయ్యాయి.

## మ్యాచ్‌గెలిచినా గ్రౌండ్‌లో మళ్లీ ఫుట్‌బాలర్ల గొడవ



**బెంగళూరు:** ఫుట్‌బాల్‌కప్‌పోటీల్లో భారత్ ఫుట్‌బాలర్లు నేపాల్ టీమ్‌సభ్యులతో గొడవపడ్డారు. అంతకుముందు పాకిస్థాన్ జట్టుతో గొడవపడిన భారత ఫుట్‌బాలర్లకు ఈసారి నేపాల్ జట్టుతో ఘర్షణ ఎదురయింది. బెంగళూరులోని కంఠీరవ స్టేడియంలోజరిగిన ఈమ్యాచ్‌లో నేపాల్ భారత్ జట్లు పోటీపడ్డాయి. ఈ మ్యాచ్‌లో 64వ నిమిషంలో గొడవజరిగింద.ఇ భారత ప్లేయర్ రాహుల్ భేకె నేపాల్ ఆటగాడు బిమల్‌ఘర్తీ ఇద్దరూ హెడర్‌కోసం ప్రయత్నించారు. ఈక్రమంలోబేకే కిందపడిపోయాడు. దీనితో కోపం వచ్చిన బేకే ఘర్తీవైపు దూసుకెళ్లాడు. దీనితో రెండుజట్ల ప్లేయర్లు గొడవకు దిగారు. అంతకుముదు కొన్ని క్షణాలముందే మహేష్‌సింగ్ అందించిన బంతిని టీమిండియా కెప్టెన్ సునీల్‌ఛెత్రీ అద్భుతమైన సాట్‌తో గోల్‌గా మలిచాడు. దీనితో భారత్‌కు 1:0 ఆధిక్యం వచ్చింది. అనంతరం 70వ నిమిషంలో ఛెత్రీ అందించిన ఆసిస్ట్‌ను అందుకున్న మహేష్ సూపర్‌గోల్‌తో భారత్ 2-0కు ఆధిక్యం వచ్చింది. భారత జట్టు సెమీఫైనల్‌లో తమస్థానం పదిలంచేసుకుంది. అంతకుముందు పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లోభారత మేనేజర్ ఇగోర్ స్టిమాక్‌వల్ల గొడవజరిగింది. త్రోఇన్ తీసుకుంటున్న పాక్‌ప్లేయర్‌ను అడ్డుకున్న స్టిమాక్ ఆతని చేతుల్లోనుంచి బంతిని కిందపడేసాడు. దీనితో భారత్‌పాక్ రెండుజట్ల ఆటగాళ్లు మైదానంలోనే కొట్టుకున్నారు. స్టిమాక్‌కు రెడ్‌కార్డుఇచ్చి మైదానంనుంచి బయటకు పంపేసారు.

# ఐటి రిటర్న్‌లతో మరిన్ని ప్రయోజనాలు

**న్యూఢిల్లీ, జూన్ 25:** ఆర్థిక సంవత్సరం ముగియ డంతో ఆదాయపు పన్ను రిటర్న్ ఫైలింగ్ పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఈ క్రమంలో పన్ను పరిధిలోకి వచ్చేంత ఆదాయం కలిగి ఉన్న వారు




మాత్రమే రిటర్న్లు ఫైల్ చేస్తుంటారు. అయితే మీ ఆదాయం పన్ను పరిధిలోకి రానప్పటికీ ఐటిఆర్ ఫైల్‌చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఐటిఆర్ ఫైల్ చేయడం మీ ఆదా యం, ఆర్థిక చరిత్రకు కీలకమైన రుజువుగా ఉపయోగపడుతుంది. జీవితంలో వివిధ అంశాల్లో కీలక పాత్ర పోషిస్తుంది. మీరు ఎప్పుడైనా రుణం కోసం ఫైనాన్స్ సంస్థలను లేదా బ్యాంకుల వద్దకు వెళ్లినప్పుడు వారు తరచుగా ఇన్‌కమ్ టాక్స్ రిటర్న్లు డాక్యు మెంట్లను అడుగుతుంటారు. ఇవి ఫైనాన్స్ హిస్టరీకి రుజువుగా నిలుస్తూ సరసమైన వడ్డీ రేట్లను లోన్స్ పొందేందుకు దోహదపడుతుంది. హోమ్ లోన్, కార్ లోన్, పర్సనల్ లోన్ వంటి వాటి కోసం ప్రయత్నిస్తున్నప్పుడు ముందుగా రుణ సంస్థలు అడిగేది గత మూడు

సంవత్సరాలుగా దాఖలు చేసిన పన్ను రిటర్న్లు గురించే. ఇది మీ మీ ఆర్థిక స్థితిని అంచనా వేయడానికి అనుమ తిస్తుంది. రుణాన్ని తిరిగి చెల్లించే మీ సామర్థ్యా న్ని నిర్ణయిస్తుంది. అలాగే మీరు వ్యాపార నష్టాలు లేదా పెట్టుబడుల మూలధన నష్టాలు వంటి నష్టాలను ఎదుర్కొన్నప్పుడు ఐటిఆర్ ఫైల్ చేయడం చాలా ముఖ్యం. నష్టాలు చెల్లించాల్సి న పన్ను బాధ్యతను తగ్గిస్తాయి. అలాగే వాటిని భవిష్యత్తు సంవత్స రాలకు క్యారీ ఫార్వర్డ్ చేసు కునేందుకు దోహదపడ తాయి. ఈ ప్రయోజ నాన్ని పొందేం దుకు ఐటిఆర్‌ను ఫైల్ చేయడం, ఈ నష్టాలను నిర్దేశిత గడువులోపు నివేదించడం అవస రం. టిడిఎస్ రిఫండ్స్ పొందడానికి కూడా ఐటిఆర్ ఫైల్ చేయడం తప్పనిసరి. మీరు పన్ను చెల్లించాల్సి న పరిధిలోకి రానప్పటికీ, మూలం వద్ద పన్ను మినహాయింపులను ఎదుర్కోవచ్చు. వాటి రీఫండ్ లను క్లెయిమ్ చేయాలన్నా టాక్స్ రిటర్న్లు

తప్పనిసరి. ఐటిఆర్ ఫైల్ చేయడంలో నిర్లక్ష్యం చేసే అది మీ విదేశాలకు వెళ్ల ప్రణాళికలకు ఆటంకం కలిగిస్తుంది. ఇది వీసా ఆమోదం పొందే అవకాశాన్ని పెంచుతుంది. విదేశీ పెట్టుబడులు, అక్కడి బ్యాంకుల్లో ఖాతాలు లేదా ఆస్తులు ఉన్నట్లయితే

అంతర్జాతీయ ఆర్థిక లావాదేవీల వివరాలతో రిటర్న్లు ఫైల్ చేయాలి. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రిటర్న్‌ను జులై 31, 2023లోపు దాఖలు చేయాలి. లేకుండా లేటు రుసుము చెల్లించాల్సి ఉంటుంది.

# యేడాదిలోపే మేడిన్ ఇండియా ఇ-చిప్

**న్యూఢిల్లీ, జూన్ 25:** భారత్‌లో తయారైన మేడ్ ఇన్ ఇండియా తొలి ఇ-చిప్‌లు 2024 డిసెంబరు నాటికి మార్కెట్లోకి వస్తాయని కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ ప్రక టించారు. యేడాదిలోపు నాలుగు

ప్లాంట్‌కు అనుసంధానంగా 200 చిన్న యూనిట్లు కూడా ఏర్పాటు అవుతాయని మంత్రి చెప్పారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, భారత ప్రధాని మోడీ సంయుక్త ప్రకటన అనంతరం అశ్వని వైష్ణవ్ మీడియాకు వివ రాలు వెల్లడించారు. మైక్రాన్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి పన్ను నిబంధన లు, ఫ్యాక్టరీ డిజైన్, భూ కేటాయింపులపై ఒప్పందం కూడా పూర్తయినట్లు తెలిపారు.

డాలర్ల ప్రాజెక్టుకు సంబంధించి సంస్థ సొంతంగా రూ.825 మిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేయనుండగా, మిగిలిన మొత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమ కూర్చనుండడం విశేషం. ఈ ప్లాంట్ తో మొత్తం 20వేల ఉద్యోగాలు రాను

నుంచి ఐదు వరకు సెమీకండక్టర్ ప్లాంట్‌లు దేశంలో ఏర్పాటు కావొ చ్చని చెప్పారు. అమెరికాకు చెంది న కంప్యూటర్ మెమెరీ చిప్ తయారీ సంస్థ మైక్రాన్ టెక్నాల జీస్ 2.75 బిలియన్ డాలర్ల వ్యయంతో గుజరాత్‌లో ప్లాంట్ ఏర్పాటు చేస్తు న్నట్లు చేసిన ప్రక టనను మంత్రి గుర్తు చేశారు. ఈ



మైక్రాన్ టెక్నాలజీస్ నుంచి మొదటి చిప్ ఆరు త్రైమాసికాల తర్వాత మార్కెట్లోకి వస్తుందన్నారు. మైక్రాన్ ఏర్పాటు చేసే 2.75 బిలియన్

న్నాయి. ఈ ప్రాజెక్ట్ పూర్తి సామ ర్థ్యం విలువ బిలియన్ డాలర్ల మేర ఉంటుందని అశ్వని వైష్ణవ్ తెలిపారు. సెమీకండక్టర్ పథకాన్ని సవ రించామని, గతంలో దర ఖాస్తు చేసిన సంస్థలను మళ్లీ దరఖాస్తు చేసు కోవాలని కోరి నట్లు మంత్రి అశ్వని వైష్ణవ్ తెలి పారు.

## వాణిజ్యం

**ముంబై, జూన్ 25:** ఈ వారం కూడా మరిన్ని ఐపిఒలు మార్కెట్లోకి అడుగుపెట్టనున్నాయి. రెండు ప్రధాన కంపెనీలు బోర్డు ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌తో ముందుకు వస్తున్నాయి. ఇవి ఎన్ఎస్ఇ, బిఎస్ఇలలో లిస్టింగ్ కానున్నాయి. ఐడియాఫోర్జ్ టెక్నాలజీ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ 26 జూన్ 2023న అంటే సోమవారం ప్రారం భం కానుంది. అలాగే 29 జూన్ 2023న ముగుస్తుంది. డ్రోన్ మేకింగ్ కంపెనీ ఐపిఒకు

## ఈ వారం మార్కెట్లోకి రెండు ఐపిఒలు..

తన షేర్ ధర ప్రైస్ బ్యాండ్‌ను రూ.638-672గా నిర్ణయించింది. డ్రోన్ మేరక్ కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి ఇప్పటికే రూ.255 కోట్లు సమీకరించింది. గ్రే మార్కెట్లో మంచి స్పందన కారణంగా ఇది పబ్లిక్ ఇష్యూ ధర కంటే దాదాపు 75శాతం అధిక రేటుకు లిస్ట్ అవ్వొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అలాట్మెంట్‌లో షేర్లు పొందే రిటైల్ ఇన్వెస్టర్లు మంచి లాభాలను పొందే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక సైయంట్ డిఎల్ఎం లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ విషయానికి వస్తే మంగళవారం అంటే 27 జూన్ 2023న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవ బడే ఐపిఒ జూన్ 30, 2023న ముగియనుంది. ఈ కంపెనీ ఎలక్ట్రా నిక్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగంలో వ్యాపారాన్ని కొనసాగిస్తోంది. ఆటో, ఏవియేషన్, ఇండస్ట్రియల్, డిఫెన్స్ వంటి రంగాలకు తన


ఉత్పత్తులను విక్రయిస్తోంది. 30యేళ్లకుపైగా వ్యాపరాంలో ఉన్న కంపెనీ తన షేర్ ధర ప్రైస్ బ్యాండ్‌ను రూ.250-265గా నిర్ణయించింది. గ్రేమార్కెట్లో ఇప్పటికే మంచి స్పందన ఉన్నందున లిస్టింగ్ సమయంలో దాదాపు 40శాతం అధిక ధరకు లిస్టింగ్ అవ్వొచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తు




న్నాయి. ఐడియాఫోర్జ్ టెక్నాలజీ లిమిటెడ్, సైయంట్ డిఎల్ఎం ఐపిఒలకు రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు కనిపిస్తోం ది. ఈ క్రమంలో ఐడియాఫోర్జ్ గ్రే మార్కెట్ ప్రీమియం రూ.500గా కొనసాగుతోంది. ఇదే సమయంలో సైయంట్ డిఎల్ఎం షేర్ గ్రే మార్కెట్ ప్రీమియం రూ.110గా ఉంది.

## క్రెడిట్ కార్డు విదేశీ చెల్లింపులపై 20% పన్ను

**న్యూఢిల్లీ, జూన్ 25:** క్రెడిట్ కార్డుల ద్వారా విదేశీ పేమెం ట్స్ చేస్తున్న వినియోగదారులపై ఇటీవల బడ్జెట్ లో ప్రభుత్వం బాంబ్ పేల్చిన విషయం విది తమే. వీటి ద్వారా చేసే విదేశీ ఖర్చులపై భారీ మొత్తంలో పన్ను విధించడానికి ఆదాయపు పన్ను శాఖ సిద్ధమైంది. కొత్త నిబంధనలు కూడా ప్రవేశపెట్టే అవకాశమూ ఉంది. ఇందుకోసంరిజర్వ్ బ్యాంకు, ఇతర వాటాదారులతో ఐటి విభా గం చర్చలు జరుపుతున్నట్లు సమా చారం. కార్డు జారీచేసే సంస్థ వద్ద క్రెడిట్ కార్డు వినియోగదారులు నిర్ణీత వ్యవధిలోగా డిక్లరేషన్ ను ఫైల్ చేయాల్సి న విధంగా ఆదాయపు పన్ను శాఖ కొత్త నిబంధనను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. టిసిఎస్ విధింపు కోసం విదేశీ కరెన్సీలో చేసే ఖర్చులను కార్డు హోల్డర్ ఈ డిక్లరేషన్‌లో వెల్లడించాల్సి ఉంటుంది. ఇందుకోసం ఓ ప్రత్యే క మెకానిజంను అందుబాటులోకి తీసుకొచ్చేం దుకు కేంద్ర బ్యాంకుతో ఆదాయపు పన్ను శాఖ సమాలోచనలు చేస్తోంది. విద్య, వైద్యంపై చేసే




ఖర్చులపై 5శాతం, ఇతరత్రా వాటిపై 20శాతం వరకు టిసిఎస్ విధించేలా కొత్త నిబంధనలు తీసుకు రావాలని ప్రయత్నిస్తున్నట్లు నివేదికలు పేర్కొ న్నాయి. కొత్త టిసిఎస్ నిబంధనలు జులై 1, 2023 నుంచి అమల్లోకి రానున్నా యి. కాగా కార్డు జారీచేసే బ్యాంకు కు వినియోగదారులు డిక్లరేషన్ దాఖలు చేయడానికి కొంత అదన పు సమయం ఇవ్వాలన్న విషయం పైనా ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. ఇందుకోసం టిసిఎస్‌పై ఐటి శాఖ వివరణాత్మక ఎఫ్ఎక్యూలను కూడా జారీచేసే అవకాశం ఉంది. యూనియన్ బడ్జెట్ 2023-24లో, విదేశీ టూర్ ప్యాకేజీలు, సరళీకృత రెమిటెన్స్ స్కీమ్ కింద పంపే నిధులపై టిసిఎస్ రేట్లు 5శాతం నుంచి 20శాతానికి పెంచారు. అంటే కొత్త నిబంధనల ప్రకారం, 7 లక్షలకు మించిన క్రెడిట్ కార్డులపై చేసే విదేశీ ఖర్చుల మీద 20 శాతం టిసిఎస్ విధించబడుతుంది.

## పాదరక్షలకు బిఐఎస్ ప్రమాణాలు తప్పనిసరి

**చైనా, జూన్ 25:** చైనా తదితర దేశాల నుంచి నాణ్యత లేని పాదరక్షల దిగుమతులను అడ్డుకునేందుకు కేంద్రం కీలక నిర్ణ యం తీసుకుంది. జులై 1 నుంచి పాదరక్షలు, దాని ఉత్పత్తులకు తప్పనిసరిగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) ప్రమాణాలు ఉండేలా చూసుకోవాలని కేంద్రం తయారీ దారులను ఆదేశించింది. 24 పాదరక్షలు, సంబంధిత ఉత్పత్తులకు ఈ నిబంధనలు వర్తించ నున్నాయి. సూక్ష్మ, చిన్న తరహా తయారీదారులకు మాత్రం గడువు ఇచ్చారు. చిన్న తరహా తయారీదారులకు జనవరి 1, 2024 వరకు గడువు ఇవ్వగా, సూక్ష్మ పరిశ్రమకు జులై 1, 2024 నుంచి తప్పనిసరి నాణ్యతా ప్రమాణాలు వర్తిస్తాయని బిఐఎస్ డైరెక్టర్ జన రల్ ప్రమోద్ కుమార్ తివారీ అన్నారు. 24 పాదరక్షలు, సంబంధిత ఉత్పత్తులను 2020లో క్యూసిఒ (క్వాలిటీ ఆఫ్ కంట్రోల్ ఆర్డర్) కిందకు తీసుకొచ్చారు. కానీ ఈ గడువు వాయిదా పడుతూ వచ్చింది. పాదరక్షల తయారీలో తోలు, పివిసి, రబ్బరు వంటి ముడిపదార్థాలు ఏ రకమైనవి ఉపయోగించాలో బిఐఎస్ ప్రమాణాలు నిర్దేశిస్తా యి. ఈ ప్రమాణాలకు అనుగుణంగా పాదరక్షలను తయారు చేయాల్సి ఉంటుంది. నాణ్యతా ప్రమాణాలు వర్తించే 24 పాదరక్షల ఉత్పత్తులతో రబ్బరు గమ్ బూట్లు, పివిసి చెప్పులు, రబ్బరు హవాయి చెప్పల్స్, స్లిప్పర్స్, మున్సిపల్ స్కావెంజింగ్ పనికోసం ఉపయోగించే పాదరక్షలు, స్పోర్ట్స్ ఫుట్‌వేర్, హీల్స్ వంటివి ఉన్నాయి.

## వారెన్ బఫెట్ బిలియన్ డాలర్ల విరాళం

**వాషింగ్టన్, జూన్ 25:** అమెరికా ఫేమస్ ఇన్వెస్టర్, బిలియనీర్ వారెన్ బఫెట్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకు న్నారు. తాజాగా మరోసారి 4.64 బిలియన్ డాలర్ల విలువైన బెర్క్‌షైర్ హాత్వే స్టాక్‌ను ఐదు స్వచ్ఛంద సంస్థలకు విరాళంగా అందిం చారు. 2006 నుంచి ఇప్పటి వరకు సామా జిక కార్యక్రమాల కోసం తన సంపదలో మొత్తం 51 బిలియన్ డాలర్లను విరాళంగా అందించారు. 92యేళ్ల వయసులో వారెన్ బఫెట్ అతిపెద్ద వార్షిక విరాళాన్ని అందించారు. వీటిలో బెర్క్‌షైర్‌కి చెందిన క్లాస్ బి షేర్లలో దాదాపు 13.7 మిలియన్లను కలిగి ఉంది. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌కు చెందిన బఫెట్ బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్‌కు 10.45 మిలియన్ షేర్లను విరాళంగా ఇస్తున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.